సమావేశము - VI
వాల్యూము - I
నెం. 3

వెల : రూ. 18-00
19 డిసెంబర్, 2016
సోమవారం,
(శక సం. 1938,
మార్గశిరం - 6)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 16
1. ప్రత్యేక ప్రస్తావన
2. సంతాప తీర్మానాలు

III. లఘు చర్చ : ... 17
టి.యస్. ఐ.-పాస్ మరియు వ్యాపార సులభ నిర్వహణ గురించి.

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము - మూడవ రోజు)

## సోమవారం, డిసెంబర్ 19, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులందరికీ నమస్కారం, సభకి స్వాగతం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం.

**I. ప్రశ్నోత్తరాలు**

**ఐ.టి రంగంలో ఉపాధి అవకాశాలు**

ప్రశ్న నెం.1459 (21)

సర్వశ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, టి. భానుప్రసాద్ రావు, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఐటి పరిశ్రమను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఆ) అయితే, ఈ విషయంలో ఐటి పరిశ్రమకు అందజేస్తున్న ప్రోత్సాహకాల వివరాలు ఏమిటి;

(ఇ) ఐటి రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాల కోసం విద్యార్థులు, నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖమంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) అవునండీ. తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలన్నింటిలో సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కేంద్రాలు, బిపిఓల ఏర్పాటును క్రియాశీలకంగా పెంపొందిస్తున్నది. ఇటీవలి నెలల్లో అనేక సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు రాష్ట్రమంతటా కార్యకలాపాలను ప్రారంభించాయి. ప్రారంభంలో మెస్సర్స్ సైంట్ లిమిటెడ్ తన సాఫ్ట్‌వేర్ అభివృద్ధి కేంద్రాన్ని వరంగల్‌లో ఏర్పాటు చేసింది. దీనిని అనుసరిస్తూ మెస్సర్స్ వొంకదత సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ జనగాంలో కార్యకలాపాలను ప్రారంభించింది. ఇటీవలే, మెస్సర్స్ ఎక్‌లత్ హెల్త్ సొల్యూషన్స్ 100 సీట్ల బిపిఓను కరీంనగర్‌లో ప్రారంభించింది. మెస్సర్స్ రూరల్ షోర్స్ ఖమ్మంలో బిపిఓ ను ప్రారంభిస్తుంది. అంతేకాక, బిపిఓ కార్యకలాపాలను ఏర్పాటు చేయడానికి అనేక స్వరాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ప్రస్తుతం ఆదిలాబాదు, నిజామాబాద్, ఖమ్మంలోని సమర్థవంతమైన ప్రాంతాలను సందర్శిస్తున్నాయి.

(ఆ) ఐసిటి పాలసీ, గ్రామీణ సాంకేతిక కేంద్ర పాలసీ ద్వారా టైర్-II/టైర్-III పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో తమ కార్యకలాపాలను ఏర్పాటు చేసే ఐటి కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీని సమకూర్చడమువుతున్నది. ఐసిటి పాలసీ, గ్రామీణ సాంకేతిక కేంద్రం పాలసీ ప్రోత్సాహకాలలో పేర్కొన్న విధంగా ఐటి పరిశ్రమకు క్రింది ప్రోత్సాహకాలను అందించడం జరుగుతున్నది.

- పంచాయతీ/మునిసిపల్ పన్నుల తిరిగి చెల్లింపు
- ఎగ్జిబిషన్ స్టాల్ అద్దెల తిరిగి చెల్లింపు
- ఈవెంట్ వ్యయం తిరిగి చెల్లింపు
- స్టాంపు డ్యూటీ, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీ తిరిగి చెల్లింపు
- విద్యుత్ కేటగిరి మార్పు
- నాణ్యత ధృవీకరణ తిరిగి చెల్లింపు
- పెట్టుబడి సబ్సిడీ
- అద్దె సబ్సిడీ
- ఇంటర్నెట్, టెలిఫోన్ ఛార్జీల తిరిగి చెల్లింపు
- టెండర్ డాక్యుమెంట్ వ్యయం ఎస్‌డి/ఇఎండి చెల్లింపు నుండి మినహాయింపు
- శిక్షణ సబ్సిడీ

- నియామక సహాయం
- పునరుత్పాదక విద్యుత్‌ను పొందడం
- మొదటి 3 యాంకర్ యూనిట్ల కోసం స్వయంభరణశక్తి అంతరాన్ని పూడ్చడానికి సబ్సిడీ.

(ఇ) తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ నైపుణ్య, పరిజ్ఞాన అకాడమీ (టాస్క్)ను ఏర్పాటు చేసింది. సాంకేతిక, సాంకేతికేతర రెండింటిలో పారిశ్రామిక అవసరాలకు సరిపోయే నైపుణ్యాలను అందించడం ద్వారా కళాశాలల నుండి బయటకి వచ్చే గ్రాడ్యుయేట్ల సామర్థ్యాన్ని పెంచడానికి ఉద్దేశిస్తూ దేశంలోనే టాస్క్ సాటిలేనిదీ మరియు ఈ తరహాలో మొట్టమొదటిది.

రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాన్ని పెంచడం కోసం టాస్క్‌ను ఏర్పాటు చేయడమయింది. ముఖ్యంగా, ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మరియు పరిశ్రమ అవసరాలను తీర్చడానికి విద్యార్థులను తీర్చిదిద్దడంలో మూలాధారంగా ఉండేటటువంటి ఫ్యాకల్టీ సభ్యులకు కూడా నైపుణ్య తరగతులను నిర్వహించడమవుతున్నది. తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని, ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న వారు వారి ఉపాధి అవకాశాలను పెంపొందించుకోడానికి కొన్ని చర్యలను ప్రారంభించి, అమలు చేయడమయింది. ఉపాధి సామర్థ్యంలో వ్యక్తిగత, సంస్థాగత, సాంకేతిక నైపుణ్యాలు చేరి ఉంటాయి.

టాస్క్, సాంకేతిక నైపుణ్య తరగతులను రూపొందించి, నిర్వహించడంలో పరిశ్రమ నుండి మద్దతు, సహాయాన్ని తీసుకుంటుంది. ఇన్‌స్ట్రక్టర్ లెడ్ శిక్షణ, ఇ-లెర్నింగ్, స్వయం అధ్యయన ప్రయోగశాలల ద్వారా వివిధ కళాశాలల్లో నైపుణ్య తరగతులను నిర్వహించడమవుతున్నది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, మన తెలంగాణ రాష్ట్రంలో ఐ.టి. పరిశ్రమ విస్తరణ కొరకు సమర్థవంతమైన మంత్రి ఉండాలనే ఉద్దేశ్యంతో మన గౌరవ మంత్రిగారిని నియామకం చేయడం జరిగింది. ఇన్వెస్టర్స్ అందరూ కేవలం హైదరాబాదుకే పరిమితమవుతున్నారు, జిల్లా కేంద్రాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడం లేదు. కాబట్టి, అక్కడ కూడా విస్తరణ జరిగి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, వారికి రాయితీలు ఇవ్వడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయంపై సోదాహరణంగా జవాబు చెప్పినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాము. మేము ఊహించిన దానికన్నా ఎక్కువగానే సమాధానం వచ్చింది. భవిష్యత్తులో కూడా మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో కూడా ఐ.టి. పరిశ్రమ విస్తరించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం చాలా సంతోషించదగ్గ విషయం.

శ్రీ టి. భాను ప్రసాదరావు : (స్థానిక సంస్థలు – కరీంనగర్) అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సూటిగా సమాధానమిచ్చారు. వివరాలు కూడా అందించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో టెల్కా_నెట్‌వర్కింగ్ టెక్నాలజీ సొల్యూషన్స్, కరీంనగర్‌లో ఎక్లాట్ హెల్త్_సొల్యూషన్స్ రెండూ కూడా ఐ.టి. శాఖామాత్యులు వచ్చిన తరువాత తీసుకున్న చొరవ వల్ల వచ్చాయి. అందుకు నేను ఆ జిల్లా ప్రతినిధిగా గౌరవ మంత్రిగారిని అభినందిస్తున్నాను. అదే విధంగా టి.ఎస్.ఐ.టి. హబ్‌ను హైదరాబాదులో ప్రారంభించిన తరుణంలో దానికి మంచి రెస్పాన్స్ వస్తున్నది. అందువల్ల ప్రతి జిల్లాకు కాకపోయినా రెండు జిల్లాలకు కలిపి ఒకటైనా జిల్లా కేంద్రాలలో ప్రారంభిస్తే ఆ జిల్లాలోని వారు హైదరాబాదు వరకు వచ్చే అదనపు ఆర్థిక భారం తగ్గుతుంది. కాబట్టి, రెండు మూడు జిల్లాలకు కనీసం ఒక ఐ.టి. హబ్‌నైనా ప్రారంభించినట్లయితే జిల్లాలలో కూడా ఐ.టి.ని ప్రోత్సహించినట్లవుతుంది. గ్రామీణ ప్రాంతాలలో టాస్క్ (తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ద్వారా చేపడుతున్నామని చెప్పిన కార్యక్రమాలను రెగ్యులర్ ఇంటర్‌వెల్స్‌లో చేస్తే అన్ని డిగ్రీ మరియు డిప్లొమా, ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుతున్నవారికి దానిని వర్తింప చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి మనవిచేసేదేమంటే, రూరల్ బ్యాక్‌గ్రౌండ్‌లో పనులు చేస్తున్నారు మంచిదే. కానీ, మనకు కేంద్రప్రభుత్వం 2001-02 సంవత్సరంలో ఐటిఐఆర్ ను మంజూరు చేసింది. అందుకు స్థలం కూడా సేకరించారు. కంపెనీలు కూడా వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఐ.టి. మంత్రిగారు దానిగురించి చెబుతూ లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. కానీ, ఈ మధ్యలో ఆ ప్రోగ్రాం క్యాన్సిల్ అయిందని విన్నాము, అది ఎంతవరకూ వాస్తవం మరియు వాటి వివరాలేమైనా ఉన్నాయా అని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఒకవేళ ఐటిఐఆర్ ను కేంద్రప్రభుత్వం క్యాన్సిల్ చేస్తే అందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటనేది తెలియజేయాలని కోరుతున్నాను.

Sri M.S. PRABHAKAR RAO: (Local Bodies - Hyderabad) Thank you sir, first I would like to congratulate the I.T. Minister and his whole team. Ease of Doing Business అనేది మనం చూశాము. We stood first in the nation. We appreciate your best possible efforts and your hard work and with your renewed energy and efforts, I have every hope that we can be able to achieve number one position in the entire country. ముఖ్యంగా మనం ఎన్నో చట్టాలకు సవరణలు చేశారన్నారు, పోర్టల్స్‌ను క్రియేట్ చేశామని చెప్పారు. వాటిని కొద్దిగా వివరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇటీవల గౌరవ మంత్రిగారు అమెరికా వెళ్లి అక్కడ bio-technology related research companies, major international companies like Apple (I-Phone), Google, Microsoft and various other top most international companies సి.ఈ.ఓలను సంప్రదించి వారిని తెలంగాణలో ఇన్వెస్ట్ చేయమని కన్విన్స్ చేశారు. ఆ సమావేశాలు జరిగిన తదుపరి ఎన్ని ఒప్పందాలు జరిగాయి? ఎన్ని కంపెనీలు హైదరాబాదు వచ్చేందుకు ఎమ్.ఓ.యు.లు కుదుర్చుకున్నాయని నేను తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ యన్. రామచంద్ర రావు : (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, హైదరాబాదు చుట్టుపక్కల tier-2, tier-3 పట్టణాలను గుర్తించారా లేదా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలకు tier-2, tier-3 పట్టణాలకు ఐ.టి.ని ఏ విధంగా విస్తరిస్తున్నారని గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు అడిగారు. అధ్యక్షా, గతంలో ఐ.టి. అనగానే హైదరాబాదుకు మాత్రమే పరిమితం అని అనుకునేవాళ్లు. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో అదే విధంగా రాబోయే రోజులలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో కూడా ఐ.టి.ని విస్తరించబోతున్నాము. చిన్న చిన్న పట్టణాలైన జనగాం, హుజూరాబాద్ వంటి పట్టణాలలో కూడా ఐ.టి. సంస్థలు తమ తమ కార్యకలాపాలను ప్రారంభించాయంటే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన గ్రామీణ సాంకేతిక పాలసీ (Rural Technology Policy) గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో వచ్చిందని మనవి చేస్తున్నాను.

సభ్యులు శ్రీ భానుప్రసాద్ గారు హుజూరాబాద్‌లో ఒక సంస్థను ఏర్పాటు చేశారు. సంతోషం. గ్రామీణ ప్రాంతాలకు టి–హబ్‌ను విస్తరించాలన్నారు. దేశ వ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త ఔత్సాహికులకు అవకాశమిస్తున్న సంస్థగా టి–హబ్ పేరు తెచ్చుకుంది. సభ్యులు గ్రామీణ ప్రాంత యువతకు ప్రోత్సాహమందించాలని కోరారు. వారికి నేను ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నదేమంటే, త్వరలోనే నిజామాబాద్‌లో కాకతీయ శాండ్ బాక్స్ పేరిట ఒక రూరల్ టి–హబ్‌ని, వరంగల్‌లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో కలిసి మరొక టి–హబ్ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు అడిగిన దానికి ఈ రోజు టిఎస్–ఐపాస్ మీద లఘుచర్చ ఉన్నది. ఐ.టి. పాలసీ, గ్రామీణ ప్రాంతాలలో ఐ.టి. విస్తరణకు సంబంధించి వివరాలన్నీ నేను సవివరంగా తెలియజేస్తాను. అలాగే పెద్దలు శ్రీ ఎన్. రామచంద్రరావు గారు tier-2, tier-3 పట్టణాలను ఏమైనా గుర్తించారా అని అడిగారు. రూరల్ టెక్నాలజీ పాలసీలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా ఐ.టి. కంపెనీ ప్రారంభించాలనుకుంటే రాష్ట్రప్రభుత్వం వారికి పూర్తి స్థాయిలో అండగా ఉండేందుకు ప్రత్యేక పాలసీని తీసుకు రావడం జరిగింది. ఫలానా చోట పెట్టాలని నిబంధనలు ఏమీ లేవు. ఎందుకంటే ఇన్వెస్టర్స్ వారి ఇష్టానుసారం, వారి అభిరుచుల మేరకు కంపెనీలను పెట్టుకుంటారు తప్ప, ప్రభుత్వం ఇక్కడ పెట్టండి లేదా అక్కడ పెట్టండి అని చెప్పడం భావ్యం కాదు కాబట్టి ప్రభుత్వం ఆ రకంగా నిర్దేశించలేదు. కాకపోతే హైదరాబాదు లేదా వరంగల్‌కే పరిమితం అయితే ప్రమాదముంది కాబట్టి, ఐ.టి. సంస్థలు ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాలనే ఉద్దేశంతో tier-3, tier-4 పట్టణాలపై కూడా దృష్టిపెట్టామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఐటిఐఆర్‌ను గత కేంద్ర ప్రభుత్వం అప్రూవ్ చేసింది, భూసేకరణ కూడా జరిగిందని అన్నారు. అయితే, అందుకు సంబంధించి ఎటువంటి భూసేకరణ జరగలేదు. దానికి ప్రత్యేక భూమి కేటాయింపులు, భూసేకరణ అంటూ ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఐ.టి.ఐ.ఆర్. అనేది క్లస్టర్‌లాగా పనిచేస్తుంది. ఒక ప్రాంతాన్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక పాలసీని తీసుకువచ్చింది. ఎవరైనా ఐ.టి.లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లయితే ఈ సెంటర్లను మేము ప్రాధాన్యతా క్రమంలో అగ్రభాగాన గుర్తిస్తున్నామనేది గత కేంద్ర ప్రభుత్వం యొక్క ఆలోచన. అయితే, కేంద్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఐటిఐఆర్‌ను పక్కన పెట్టారు. నేను కేంద్ర ఐ.టి.

శాఖామంత్రిని కలిసి అడిగినప్పుడు వారు ఈ విషయంలో మాకు చెప్పిన సమాధానమేమంటే పునఃపరిశీలిస్తున్నామని, త్వరలో క్యాబినెట్‌లో చర్చించిన తరువాత ఏ విధంగా ముందుకు తీసుకువెడతామనేది చెబుతాము, అంతవరకు వేచి చూడండి అని అన్నారు. అయితే, కేంద్రంతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చాలా దూకుడుగా ముందుకు పోతున్నది.

కేవలం రెండు సంవత్సరాలలో అంటే 2014లో మన రాష్ట్రంలో ఐటి ఎగుమతులు రూ.56వేల కోట్లు ఉంటే, ప్రస్తుతం రూ.75వేల కోట్లు దాటాయని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఈ సంవత్సరంలో ప్రపంచంలోని టాప్ 5 కంపెనీలలో నాలుగు కంపెనీలు అమెరికా తరువాత హైదరాబాదులో తమ సంస్థల కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని మనవి చేస్తున్నాను. డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ విషయానికి వస్తే ఈ రెండు సంవత్సరాలలో రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల 80,000 వరకు వచ్చింది. అదే రకంగా ఐటి కంపెనీలలో ఒక డైరెక్ట్ ఎంప్లాయిమెంట్‌కు మూడు రెట్లు ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ వస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### ఎంసెట్ ప్రశ్నా పత్రం లీకేజి

ప్రశ్న నెం. 1423 (22)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం. రంగారెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీమతి ఆకుల లలిత, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కొంతమంది అసాంఘిక శక్తులు ఎంసెట్ పరీక్ష పత్రాన్ని లీక్ చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ లీకేజ్ వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయన్న విషయం వాస్తవమేనా? అయితే ఆ వివరాలు ఏమిటి;

(ఇ) సిఐడి కేసులను దర్యాప్తు చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా? అయితే సిఐడి కనుగొన్న అంశాలు ఏమిటి;

ఈ) సదరు అంశాల ఆధారంగా తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీహరి):– (అ) అవునండీ.

(ఆ,ఇ&ఈ) అవునండీ. హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సిఐడి ఈ అంశాన్ని దర్యాప్తు చేస్తున్నది.

ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో, ఢిల్లీ, ముంబయి, బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన కొంతమంది బ్రోకర్లు, ఉప బ్రోకర్లను గుర్తించడమయింది. ఇప్పటివరకు, 49 మంది నిందితులను అరెస్టు చేయడమయింది, రూ.2,87,60,210/- (రూపాయలు రెండు కోట్ల ఎనభైఏడు లక్షల అరవై వేల రెండు వందల పది మాత్రమే) నెట్ క్యాష్‌ను రికవరీ చేయడమయింది. రూ.34,00,000/-ల (రూపాయలు ముప్పయి నాలుగు లక్షలు) విలువైన ఒక ప్లాట్, ఎపి-03/ఎఎన్-0099 నెంబరు గల ఒక కారు, తెలుపు రంగు సఫారీ 2.2 విటిటి, మోడల్ 2010, ఒక హెచ్‌పి ఇంటర్ కోర్-1-3 ల్యాప్‌టాప్, 58 సెల్‌ఫోన్లను జప్తు చేయడం జరిగింది. ఇప్పటి వరకు నిర్వహించిన దర్యాప్తు, పరీక్ష నిర్వహణకు ముందే టిఎస్ ఎంసెట్-II-2016 (వైద్య) ప్రశ్నాపత్రం లీకేజీ జరిగిందని ఒక ప్రథమ దృష్ట్యా న్యాయమైన కేసును నిరూపించింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు చాలా సాధారణంగా జవాబు ఇచ్చారు. మేము చాలా వివరాలు అడిగాము. ఇది లక్షలమంది జీవితాలకు సంబంధించిన ప్రశ్న. విద్యార్థులు ఒకసారి పరీక్షరాసిన తరువాత మళ్లీ పరీక్షరాయడమనేది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందిపడ్డారు. ఆ విషయం అందరికీ తెలుసు. ఇంత పెద్ద కుంభకోణానికి సంబంధించి ఏదో సి.ఐ.డి.కి ఇచ్చామనే సమాధానం కాకుండా who is the kingpin? అనేది తెలుసుకుంటే బాగుంటుంది. జూలై నెలలో ఈ విషయం బయటపడింది. అప్పటినుండి కేవలం బ్రోకర్లు బయటపడ్డారని అంటున్నారు. వాళ్లు కాకుండా అసలైన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? Magnetic InfoTech Limited Company ఎవరిది? దీనివెనక ఎవరి హస్తముంది? ఈ కంపెనీకి ఇచ్చేటప్పుడే ఎస్ఎస్‌సి బోర్డు, ఇంటర్మీడియట్ బోర్డు ఆ కంపెనీకి అర్హత లేదు, బ్లాక్ లిస్టెడ్ అని చెప్పింది. ఆ తరువాత కూడ ఎందుకు ఈ కంపెనీకి ఇచ్చారు? దానివల్ల ఎంతోమంది బిడ్డలు ఇబ్బందుల పాలయ్యారు.

బంగారు తెలంగాణ వస్తుంది, మా భవిష్యత్తులు బాగుపడతాయనుకునే బంగారు బిడ్డలు రెండుసార్లు లీకవడంతో లక్షలాదిమంది విద్యార్థులు మానసికంగా ఇబ్బందిపడ్డారు అధ్యక్షా. బ్లాక్‌లిస్ట్ అయిన కంపెనీకి ఎందుకిచ్చారు అనేది ఒకటి, కింగ్‌పిన్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదు, ఇప్పటివరకూ సిబిసిఐడి ఎంతమందిని అరెస్ట్ చేసింది అనేదానిని చెప్పాలని కోరుతున్నాను. నిందితుల నుండి రెండు కోట్లు రికవరీ చేశామన్నది ముఖ్యం కాదు. రెండవసారి ఇటువంటివి జరగకుండా బాధ్యులైనవారిని శిక్షించాలి. అసలైన వారు ఎవరనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యం. రంగారెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, మెడికల్ కాలేజీలు కొత్తవి కట్టాము,

ఆసుపత్రులు కొత్తవి కట్టాము, అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చదువుతున్నారు. నిజానికి వారిలో కొంచెం కూడా బాధ కనిపించడం లేదు. నిజానికి మంత్రిగారు రాజీనామా చేసి ఎంక్వైరీ చేయించాలి. అందులో ఎవరి తప్పు ఉందనేది తెలుస్తుంది. కంచే చేను మేసిన తరువాత ఏముంటుంది? నిజానికి .......

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు మాట్లాడేటప్పుడు వ్యక్తిగతమైన ఆరోపణలు చేయకండి. కంచే చేను మేసిందనే పదాలు వాడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ యం. రంగారెడ్డి: నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను అధ్యక్షా. ఆ పిల్లలు, తల్లిదండ్రులు పడే బాధ ఆ విధంగా ఉన్నది.

(అంతరాయం)

ఇది సాంప్రదాయమా? ఇందులో రాజీనామా చేయకపోతే ఇంకేముంటుంది? ఇంత పెద్ద స్కాం జరిగిన తరువాత .......

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: రంగారెడ్డిగారూ, మీకు అనుభవం ఉంది. కంచే చేను మేసిందనే పదాన్ని మాట్లాడడం పద్ధతి కాదు. అలా మాట్లాడకూడదు. ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకోండి.

శ్రీ యం. రంగారెడ్డి : ఆ పదాన్ని నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను అధ్యక్షా.

**10.20 ఉ.** ఎంసెట్ పేపర్ లీక్ అయ్యింది కాబట్టి, దాని మీద ఒక కమిటీ వేసి ఎంత పెద్ద హోదాలో ఉన్నా వారి మీద చర్యలు తీసుకోవాలని, వచ్చే సంవత్సరం అలా జరగకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: (శాసనసభ నియోజకవర్గం) గౌరవ షబ్బీర్ అలీ గారు చెప్పినట్లు ఇది విద్యార్థుల యొక్క నైపుణ్యం, ప్రతిభ మీద ఆధారపడినటువంటి వంటిది. మొట్టమొదటిసారిగా విద్యార్థు ల యొక్క తల్లిదండ్రులు సెక్రటేరియట్ గేటు దగ్గరకు వచ్చి ధర్నాలు చేసి ఏడుస్తున్న రోదనలు మేము కళ్లార చూడటం జరిగింది. దీనిని రాజకీయ నేపథ్యంతో చూడకుండా ఎవరు మాట్లాడినా దీని గురించి సీరియస్‌గా మాట్లాడాలి. ప్రభుత్వంలో అంతర్భాగంగా ఉన్న CBCID విచారణతోపాటు, సమగ్రన్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. ఇది సుమారు రూ.100 కోట్ల కుంభకోణం. ఇది బాంబే, ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూర్, ఆంధ్రప్రదేశ్, కనిగిరి, దుబాయ్‌లలో జరిగినట్లు తెలుస్తుంది.

దీనిలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, బయోమెట్రిక్, OMR షీటు, ప్రింటింగ్ మొదలైన ముఖ్యమైన విభాగాలుంటాయి. ఎక్కువగా ప్రింటింగ్ విభాగంలో కుంభకోణాలు జరుగుతున్నాయి. 20 సంవత్సరాల తరువాత ఈ కుంభకోణం జరిగింది. 1996వ సంవత్సరంలో ఎస్.వి. యూనివర్సిటీ కండక్ట్ చేసింది.

(అంతరాయం)

ఇది అతి పెద్ద కుంభకోణం. JNTUలో ఎవరైతే దీనిని కండక్ట్ చేసారో ఆయన మొట్ట మొదట రాజీనామా చేయాలి. తరువాత ఎంసెట్-3 యాదయ్యగారు కండక్ట్ చేశారు. రాజగోపాల్‌రెడ్డి గారిని, మరికొందరిని అరెస్ట్ చేశారు. ఇది డిబేట్ కావలసిన అంశం. దీని మీద సమగ్ర న్యాయవిచారణ జరపాలని, భవిష్యత్తులో ఈ విధంగా జరగరాదని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఆకుల లలిత: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఎంసెట్ కండక్ట్ చేసేటప్పుడు ఎందుకు టెండర్లను పిలవడం లేదు? ప్రింటింగ్ విభాగం దగ్గర కుంభకోణాలు జరుగుతున్నాయి కాబట్టి దానిని మార్చాలి. పిల్లల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. మా నియోజక వర్గంలో తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా కావడం లేదు. మా మంత్రిగారికి సమాచారం కూడా తెలపడం జరిగింది. దీని గురించి విచారణ జరిపించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. రామచంద్రరావు: గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు పరీక్షలు కేవలం గవర్నమెంటు కళాశాలలో నిర్వహించేవారు. ప్రైవేటు కళాశాలలు లేవు. రాను రాను ప్రైవేటు కళాశాలల సంఖ్య పెరిగింది. ఈ ఎంసెట్ పరీక్ష యొక్క ఉద్దేశ్యం విద్యార్థులు పరీక్ష రాస్తే వారి స్కిల్ ప్రకారం ర్యాంక్ వస్తే ఆయా కళాశాలలో సీటును కేటాయించడం జరుగుతుంది. ఇప్పుడు ప్రవేశ పరీక్ష రాయకపోయినా మేనేజ్‌మెంట్ కోటాలో మరియు కొన్ని రకాలుగా సీట్స్‌ను కేటాయిస్తున్నారు. ఇప్పుడు మెడికల్ సీట్ల కోసం గొడవలు అవుతున్నాయి కాబట్టి , మెడికల్ పరీక్షను కేంద్ర ప్రభుత్వ ఆధర్వంలో నీట్ అనే పరీక్షను నిర్వహిస్తున్నది. దానిలో అడ్మిషన్స్ జరుగుతున్నాయి. కాబట్టి మా అభిప్రాయం ప్రకారం ఎంసెట్ పరీక్షను తీసివేస్తే బాగుంటుంది. ఎంసెట్ పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: ఎంసెట్ పేపర్ లీకేజీకి సంబంధించిన వార్త వినగానే వెంటనే స్పందించి సమగ్రమైన విచారణ జరపాలని, దీని వెనుక ఉన్నవారు ఎంత పెద్దవారైనా, ఎక్కడ ఉన్నా అరెస్ట్ చేయాలని స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. గతంలో 2010, 2012వ

సంవత్సరాలలో ఎంసెట్ పేపర్ లీకేజీ జరిగింది. అనాడు ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోకపోతే దానిని వృత్తిగా తీసుకొని చేస్తున్న క్రమంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు సమగ్ర విచారణ జరిపించి వారి మూలాలను వెలికి తీసి, 49 మంది నిందితులని అరెస్ట్ చేయించి, వారి వద్ద నుండి రూ.2.87 కోట్లను వసూలు చేసి, మరొక సారి ఇలాంటి అవకతవకలు జరగకుండా భయపడే విధంగా ప్రయత్నాలు చేయడం జరిగింది. జూలై 9, 2016వ తేదీన ఎంసెట్ మెడికల్ ఎంట్రన్స్ కండక్ట్ చేయడం జరిగింది. జూలై 19వ తేదీన ఆంధ్రజ్యోతి పేపర్‌లో ఎంసెట్ పేపర్ లీకేజీ వార్త కాగానే, మరుసటి రోజు జూలై 20వ తేదీన JNTU రిజిస్ట్రార్ రమణారావుగారు సమగ్ర విచారణ జరిపించాలని డిజీపీకి లేఖ రాయడం జరిగింది. తల్లిదండ్రుల, విద్యార్థుల ఆందోళనలను పరిగణనలోనికి తీసుకొని కేసీఆర్‌గారు ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి, ఈ కేసును C.I.D.కి అప్పగించడం జరిగింది. ప్రశాంత్‌రెడ్డి గారు S.P., ప్రకాష్ జాదవ్ గారు S.P. ఈ కేసును విచారణ చేస్తున్నారు. మధ్యవర్తులు ఎంసెట్ కోచింగ్ సెంటర్స్ యొక్క కన్సల్టెంట్‌ల ద్వారా దాదాపు 155 విద్యార్థులను బాంబే, బెంగుళూర్, కలకత్తా వంటి ప్రదేశాలకు పరీక్షకు రెండు రోజుల ముందు కొంత మందిని తీసుకొని వెళ్లి వారికి 320 ప్రశ్నలు ఇచ్చి వాటితో కొంత వర్క్ చేయించారని ప్రాథమిక విచారణలో బయట పడింది. ఆ ఎంసెట్ ను క్యాన్సిల్ చేస్తూ మరలా ఆగస్ట్‌లో నిర్వహించడం జరిగింది.

అదే విధంగా షబ్బీర్ అలీగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మాగ్నటిక్, ఇన్‌ఫోటిక్ అనే కంపెనీ ఉన్నది. దానిని బ్యాన్ చేయాలని కొన్ని శాఖలు నిర్ధేశించాయని తెలిపారు. ఇతరత్రా కొన్ని సెట్స్ వారు చేస్తున్న వాట వాస్తవమే కానీ మాగ్నటిక్, ఇన్‌ఫోటిక్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి, ఎంసెట్ పేపర్ లీకేజీకి ఎటువంటి సంబంధం లేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా 2010వ సంవత్సరంలో ఎంసెట్ పేపర్ లీకేజీకి ప్రయత్నం జరిగింది. రాజగోపాల్‌రెడ్డి అనే అతనిని అరెస్ట్ చేశారు. అతను బెయిల్‌పైన బయటికి వచ్చాడు. 2012వ సంవత్సరంలో పీజీ ఎంట్రన్స్ పేపర్ లీకేజీ అయ్యింది. గంగాధర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అతను కూడా బెయిల్‌పైన బయటికి వచ్చాడు. ఈ కేసును సిఐడి ద్వారా సమగ్ర విచారణ జరిపిస్తున్నాము. ఇప్పటికే 49 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. మరికొంతమంది ఈ కేసులో నిందుతులు ఉన్నట్లు సిఐడి భావిస్తున్నది. ప్రధాన నిందితులు ఢిల్లీ,పాట్నాలో ఉన్నట్లు సమాచారం అందింది. వారు దొరికిన తరువాత, వారి నుండి పూర్తి సమాచారం సేకరించి తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది. పేపర్ లీకేజీ వెనుక ఉన్నవారు ఎంత పెద్దవారైనా వారిని వదిలిపెట్టేది లేదు, వారి మీద కఠిన చర్యలు తీసుకోబడతాయని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : విచారణ జరిపి అప్పుడే 6 నెలలు అవుతుంది. ఇంకా ప్రధాన సూత్రధారులను అరెస్ట్ చేయలేదు. తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ సమస్య 8,10 రాష్ట్రాలకు సంబంధించినది. మొదటి నుండి మేము ఈ కేసును సిబిఐకే అప్పగించమని కోరాము. మీరు సిబిసిఐడికి అప్పగించారు. ఈ విషయంలో మేము అసంతృప్తిగా ఉన్నాము. వాకౌట్ చేస్తున్నాము.

(ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు శ్రీ షబ్బీర్ అలీ, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి మరియు శ్రీమతి ఆకుల లలిత సభ నుండి వాకౌట్ చేశారు.)

**కౌతాల నుండి భద్రాచలం వరకు హైవే నిర్మాణం**

ప్రశ్న నెం. 1552(23)

సర్వశ్రీ పురాణం సతీష్ కుమార్, నారదాసు లక్ష్మణ్ రావు, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గోదావరి నది ఒడ్డు వెంబడి కౌతాల నుండి భద్రాచాలం వరకు రహదారిని నిర్మించే ప్రతిపాదన ఏదేని ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఎప్పటిలోగా నిర్మాణాన్ని ప్రారంభించడమవుతుంది?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలో నూతన జాతీయ రహదారులుగా 18 రాష్ట్రరోడ్లను ప్రకటించడం కోసం కేంద్ర ప్రభుత్వ రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "సూత్రప్రాయ" ఆమోదాన్ని తెలియజేసింది. ఇందులో నక్సల్ ప్రభావిత ప్రాంతంలో విస్తరించి ఉన్న తెలంగాణ సరిహద్దు గుండా, మహారాష్ట్ర / ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గోదావరి నది వెంబడి ఏటూరు నాగారం నుండి కౌతాల వరకు అంటే సారపాక-ఏటూరునాగారం - కాళేశ్వరం - చెన్నూర్-కౌతాల — సిర్పూర్ వరకు 396 కిమీ పొడవైన రోడ్డును నూతన జాతీయ రహదారిగా "సూత్రప్రాయ" ఆమోదాన్ని ఇవ్వడం జరిగింది.

(ఇ) సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించడమవుతున్నది. సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించిన తర్వాత

మాత్రమే అభివృద్ధి కోసం పూర్తి చేసే సమయాన్ని మదింపు చేయవచ్చును.

(వాకౌట్ చేసిన గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు చేరుకున్నారు.)

శ్రీ పురాణం సతీష్ కుమార్: (స్థానిక సంస్థలు – ఆదిలాబాద్) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి సారథ్యంలో జాతీయ రహదారుల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి సాధించుకోవడం జరిగింది. దానికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జాతీయ రహదారులు ఏటూరి నాగారం నుండి కౌటాలా ఇది ఖమ్మం జిల్లా నుండి కొమురంభీం జిల్లా వరకు విస్తరించి ఉన్నంటువంటి రహదారి, ఇది ఏ, ఏ గ్రామాల నుండి రహదారుల మార్గం ఏర్పడుతుంది? అలైన్‌మెంట్‌ను approval చేసుకొని రాష్ట్రప్రభుత్వం నుండి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించారా? అలా పంపించినచో గోదావరి మీద ఎక్కడ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంది? గోదావరి దగ్గరలోని దేవులవాడ వద్ద బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు సమాచారం వచ్చింది. వీటికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**10.40 ఉ.** శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, ఈ ఫిర్లవంచ–కాళేశ్వరం మధ్య బ్రిడ్జి నిర్మాణం పూర్తయి, వచ్చే నెలలో ప్రారంభోత్సవం జరగవలసి ఉంది. ఫిర్లవంచ ఏరియా నుండి పెద్దఎత్తున లారీలు ఆ వంతెన మీదనుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. అక్కడ ఒక చిన్న ఏరియాలో ఎస్సీ కాలనీ ఉంది. ఒకవారం రోజుల క్రిందట ఇసుక లారీ ఒకటి ఆ కాలనీలో ఉండే గుడిసె మీదకు దూసుకుపోవడం ద్వారా ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. కాబట్టి ఆ ప్రాంతంలో వెంటనే రోడ్డుని వెడల్పు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మీ ద్వారా ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: (స్థానిక సంస్థలు – నల్గొండ) అధ్యక్షా, విజయవాడ – హైదరాబాద్ నేషనల్ హైవే మీద అంతకుముందు రోడ్ వైడెనింగ్ కానప్పుడు ఏ విధంగానైతే ప్రమాదాలు జరిగేవో, ఇప్పుడు కూడా అదే సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫోర్‌లేన్ చేసిన తరువాత కూడా ప్రమాదాలు రోజూ జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా హై స్పీడ్ వెహికిల్స్ వలన చౌటుప్పల్–చిట్యాల మార్గంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ ఫ్లై ఓవర్ కట్టాలని నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఎన్నోసార్లు విజ్ఞప్తి కూడా చేశాను. డిజైన్ ప్రకారం ఫ్లై ఓవర్ ఉండేది. కాని ఎవరు డిలీట్ చేశారో తెలియదు. సంస్థాన్‌నారాయణ్‌పురంగాని, వలిగొండ వెళ్లాలన్నా, అటు భువనగిరి వెళ్లాలన్నా రోడ్ క్రాస్ చేయవలసి ఉంటుంది. ఇప్పటివరకు ఒక్క చిట్యాల దగ్గరనే రోడ్ పెంచిన తరువాత ఏడుమంది చనిపోయారు. అటు భువనగిరి రోడ్‌లో కూడా రోజూ ప్రమాదాలు జరగడం మేము కళ్లారా చూస్తున్నాము. కాబట్టి ఈ విషయాన్ని మంత్రిగారు సీరియస్‌గా తీసుకుని, ప్రమాదాలు నివారించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రహదారుల పట్ల చూపించే ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకునే గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రధానమైన రహదారిని నిర్మిస్తేనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఖమ్మం, వరంగల్, కరీంనగర్ మరియు ఆదిలాబాద్ జిల్లాలకు సంబంధించి, వాటి అభివృద్ధి గురించి స్వయంగా మన ముఖ్యమంత్రిగారు కేంద్ర రహదారుల మంత్రిగారిని కలిసి, ఈ రహదారులు తెలంగాణ రాష్ట్రానికి అత్యంత ప్రాముఖ్యమైనవని చెప్పి, ఒప్పించి, వాటిని మంజూరు చేయించడం జరిగింది. గత నెలలోనే కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలుపడం జరిగింది. కన్సల్టెంట్లను పిలిచి, డిపిఆర్‌లను తయారుచేసే పనిని అప్పగించడం జరిగింది. ఆ రిపోర్ట్‌లో గౌరవ సభ్యులు శ్రీ పురాణం సతీష్‌కుమార్‌గారు చెప్పిన గ్రామాలుగాని, ప్రాంతాలుగాని, కౌతాల వరకు రహదారులను కలపాలని ముఖ్యమంత్రిగారి కోరిక. భద్రాచలం దగ్గర నుండి సారపాక, ఏటూరునాగారం, కాళేశ్వరం, కౌతాల, సిర్పూర్ వరకు ఈ రహదారి వెళుతుంది. అలైన్‌మెంటు ఖరారు అయిన తరువాత దానిని గౌరవ సభ్యులకు చూపడం జరుగుతుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

అదేవిధంగా సభ్యులు శ్రీ టి. భానుప్రసాదరావుగారు అప్రోచ్ రోడ్డు గురించి అడిగారు. అందుకు ఫారెస్టు క్లియరెన్సు రావలసి ఉంది. ఆ రోడ్డుని మహరాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్నది. వారిని సంప్రదించి తప్పకుండా దానిని క్లియర్ చేస్తామని చెప్పి, ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ రాజగోపాల్ రెడ్డిగారు చిట్యాల–చౌటుప్పల్ ప్రాంతంలో ఫ్లై ఓవర్ల గురించి అడిగారు. అవి గత ప్రభుత్వ హయాంలో శాంక్షన్ చేయబడినాయి. కాని ఆ సమయంలోనే కొందరు ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు వాటిని డిలీట్ చేశారు. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనైనా నిర్మాణం చేయాలని మేము మళ్లీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే వారు అది సాధ్యం కాదని చెబుతున్నారు. అయినా సబ్‌వేల నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వ కృషి కొనసాగుతుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్: ప్రశ్న నెం. 1493 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడం జరిగింది.

**వెనుకబడిన తరగతుల పునర్వ్యవస్థీకరణ**

ప్రశ్న నెం.1472(25)

డా. ఆర్. భూపతి రెడ్డి, సర్వశ్రీ కర్నె ప్రభాకర్, నారదాసు లక్ష్మణరావు, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల గ్రూపులను పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా;

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఇ) రాష్ట్రస్థాయి వెనుకబడిన తరగతుల కమీషన్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

గౌరవనీయులు అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) ప్రభుత్వం 22-10-2016వ తేదీగల బి.సి. సంక్షేమ (ఓ.పి.) శాఖ జి.ఓ. ఎం.ఎస్.నెం.25 ద్వారా వెనుకబడిన తరగతుల కోసం తెలంగాణ కమీషన్‌ను ఏర్పాటుచేసింది.

డా. ఆర్. భూపతి రెడ్డి: (స్థానిక సంస్థలు – నిజామాబాద్) అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో బిసిలు అత్యధికంగా ఉన్నారు. వారిలో A,B,C,D అనే వర్గీకరణ ఉంది. అయితే ఆ విభజన సక్రమంగా లేదని ఫిర్యాదులు ఉన్నాయి. ప్రత్యేకించి ముదిరాజులు డి-గ్రూపునుండి ఏ గ్రూపుకి రావాలని కోరుతున్నారు. కొంతమంది రజకులు బిసిల నుండి ఎస్సీలుగా మార్చాలని కోరుతున్నారు. ఈ మధ్య మన ప్రభుత్వ బిసి కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి, సుప్రీం కోర్టు నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు కూడా ఉన్నాయి కాబట్టి, ఈ రీఆర్గనైజేషన్ గురించి పరిశీలించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కొరకు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ, అందుకొరకు బడ్జెట్‌ను కూడా కేటాయిస్తున్న సందర్భంలో మంత్రిగారు అసలు బిసి కమీషన్ లక్ష్యాలు ఏమిటి, కులాల రీఆర్గనైజేషన్ గురించి కూడా చెబుతారని ఆశిస్తున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన పునర్విభజన గురించి ప్రస్తుతానికి ప్రభుత్వానికి ఆలోచన లేదని మనవి చేస్తున్నాను. ఒకవేళ బిసి కమీషన్ నుండి ప్రభుత్వానికి నివేదిక అందిన తరువాత అప్పుడు ఈ విషయం గురించి ఆలోచిస్తామని తెలియజేస్తున్నాను.

గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. ఎం.ఎస్. నెం.1793 ద్వారా అనంతరామయ్య కమీషన్ ద్వారా సామాజికంగా వెనుకబడిన తరగతుల కులాలను నాలుగు గ్రూపులుగా చేయడం జరిగింది. ఆ తరువాత 2007లో జి.ఓ. నెం.23 ద్వారా ముస్లింలలో సామాజిక వెనుకబడిన 14 కులాలను బిసి(ఇ) గ్రూపులో చేర్చడం జరిగింది. దానిని సుప్రీం కోర్టు కొట్టివేసిన తరువాత కూడా, మధ్యంతర ఉత్తర్వుల ద్వారా రిజిస్ట్రేషన్లు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. 1-6-2014 నాటికి రాష్ట్రంలో మొత్తం 133 కులాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం 2014 తరువాత అనంతరామన్ కమీషన్ వివరణ ప్రకారం భౌగోళికం మరియు ప్రాంతాల ప్రాతిపదికన 112 కులాలను జి.ఓ. ఎం.ఎస్. నెం.3, తేదీ 14-8- 2014 ద్వారా గుర్తించడం జరిగింది. ప్రస్తుతం మాత్రం జి.ఓ. నెం. 28 ప్రకారంగా Orphans కూడా బిసిల జాబితాలో చేరుస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది.

**ఆర్.టి.సి. బస్ ఛార్జీల పెంపుదల**

ప్రశ్న నెం.1406(26)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం. రంగారెడ్డి, శ్రీమతి ఆకుల లలిత, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఆర్‌టిసి బస్సు చార్జీలు పెరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందుకు గల కారణాలు, పెంపుదలకు అనుసరించిన విధానం ఏమిటి;

(ఇ) పెంచిన బస్సు చార్జీల వల్ల సాధారణ వ్యక్తితో పాటు ప్రతి ఒక్కరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనా;

(ఈ) అయితే బస్సు చార్జీలను తగ్గించడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్ రెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) పెరిగిన వేతనాలు, నిర్వహణ వ్యయం మున్నగువాటి కార్యవర్తన వ్యయాన్ని భరించడానికి 2 సంవత్సరాల 7 నెలల విరామం తరువాత (చివరగా నవంబర్ 2013లో చార్జీలను సవరించడమయింది). 27-06-2016 నుండి టిఎస్ఆర్‌టిసి

చార్జీలను సవరించడమయింది. చార్జీలను సవరించడానికి అనుసరించిన విధానం ఈ క్రింది విధంగా ఉంది.

1. పల్లె వెలుగు సర్వీసులు – 30 కిలోమీటర్ల వరకు ప్రతి స్టేజికి రూ.1/–ని పెంచడమయింది.
30 కిలోమీటర్లకు మించిన ప్రతి స్టేజికి రూ.2/–ని పెంచడమయింది.

2. ఇతర రకాల సర్వీసులుఅన్నిటికీ – 10 శాతం పెంచడమయింది.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు పన్ను పోటు లేని బడ్జెట్‌ని ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ఆర్టీసి అంటే సాధారణ ప్రజలకు చాలా సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ. సామాన్యుడి మీద ఇంత భారం మోపి, 10 శాతం పెంచామన్నారు. ఆర్టీసి నష్టాల్లో ఉన్న మాట వాస్తవం. పల్లె వెలుగు బస్సులను ఛార్జీల పెంపునుండి మినహాయింపును ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎందుకంటే గ్రామీణ ప్రజలు ఉపయోగించే రవాణా సౌకర్యం ఇది. ఆర్టీసిని రక్షించుకోవలసిన అవసరం ఉంది. నష్టాలను ఇతర మార్గాలద్వారా భర్తీ చేసుకుంటూ, రవాణా వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలను అందించడం ప్రభుత్వ బాధ్యత. గతంలో కూడా బస్సు ఛార్జీలను పెంచి ఉండొచ్చు. కాని నేడు విద్యుత్తు ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు పెరిగినాయి. ప్రజలు చాలా ఇబ్బంది పడతారు. మన పక్క రాష్ట్రం కంటే తక్కువ పెంచామని మంత్రిగారి స్టేట్‌మెంట్లో చెప్పారు. అయితే పల్లెవెలుగు బస్సులనేవి గ్రామీణ ప్రజలతో ముడిపడి ఉన్న వ్యవస్థ.

రెండవ అంశం బస్టాండ్లలో యూజర్ ఛార్జీలు వసూలు చేసే విషయం. దయచేసి అటువంటి ప్రతిపాదన ఉపసంహరించుకోండి. ఎందుకంటే బస్టాండ్లకు బంధువులను సాగనంపడానికి చాలామంది వస్తుంటారు. రైల్వే స్టేషన్ల మాదిరిగా బస్టాండ్లలో కూడా ఈ విధంగా వసూలు చేసే ప్రతిపాదన ఉన్నట్లైతే, దానిని వెంటనే విత్‌డ్రా చేసుకోవలసిందిగా మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను. విద్యార్థులకు కూడా ఈ పెంపునుండి మినహాయింపుని కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఆర్టీసి మీద డీమానిటైజేషన్ ఎఫెక్టు పడింది. నేను కాదనను. కాని కొన్ని ఇతర ఖర్చులను తగ్గించుకుంటే ఆర్టీసిని సేవ్ చేసుకునే మార్గం ఉంది. ఛార్జీల పెంపు మాత్రం మంచిది కాదు. ఎందుకంటే ఇది సాధారణ రవాణా సౌకర్యం. మీరు దీనిని ఏ రకంగా సమర్థించుకోవాలని చూసినా ఇది అన్యాయం. ఇంతకుముందు పెరిగిందేదో పెరిగింది. ఇక ముందు పెంచకుండా చూడటం ఒకటి, యూజర్ ఛార్జీలు వేయడం రెండు, పల్లెవెలుగు బస్సుని ఉపయోగించే రూరల్ సెక్టార్‌కి కంప్లీట్ ఎగ్జెంప్షన్ ఇవ్వడం మూడు... ఈ అంశాలను పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ ఎం. మహేందర్ రెడ్డి: అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో నాలుగుసార్లు ఆర్టీసి ఛార్జీలను పెంచడం జరిగింది. 7-1-2010 నాడు 21 శాతం, 16-7-2011 నాడు 8 శాతం ఛార్జీలు పెంచినారు. 23-9- 2012లో 10 శాతం, 6-11-2013లో 7.02 శాతం చార్జీలు పెంచడం జరిగింది. ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాల ఏడు నెలల కాలంలో 27-6-2016 నాడు ప్రజల మీద భారం పడకుండా 6.27 శాతం మేరకు ఛార్జీలు పెంచింది. ఒరిస్సా, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో మనకంటే ఎక్కువ ఛార్జీలు ఉన్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా మనకంటే ఎక్కువ చార్జీలు ఉన్నాయి. మన దగ్గర పెంచిన ఛార్జీల వలన రూ. 286 కోట్ల ఆదాయం మాత్రమే సంస్థకు సమకూరుతుంది. ఆర్టీసికి ఏటా రూ.600 కోట్ల నష్టం వస్తున్నది. ప్రతి ఏటా రూ. 314 కోట్ల భారం మోస్తున్నదని గౌరవ సభ్యులు గమనించాలి. నష్టాలను తగ్గించడం కొరకు కొత్త బస్సుల కొనుగోలు, మరియు కొత్త రూట్లను పెంచడం, సంస్థయొక్క పనితీరుని మెరుగుపరిచి, నష్టాలనుండి తగ్గించడానికి కృషి చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు సంస్థ ఉద్యోగులకు పిఆర్‌సిలో 44 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించి, రూ.600 కోట్లతో వారికి బకాయిలను చెల్లించడమే కాక, రూ.500 కోట్ల మేరకు బ్యాంకు గ్యారంటీని ఇవ్వడం జరిగింది. రూ.350 కోట్ల వ్యయంతో కొత్త బస్సులను కొనుగోలు చేయడం జరుగుతుంది.

బస్టాండ్లలో యూజర్ చార్జీలు విధించే ఆలోచన ప్రస్తుతానికి లేదు. విద్యార్థులకు చార్జీల పెంపునుండి మినహాయింపు ఇవ్వడం జరుగుతుంది. ప్రజాప్రతినిధులు కూడా తమ ఫండ్స్ నుండి మాకు నిధులు కేటాయిస్తే మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి అవకాశం ఉంటుంది. ఆర్టీసి అంటేనే ప్రజలకు సేవలందించే సంస్థ కాబట్టి ముందుముందు కూడా వారిపై భారం మోపకుండా సంస్థను నడపడానికి అవకాశం ఉంటుంది. రోజుకి సంస్థకు రూ.9 కోట్ల ఆదాయం వస్తే, రూ.11.05 కోట్ల ఖర్చు ఉంటుంది. అయినా

ప్రజలపై ఎలాంటి భారం మోపకుండా, వారికి సేవలందించడానికి ఆర్టీసి కృషిచేస్తుందని మనవి చేస్తున్నాను.

### హైదరాబాద్ చుట్టూ ప్రాంతీయ రింగు రోడ్డు

ప్రశ్న నెం. 1547 (27)

సర్వశ్రీ కసిరెడ్డినారాయణ రెడ్డి, వి. భూపాల్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, సంకూరి రాజు, ఎం. ఎల్. సి.లు:- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు చుట్టుపక్కల ప్రాంతీయ వలయ రహదారి నిర్మించే ప్రతిపాదన ఏదైనా వుందా;

(ఆ) అయితే, అంచనా వేసిన వ్యయంతో పాటు ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ పనులను ఎప్పటిలోగా ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది;

(ఈ) ఇతర నగరాలలో నిర్మించాలని ప్రతిపాదించిన ఇతర వలయ రహదారుల వివరాలేమిటి ?

గౌరవనీయులు రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):- (అ) అవునండి.

(ఆ) సవివర ప్రాజెక్టు రిపోర్టు తయారికి (డిపిఆర్) లోబడి తెలంగాణ రాష్ట్రంలోని క్రింది రహదారులను కొత్త జాతీయ రహదారులుగా "సూత్రప్రాయంగా" ప్రకటిస్తూ 24-11-2016 తేదీగల లేఖ ద్వారా మంత్రిత్వ శాఖ ఆమోదించింది.

| వరుస సంఖ్య | అవధి | పొడుగు (కి. మీ.లలో) |
|---|---|---|
| 1. | సంగారెడ్డి (ఎన్‌హెచ్ 161)- నర్సాపూర్- తూప్రాన్-గజ్వేల్ -జగదీష్‌పూర్-భువనగిరి-చౌటుప్పల్ (ఎన్‌హెచ్ 65) | 152.05 |
| 2. | చౌటుప్పల్-ఇబ్రహింపట్నం-అమన్‌గల్-షాద్‌నగర్- చేవెళ్ల-శంకరపల్లి-కంది (ఎన్‌హెచ్ 65) | 186.00 |
| 3. | మెదక్-సిద్దిపేట-ఎల్కతుర్తి (ఎన్‌హెచ్ 563) | 133.00 |
| 4. | హైదరాబాదు బాహ్యవలయ రహదారి వద్దగలజంక్షన్(ఘట్‌కేసర్- ఏదులబాదు)- వలిగొండ-తొర్రూరు-నెల్లికుదురు- మహబూబాబాదు- ఎల్లందు-కొత్తగూడెం (ఎన్‌హెచ్ 30) | 234.00 |
| మొత్తం పొడుగు | | 705.00 |

పైన పేర్కొన 1,2 వరుసలలోని రెండు రహదారుల అభివృద్ధి హైదరాబాదు నగర చుట్టూ ప్రాంతీయ వలయ రహదారిగా రూపొందుతుంది.

(ఇ) ఎన్.హెచ్‌గా ప్రకటించడం కోసం సవివర ప్రాజెక్టు నివేదికను సమర్పించవలసి ఉన్నందున, ఎన్.హెచ్‌లుగా సూత్రప్రాయంగా పై వాటిని ప్రకటించడానికి సవివర ప్రాజెక్టు నివేదిక తయారి నిమిత్తం సాంకేతిక కన్సల్టెంట్ నియామకం కోసం టెండర్లను అందుకోవడమైంది. అవి పురోగతిలో వున్నాయి. ప్రాంతీయ వలయ రహదారి అభివృద్ధి చేయడానికి పట్టే సమయాన్ని సవివర ప్రాజెక్టు నివేదిక అందిన తరువాత మాత్రమే మదింపు చేయవచ్చును.

(ఈ) జిల్లా ప్రధాన కార్యస్థానాలకి వలయ రహదారుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

**11.00 ఉ.** శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి: (స్థానిక సంస్థలు - మహబూబ్‌నగర్) అధ్యక్షా, హైదరాబాదు చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, పెద్దలు రోడ్లు ,భవనాల శాఖామంత్రి శ్రీ తువ్వుల నాగేశ్వరరావు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం. మంత్రిగారు సమాధానం చెబుతూ - సంగారెడ్డి నుండి చౌటుప్పల్‌వరకు, అదే విధంగా చౌటుప్పల్‌నుంచి కంది వరకు చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు హైదరాబాదు నగరానికి 50 కిలోమీటర్ల దూరం ఉందని చెప్పారు. అయితే మా రిక్వెస్ట్ ఏమంటే 50 కిలోమీటర్ల నుంచి కొంచెం ముందుకెళితే అది నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. మాడుగుల, ఆమన్‌గల్, షాద్‌నగర్ మండలాల నుంచి ఈ రీజినల్‌రింగ్ రోడ్డును తీసుకెళితే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

పెద్దలకు మనవి చేసే మరొక విషయం ఏమంటే - దేశంలో దాదాపుగా ఐదు లక్షల మంది ప్రతి సంవత్సరమూ రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారు. దాదాపు రెండున్నర లక్షల మంది వికలాంగులవుతున్నారు. ఈ రోడ్లకి భారీ ఎత్తున ఖర్చు పెడుతున్నప్పుడు ప్రమాదరహిత రోడ్లను నిర్మించవలసిన ఆవశ్యకత ఉంది. ఇంతకు ముందు నల్గొండ వాసులు అడిగినపుడు గౌరవ రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు చెప్పారు. నిజంగా చాలా ఇబ్బందికరంగా ఉంది. హైస్పీడులో వెళుతున్నారు, టర్నింగ్స్ దగ్గర ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. టర్నింగ్స్ దగ్గర ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నాను. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణానికి పట్టే సమయం, అయ్యే ఖర్చు తదితర వివరాలు తర్వాత చెబుతామని

మంత్రిగారు చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి నేషనల్ హైవే వెళుతోంది కాబట్టి అక్కడ ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. రెండు నెలల క్రితం అక్కడ వంద కోట్ల వ్యయంతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేయడం జరిగింది. అందుకు ఆ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

ఇంకొక విషయం ఏమంటే – రద్దీ ఉన్న అన్ని పట్టణాలకు, మున్సిపాలిటీలలో కూడా రీజినల్ రింగ్ రోడ్డు ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందని, ఆమేరకు చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా మహబూబ్‌నగర్‌కి ప్రత్యేకమైన పరిస్థితి ఉంది కాబట్టి గౌరవ మంత్రిగారు దాని మీద దృష్టి పెట్టి , శాంక్షన్ చేయడానికి ముందుకు వస్తారని నేను భావిస్తున్నాను. హైదరాబాదులో ఎలాంటి ట్రాఫిక్ ఉందో రాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలన్నింటిలో కూడా అదేవిధమైన ట్రాఫిక్ ఉంది, కాబట్టి అన్ని పట్టణాలకు కూడా రీజినల్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందని తెలియజేస్తున్నాం.

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్ ... తాను కూడా క్వశ్చన్‌కి సంబంధించిన సిగ్నటరీస్‌లో ఉన్నానని, మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ ఛైర్మన్‌ని కోరారు. )

మిస్టర్ ఛైర్మన్: ప్రభాకర్‌గారూ, మీరు సహకరించాలి. ఇంతకు ముందు ప్రశ్నలకు సంబంధించి మిగతా వారు అడిగినా వాళ్లకి అవకాశం ఇవ్వలేదు కాబట్టి ఇప్పుడు మీకు ఇవ్వడం న్యాయం కాదు. మిగిలిన అరగంట సమయంలో టేకప్ చేసే ప్రశ్నలకు సంబంధించి మొదటి సిగ్నేటరీ మాత్రమే మాట్లాడాలని మీరంతా బిఏసి లో ఒప్పుకొన్నారు కదా ! మీరు ప్రశ్న అడగకండి, ముందు ఈవిషయం మీద తేల్చండి.

శ్రీ కర్నె ప్రభాకర్ : (నామినేటెడ్) రైట్, ఓ.కె. సార్. క్వశ్చన్‌కి సంబంధించిన సిగ్నటరీస్ అందరూ కూడా మాట్లాడడానికి అవకాశం ఉందని మన రూల్స్ బుక్ 19పేజీలో ఉంది.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్స్ హౌస్ ప్రాపర్టీ అని, సిగ్నటరీస్ అందరూ మాట్లాడవచ్చని రూల్‌లో ఉందనే విషయం నాకూ తెలుసు, తెలియక ఇక్కడ కూర్చోలేదు. కానీ బిఏసిలో నాయకులందరూ హౌస్ బిజినెస్ ఎలా నిర్వహించాలో చర్చించి ఒప్పుకున్నారు కదా! ఈ హౌస్‌కి సంబంధించి బిఏసి లో ఒప్పుకున్నదే రూల్. ఆ విషయం దయచేసి గుర్తిస్తే మంచిది. నేను కూడా సిగ్నటరీ అంటే what can I do?

శ్రీ కె. యాదవరెడ్డి: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, మీకు అన్నీ తెలుసు, తెలియక కాదు. సమయాభావం వల్ల మీరు ఆ నిర్ణయం తీసుకుంటున్నారు. కానీ క్వశ్చన్‌పై ఆయనకి మాట్లాడే అవకాశం లేకపోతే ఆ క్వశ్చన్‌లో ఆయన పేరు ఎందుకు రావాలి? కాబట్టి ఎంత ఇబ్బందైనా సరే అందరినీ అకామొడేట్ చేయండి. అవసరమైతే షార్ట్ చేయండి, సిగ్నటరీస్ అందరికీ అవకాశం రావాలి. ఇది రూల్ పొజిషన్.

మిస్టర్ ఛైర్మన్: సిగ్నటరీస్ అందరికీ అవకాశం ఇవ్వడానికే ప్రయత్నం చేస్తున్నాం. అవకాశం ఇచ్చినపుడు ఎంత క్వశ్చన్ అడగాలో అంత అడగకుండా ... ప్రజాప్రతినిధులం కాబట్టి వాల్మీకి పుట్టినప్పటి నుం। రామాయణం చెబుతామంటే ఎంతవరకు న్యాయం, ఎంతవరకు సమంజసంగా ఉంటుందో అర్థం చేసుకోండి.

శ్రీ కడియం శ్రీహరి: కౌన్సిల్‌లో మనం అన్ని ప్రశ్నలకు సమాధానం రాబట్టాలంటే సమయాన్ని పాటించవలసిన అవసరముంది. ఆ ఆలోచనలో భాగంగా ముందు రెండు, మూడు ప్రశ్నలకు సంబంధించి ఐదు మంది, పది మంది సభ్యులకు మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నారు. దీంతో చివరి ప్రశ్నలకు సమాధానాలు రావడం లేదు కాబట్టి ముందు రెండు, మూడు ప్రశ్నలకు సంబంధించిన సప్లిమెంటరీస్‌కి ఇద్దరు, ముగ్గురు సభ్యులకి అవకాశం ఇచ్చి, పదిన్నర తర్వాత వచ్చే అన్ని ప్రశ్నలకు సింగిల్ సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వాలని ఆరోజు బిఏసిలో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి గౌరవ సభ్యులు ఛైర్ ఆదేశాన్ని పాటించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. యాదవరెడ్డి: మొదటి ప్రశ్న గొప్పది, చివరి ప్రశ్న గొప్పది కాదని అనలేము కదా !

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యుల ఆవేదనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మీ అనుభవం ముందు నేను ఎ, బి, సి, డి కూడా కాదు. ...

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: ఛైర్‌లో కూర్చొని మీరు ఆ మాట అనకూడదు అధ్యక్షా ! Though he is an experienced Legislator (referring to Sri K. Yadava Reddy), the Chair should not be like that. మీ నుంచి ఆ మాట రాకూడదు. దయచేసి మీరు అలా మాట్లాడొద్దు.

మిస్టర్ ఛైర్మన్: సిగ్నటరీస్‌కి ఎందుకు అవకాశం రావాలని కోరుతున్నామంటే – ఇప్పుడు రీజినల్ రింగు రోడ్డు విషయం వచ్చింది. దానికి సంబంధించి కసిరెడ్డి నారాయణరెడ్డి గారు కేవలం మహబూబ్‌నగర్ జిల్లా గురించే మాట్లాడుతారు, వరంగల్, జనగామ, మెదక్ జిల్లాల గురించి మాట్లాడరు కదా ! అప్పుడు మెదక్ జిల్లా సభ్యులకు ఆవేదన ఉంటుంది, చేవెళ్లసభ్యులకు ఆవేదన ఉంటుంది, మా ప్రాంతాల గురించి మాట్లాడడానికి అవకాశం రాలేదని. అందరికీ

అవకాశం రావాలి. కానీ బిఏసి తీసుకున్న నిర్ణయాన్ని అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీకి, బిజెపి కి అవకాశం ఇవ్వకుండా అధికార పార్టీకే అవకాశం ఇస్తే నా పరిస్థితి ఏమిటి? విప్‌లు కోఆర్డినేట్ చేయవలసిన అవసరం ఉంది. ఒకరికొకరు సహకరించుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మనం బిఏసి లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఉదయం 10.00 గంటల నుంచి 11.00 గంటల వరకు ఎవరైతే సిగ్నటరీస్ ఉంటారో వాళ్లందరికీ మాట్లాడడానికి అవకాశం వస్తుంది. 11.30 వరకు అన్ని క్వశ్చన్స్ పూర్తయ్యే రీతిగా సమయాన్ని అడ్జస్ట్ చేయాలనే మాట మీకు చెప్పాం. కానీ ఆవిధంగా పూర్తి చేయడానికి క్వశ్చన్స్‌నే అవాయిడ్ చేస్తామంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్స్ అవాయిడ్ చేయలేదు మిత్రమా ! ఎక్కువ మంది సభ్యులకు అవకాశం ఇవ్వడం మూలంగా రెండు ప్రశ్నలు మిగిలిపోయాయి.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: సిగ్నటరీస్ వరకు మాత్రమే పర్మిట్ చేయండి. మేము వేసిన ప్రశ్నలకు సమాధానం రాకపోతే ఎలా అన్నదే ఆవేదన.

మిస్టర్ ఛైర్మన్: ఆవేదన వాస్తవమే. పురాతన దేవాలయాల గురించి మాట్లాడినపుడు ప్రతి సిగ్నటరీ తమ దేవాలయాల గురించరి లంబా స్టోరీ చెప్పారు. మంత్రిగారు ఆ స్టోరీలన్నింటినీ కవర్ చేస్తూ సమాధానం చెప్పేసరికి నాకు రెండు ప్రశ్నలు మిగిలిపోయాయి. ఆవిషయం మీకు అర్థం కావడం లేదు. ఈరోజు బిజినెస్ పూర్తయిన తర్వాత మీరు, విప్‌లు అందరూ నా ఛేంబర్‌లోకి రండి. How to manage, how to adjust అన్నది కూర్చొని మాట్లాడుకుందాం. Then you have to follow it.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, నారాయణరెడ్డి గారు రీజినల్ రింగ్ రోడ్డు గురించి కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో ఇబ్రహీంపట్నం-ఆమనగల్ మీదనే ప్రతిపాదన పోయింది. అయితే ఇబ్రహీంపట్నం హైదరాబాదు నగరానికి 29కిలోమీటర్ల దూరంలోనే ఉంది. 21కిలోమీటర్లలో అవుటర్ రింగ్ రోడ్డును క్రాస్ చేస్తోంది. వెంటనే ఇంకొక ఏడెనిమిది కిలోమీటర్లలో రింగ్ రోడ్డు రావడం మంచిది కాదనే ఉద్దేశంతో 50కిలోమీటర్ల దూరంలో ఉన్న యాచారం వరకు, కడ్తాల్ వరకు దీని ప్రతిపాదన జరిగింది. దాన్ని కన్సల్టెన్సీకి ఇచ్చాం, డిపిఆర్ తయారవుతోంది. తప్పకుండా సభ్యుల ఆలోచనను కూడా పరిగణనలోకి తీసుకుంటాం.

రోడ్డు సేఫ్టీ గురించి హైదరాబాదులో జాతీయ స్థాయి సమావేశం జరిగింది. రహదారుల మీద జరుగుతున్న ప్రమాదాలకు సంబంధించి సుదీర్ఘమైన చర్చ జరిపి వాళ్లు రిపోర్టు ఇచ్చారు. ఐఆర్‌సి రిపోర్టుకి అనుగుణంగా రేపు జాతీయ రహదారులు నిర్మాణం చేయడానికి ఈప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1494 ... సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమైంది.

**వ్యాయామ విద్య ఉపాధ్యాయుల నియామకం**

ప్రశ్న నెం.1455(29)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ:- గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి గారు(విద్యా) దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఆటస్థల సదుపాయం కలిగిన ప్రాథమిక పాఠశాలల్లో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను(పిఇటిలు) నియమించాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా?

(ఆ) అయితే, ఇప్పటి వరకు రాష్ట్రంలో నియమించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి గారు(విద్య) (శ్రీ కడియం శ్రీహరి):- (అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో పూర్వం, అంటే 1956 కన్నా ముందు ఆరోజుల్లో ప్రైమరీ పాఠశాలల్లో విశాలమైన క్రీడాస్థలాలు ఉండేవి. ఆ క్రీడా స్థలాలను ఉపయోగించుకొని క్రీడలల్లో నైపుణ్యం పెంపొందించడానికి పిఇటి ల ఆవశ్యకత ఉన్నదనే మాట వాస్తవం. 1986లో ప్రభుత్వం ఆరోజు పిఇటి ల ఆవశ్యకతను గుర్తించి రూ. 398 ల వేతనం మీద కొంతమందిని ప్రైమరీ స్కూల్స్‌లో నియమించడం జరిగింది. మేము వేసిన ప్రశ్నలో నిర్దిష్టంగా పోస్టులు మంజూరు చేస్తున్నారా, నియామకాలు చేస్తున్నారా అని అడగలేదు. అవుట్‌సోర్సింగ్ ద్వారా విద్యావాలంటీర్లుగా 380 మంది పిఇటిలను నియమించాం, ఆ పిఇటి లలో ఎవరికైతే అర్హత ఉందో, వారిని ప్రైమరీ స్కూల్స్‌లో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదిక మీద నియామకం చేయడంలో రాష్ట్రప్రభుత్వం ముందుకు రావాలనే ఉద్దేశంతో మంత్రిగారిని కోరుతున్నాం. అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో వారిని నియామకం చేసే ప్రతిపాదన పరిశీలన చేస్తున్నారా? మరొకసారి పునఃపరిశీలన చేయమని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, సర్వశిక్షా అభియాన్ నిధుల నుంచి వంద మంది విద్యార్థుల కంటె ఎక్కువ సంఖ్య కలిగిన

హైస్కూల్‌లో పిఇటి పోస్టులు వేకెంటుగా ఉంటే వాటిని విద్యా వాలంటరీలుగా నియామకం చేసి, మరలా దాదాపు 349 పిఇటి లను ఆ వేకన్సీలలో నియమించడం జరిగింది. అయితే ప్రత్యేకంగా ప్రైమరీ స్కూల్స్‌లో పిఇటి పోస్టులు శాంక్షన్ లేవు. శాంక్షన్ లేని పోస్టుల దగ్గర అవుట్‌సోర్సింగ్ నియామకాలు చేయడం సాధ్యం కాదు. అయినా గౌరవ ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ, ప్రైమరీ స్కూల్స్‌లో కూడా పిఇటిలుంటే బాగుంటుందనే మాట చెప్పారు. తప్పకుండా దాన్ని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

**పి.ఎ.సి.ఎస్.ల ద్వారా విత్తనాలు మరియు ఎరువుల సరఫరా**

ప్రశ్న నెం. 1381(30)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల(పిఎసియస్) ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులను సరఫరా చేయడమవుతున్నదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అట్టి సహకార సొసైటీల జిల్లావారీ వివరాలేమిటి;

(ఇ) అనేక సొసైటీలు ఆర్థిక బలహీనత, లొసుగులు, నిర్వహణలో అవకతవకల కారణంగా రైతులకు సక్రమంగా ఎరువులు, విత్తనాలను సరఫరా చేయలేక పోతున్నాయన్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలను (పిఎసియస్) పటిష్టపరచి, లక్ష్యంగా పెట్టుకున్న విధంగా రైతులకు ఎరువులను సరఫరా చేయడానికి తీసుకోవాలసిన చర్యల వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి):- (అ) అవునండీ

(ఆ) విత్తనాలు, ఎరువుల వ్యాపారం జరిగిన పిఎసియస్‌ల సంఖ్యను తెలియజేసే వివరణ దిగువ పేర్కొనడమయింది.

| వరుస సంఖ్య | జిల్లా పేరు | జిల్లాలలో పిఎసిఎస్‌ల మొత్తం సంఖ్య | విత్తనాలు సరఫరాచేసే పిఎసియస్‌ల సంఖ్య | ఎరువులు సరఫరా చేసే పిఎసియస్‌ల సంఖ్య |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | ఆదిలాబాదు | 77 | 42 | 59 |
| 2. | కరీంనగర్ | 134 | 94 | 133 |
| 3. | ఖమ్మం | 101 | 98 | 95 |
| 4. | వరంగల్ | 91 | 86 | 90 |
| 5. | నిజామాబాద్ | 142 | 142 | 142 |
| 6. | మెదక్ | 105 | 49 | 95 |
| 7. | మహబూబ్‌నగర్ | 87 | 45 | 81 |
| 8. | రంగారెడ్డి | 58 | 21 | 34 |
| 9. | నల్గొండ | 111 | 58 | 73 |
| | మొత్తం | 906 | 635 | 802 |

(ఇ) అవునండీ. వివిధ కారణాల వల్ల కొన్ని సొసైటీలు ఇన్‌పుట్ కార్యకలాపాన్ని చేపట్టడం లేదు.

(ఈ) సొసైటీలకు మద్దతు అందించడానికి, సక్రమ సరఫరా జరిగేలా చూడటానికి సహకార బ్యాంకుల ద్వారా క్యాష్‌క్రెడిట్, హామీ ఏర్పాటుకు ప్రభుత్వం వీలు కల్పిస్తున్నది.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, ఈ పిఎసియస్ లకి సంబంధించి మంత్రిగారు మొదట అలా చెప్పారు గానీ ఇది చాలా ముఖ్యమైన అంశం. ముఖ్యంగా వీటిని రెండు రకాలుగా చూడాలి. వీటికి సంబంధించి complete monitoring mechanism లో ఎక్కడో లోపం ఉంది. 3074 మంది ఉద్యోగులు పని చేస్తుంటే వారిలో దాదాపు 60 నుంచి 70 శాతం మందికి వేతనాలు ఇబ్బంది అవుతున్నాయి. రుణాలు 52శాతం మాత్రమే ఇస్తున్నారు. చివరికి సభ్యులుగా ఉన్న రైతులకు కూడా ఇబ్బందులు, వేధింపులు తప్పడం లేదు. ఇందులో అవినీతి అక్రమాలు, నకిలీ వ్యవహారాలు రైతుల పేరుతో జరుగుతున్నాయి. ఉదాహరణకి దేవరకొండ పిఎసియస్‌లో 241 పాసుపుస్తకాలతో రూ.1800కోట్ల రుణాలు తీసుకున్నారు. నేను మాట్లాడుతున్నది పిఎసియస్ ల గురించే అయినా this is linked with spurious seeds. దీనికి మా ఖమ్మం జిల్లా చాలా ఎఫెక్టెడ్. చాలా అన్యాయమైన పరిస్థితి ఉంది. ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాదు, వరంగల్ జిల్లాలలో కూడా ఇదే పరిస్థితి. పత్తి, మిరప కి సంబంధించి నకిలీ విత్తనాల జోరు ఎలా వుందో మనకి తెలుసు. నేను స్వయంగా పరిశీలించడం జరిగింది. అనేక పెద్ద కంపెనీలు అక్రమాలు చేస్తూ మోనోపలీగా తయారయ్యాయి. కొన్నింటి మీద యాక్షన్ తీసుకున్నారు, కొన్నింటి మీద తీసుకోలేదు. ఒక సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. ఈ సీడ్స్‌కి సంబంధించి అనేక రికమెండేషన్స్ ఉన్నాయి. స్వామినాథన్ అధ్యక్షతన నేషనల్ ఫార్మర్స్ కమిషన్ ఇచ్చిన రికమెండేషన్స్ ఉన్నాయి, జయతీఘోష్ కమిటీ ఇచ్చిన రికమెండేషన్స్ ఉన్నాయి. Pro-active role ప్రభుత్వానిదే ఉండాలి. ఈ సీడ్స్

మెకానిజంలో గవర్నమెంటు ఏజన్సీస్ స్లోగా వీకెన్ అవుతున్నాయి. దీంట్లో nexus ఉందనే ఆరోపణలున్నాయి. I am not questioning all agriculture officers. ప్రపంచవ్యాప్తంగా ఒక ఐదారు లీడింగ్ కంపెనీలు మోనోపలీగా ఉన్నాయి. చాలా పెద్ద ఎత్తున స్కామ్ జరుగుతోంది. స్వామినాథన్ కమిషన్ ఏమి చెప్పిందంటే – కమ్యూనిటీ సీడ్ జెర్మ్ ప్లాసమ్ బ్యాంక్స్‌ని ఎంకరేజ్ చేయవలసిన అవసరముందని చెప్పారు. తక్షణమే కంటిన్‌జెన్సీ సీడ్ పాలసీ ప్రకటించవలసిన అవసరం ఉంది. ఈ సభ ద్వారా ఒక విత్తన చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉంది. గతంలో కూడా ఈ విషయం గురించి మాట్లాడాం, ఇది చాలా రెలెవెంట్ సబ్జెక్టు. మాకు వేరే గత్యంతరం లేదు సూసైడ్ తప్ప అన్ని రైతులు చనిపోతుంటే మనమంతా వెళ్లి ధైర్యం చెప్పి వచ్చాం. రైతులు మోసపోయారు, నష్టపరిహారం కంపెనీలైనా ఇవ్వాలి లేదా ప్రభుత్వమైనా ఇవ్వాలి. పాపం పేదరైతులు ఎక్కడికి పోతారు అధ్యక్షా ! ఆ రైతుల్లో ట్రైబల్స్, ముస్లిం మైనారిటీలున్నారు, లీజుకు తీసుకున్న రైతులు చాలా మంది నష్టపోయారు. ఈ మధ్యన వరంగల్ లాంటి ప్రాంతంలో ఏమైందంటే, ఈ షుగర్ వ్యాధి జనరల్‌గా చాలా మందికి వస్తుంటుంది కదా, అక్కడ దాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకొని షుగర్ ఫ్రీ రైస్‌ను తీసుకొచ్చారు. ఆ సీడు వేస్తే 80 రోజులైన తర్వాత కూడా ఆ వరికి పొట్ట రాదు, ఈనడం లేదు. దీంట్లో ఆర్‌యన్‌ఆర్15048 అనే వెరైటీ ఒకటుంది. ఈ షుగర్ ఫ్రీ రైసును కూడా కమర్షియలైజ్ చేసి అడ్వాంటేజ్ తీసుకునే కంపెనీలు తయారయ్యాయి. పెసర, మొక్కజొన్న, మినుములు అన్నింటిలో కూడా నకిలీ విత్తనాలు వచ్చేశాయి. కొన్ని లక్షల ఎకరాలు దెబ్బతిన్నది. అంతా నకిలీమయం. మాద్గగర నకిలీ కారం వ్యవహారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ నకిలీ సబ్జెక్టుతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఈ నకిలీ విత్తనాల బెడద నుంచి రైతులను బయట పడేయండి. అనేక అంశాలున్నాయి, కానీ సమయం తక్కువగా ఉంది. One contingency policy with enactment of Seed Act ప్రభుత్వం తీసుకురావలసిన అవసరం ఉంది. అనేక రికమెండేషన్స్ మీముందున్నాయి.

**11.20 ఉ.** అనేకసిఫారసులు ప్రభుత్వం ముందున్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసి యాసంగి, రబీకి రైతులకు ఋణాలు ఇవ్వడంలో ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. చెక్కులకు గ్యారంటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు రైతుల మధ్య ప్రభుత్వమే ఒక ఏజెన్సీగా గ్యారంటరీగా ఉంటే రైతాంగానికి కొంత రిలీఫ్ ఉంటుంది. గ్రామాల్లో రైతులు అచేతనంగా, దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఫర్టిలైజర్స్ అన్నీ కూడా రైతులకు కమిటీల ద్వారా వస్తే బాగుంటుంది.

శ్రీ టి. భానుప్రసాద రావు (మైకు లేకుండా) : అధ్యక్షా, ఉపన్యాసం ఇస్తే ఎలా అధ్యక్షా.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, నేను మాట్లాడింది ఉపన్యాసం అనుకుంటే నేను ఏమి మాట్లడను. వారు మాట్లాడేదే వినాలి, వారు నాకు స్క్రిప్టు వ్రాసిస్తే నేను చదువుతాను.

శ్రీ కె.యాదవ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారిని నేను ఇంటరప్ట్ చేయడం లేదు. కానీ, మనకు ఇబ్బందికర పరిస్థితి ఎక్కడ ఎదురవుతుందని అంటే, సప్లిమెంటరీకి బదులు ఒక పది నిమిషాలు ఉపోద్ఘాతం చెబుతున్నాము. అసలు సప్లిమెంటరీ అనేది మనం నేర్చుకుంటే, దానిని అర నిమిషంలో గానీ, ఒక నిమిషంలో గానీ మనం పూర్తి చేస్తాం. అంతకంటే ఎక్కువ ఉండకూడదు. దానిని మీరు కంట్రోల్ చేస్తే హౌస్ సమయానికి పూర్తి అవుతుంది. నిజంగా ఏదైనా అత్యవసరం అనుకున్నప్పుడు స్పెషల్ మెన్షన్ రూపంలో ఆ పాయింట్ తప్పకుండా రీచ్ అయ్యేవిధంగా చూడాలి.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు ఎవరికి వారే క్రమశిక్షణ అలవర్చుకుంటే మంచిది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఎంత సమయం మాట్లాడాలి. ఎట్ల మాట్లాడాలని ఒక కౌన్సిలింగ్ ప్రోగ్రాం పెట్టండి. అది అందరు నేర్చుకుంటే బాగుంటుంది. అందులో సమస్య ఏమీ లేదు. కంపెనీలు చాలా మోనోపలి చేస్తున్నాయి. గద్వాలలోనే రూ.150కోట్ల fraud జరిగింది. కాబట్టి, గౌరవ మంత్రివర్యులు విత్తన చట్టంమీద వివరణ ఇస్తారని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చాలా అనుభవజ్ఞులు. ఎన్ని సొసైటీలు విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరఫరా చేస్తున్నాయని

అడిగారు. దానికి సమాచారం ఇచ్చాను. ఇంకవేరేది అడిగారు, దానికి కూడా సమాధానం చెబుతాను ఇబ్బంది ఏమీ లేదు. సహకార సంఘాలను గ్రామీణ ప్రాంతాలలో PACS అంటే (Primary Agriculture Co-operative Society) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. కానీ, గత కొన్ని రోజుల నుండి సహకార సంఘాల పనితీరు పట్ల రెవ్యూ లేకపోవటం వలన వాటిని ఎవరు పట్టించుకోకపోవటం వలన విత్తనాలు 635 సొసైటీల ద్వారా సరఫరా చేస్తున్నామని చెప్పాము. 2014వ సంవత్సరం కంటే ముందు కేవలం 239 సహకార సంఘాలు మాత్రమే విత్తనాల వ్యాపారం చేశాయి.

2015-16వ సంవత్సరంలో సహకార సంఘాలు 372 వరకు పెరిగాయి. తరువాత 2016 ఖరీఫ్‌లో తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ యొక్క బోర్డు మీటింగు జరుగుతున్నప్పుడు అక్కడికి వెళ్లి సహకార శాఖ బాధ్యత తీసుకున్న తరువాత డిసిసిబి ఛైర్మన్‌ను కోరగా బీసీఓలను, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ వారందరినీ పిలిపించి వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులే కాకుండా సహకార సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సొసైటీకి ఇరవై గ్రామాలు ఉంటే ఆ ఇరవై గ్రామాలలో పది గ్రామాలు పెద్దవి ఉంటే, ఆ పది గ్రామాలకు అగ్రికల్చర్ అధికారులు వెళ్లి పరిమిట్ రాసి సరుకును కూడా అక్కడే దింపి సరఫరా చేయమని చెప్పాము. ఖరీఫ్‌లో అన్ని విత్తనాలు కలుపుకొని 4,17,000 మెట్రిక్ టన్నుల క్వింటాళ్లు సరఫరా చేశారు. రబీలో కూడా 1,53,000 మెట్రిక్ టన్నుల దాదాపు సహకార సంఘాల ద్వారానే గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సరఫరా చేసే చర్య తీసుకుంటున్నాం.

630 సహకార సంఘాలతోపాటు మిగతా సహకార సంఘాలను కూడా ఎక్కడో కొన్ని చోట్ల 10, 15 సంఘాలు డిఫాల్ట్ అయ్యాయి. కొన్ని సహకార సంఘాల వారు ఎన్నికల సమయంలోనే తాళాలు తీస్తారు. నేను కూడా బ్యాంకు ఛైర్మన్‌గా చేశాను. అటువంటి వాటిని కూడా బలోపేతం చేసి వారు చెప్పిన ప్రకారం రైతాంగానికి ఏకగవాక్ష విధానాన్ని అనుసరించి సహకార సంఘాల ద్వారా ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు మొదలుగునవి ఇంకా సరఫరా చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా సభ్యులకు తెలియపరుస్తున్నాం. మీ ప్రాంతాలలో రైతుకు అవసరం ఉండేది ఎడ్లకు కట్టే పగ్గాలు, ఎడ్లకు మెడలో వేసేటువంటి తలుగు. ఇలాంటి వాటిని కూడా అమ్మించే అవకాశం గతంలో చేశాము. రైతు సహకార సంఘానికి వస్తే తన అప్పుతో పాటు స్వల్పకాలిక ఋణాలు, మధ్యకాలిక ఋణాలు, దీర్ఘకాలిక ఋణాలతోపాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా బయట తీసుకోకుండా సహకార సంఘాల ద్వారానే తీసుకొనే విధంగా పటిష్టమైన చర్యలు చేపడతాము. వారు చెప్పిన సలహాల ప్రకారం గతంలో కంటె సహకార సంఘాల సంఖ్య పెరిగింది. ఆ విధంగా దానిని పటిష్టపరుస్తాము. ఖమ్మంలో జరిగినటువంటి నకిలీ మిరప విత్తనాల గురించి జరిగిన పొరపాటు చెప్పారు. సహకార సంఘాలను బలోపేతం చేయడానికి 373 సహకార సంఘాల దగ్గర నిధులు లేకపోతే మేము ఆప్కాబ్‌ను రిక్వెస్ట్ చేసి డిసిసిబిల ద్వారా రూ. 16,71,00,000/- క్యాష్ క్రెడిట్ ఇప్పించాము.

అదేవిధంగా 2016-17వ సంవత్సరానికి గానూ ఖరీఫ్‌లో 372 సహకార సంఘాలకు రూ.45,84,00,000/- క్యాష్ క్రెడిట్ ఇప్పించాము. వాటితో వ్యాపారం పెరిగింది. తమరు చెప్పినట్లుగా వ్యాపారం చేయకపోతే కేవలం స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలు ఇచ్చి, వాటి మీద వచ్చిన వడ్డీతోనే సహకార సంఘాలు నడుస్తాయా అంటే, నడవవు. ఎక్కడైతే ఎప్పుడైతే ఇలాంటి వ్యాపారం చేస్తారో వాటి మీద కమీషన్ వస్తుంది. వరి విత్తనం అమ్మితే సొసైటీకి నాలుగు శాతం కమీషన్ ఇస్తాము. బెంగాల్ గ్రామ్, గ్రౌండ్ నట్ అమ్మితే గత సంవత్సరం ఒక క్వింటాకి రూ.37/- ఉంటే ఇప్పుడు రూ.50/- ఇస్తున్నాం. కాబట్టి కమీషన్ ద్వారా వచ్చే ఆదాయంతోనే సహకార సంఘాలు పటిష్టవంతం అవుతాయి. లేకపోతే వడ్డీ వసూలు చేస్తే తక్కువ కమీషన్ వస్తుంది కానీ, దానివల్ల సహకార సంఘాలు బాగుపడవు.

నేను సహకార శాఖ మంత్రి అయిన తరువాత దీని గురించి అనేక జిల్లాల్లో వెళ్లి సమావేశం ఏర్పాటు చేశాము. సహకార సంఘ అధ్యక్షులను, జాయింటే సెక్రెటరీలను పిలిచాను. మీ సంఘాలు నడవాలంటే వ్యాపారం ఖచ్చితంగా చేయవలసిందని నిబంధనలు పెట్టాము. మిగిలిన సహకార సంఘాలను కూడా నూటికి నూరు శాతం బలోపేతం చేసి వారిని వ్యాపారం చేసే దిశగా ప్రోత్సహిస్తున్నాం.

గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు ఖమ్మంలో నకిలీ విత్తనాల గురించి అడిగారు. 2173 హెక్టార్లలో నకిలీ మిరుప విత్తనాలు ఇవ్వడం వలన రైతులు కొంత నష్టపోయారు. దానికి వెంటనే స్పందించి కలెక్టర్, జేఈడీతో మాట్లాడాను. వెంటనే చర్య తీసుకోవాలనడంతో, వారు వెంటనే చర్య తీసుకున్నారు. ఐదుగురి మీద పి.డి యాక్ట్ పెట్టారు. రాష్ట్రంలో ఇంతవరకు పిడియాక్ట్ నకిలీ విత్తనాల మీద పెట్టలేదు. ఐదు కంపెనీల ఎం.డి లపైన పి.డి యాక్ట్ పెట్టించాం. తరువాత నోటీస్ ఇచ్చి 118 లైసెన్సులు క్యాన్సిల్ చేశాము. మిగతా కొంతమందిని అరెస్ట్ చేశాము. నష్టపోయిన రైతాంగానికి కంపెనీల ద్వారా నష్టపరిహారం ఇప్పించినటువంటి దాఖలాలు తక్కువ. బలవంతంగా వారిని ఒప్పించి ఖమ్మం జిల్లాలోనే 1102 హెక్టార్లకు రూ.1,57,65,800/- నష్టపరిహారం ఒక పాకెట్‌కు రూ.600/- చొప్పున నష్టపరిహారం కంపెనీ చేత ఇప్పించాం. విత్తన చట్టం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. విత్తన చట్టం రాష్ట్రాల పరిధిలో రాదు. కాంగ్రెసు హయాములో కూడా ప్రయత్నం చేశాము. ఎక్కడ పాస్ కాలేదు. కాని జీ.ఓలు ఇచ్చారు. ఆ జీ.ఓలను కోర్టు కొట్టేసింది. కంపెనీలు కోర్టుకు పోవడం జీ.ఓలను కొట్టేయడం. కేంద్రాన్ని కూడా 2004వ సంవత్సరంలో చట్టాన్ని చేయమని పంపిస్తే అది రాజ్యసభలో పెండింగ్‌లో ఉంది. అయినప్పటికీ ప్రయత్నం చేస్తున్నాం. బిటి కాటన్‌పైన చట్టం చేశామో, ఇప్పుడు దీనిపైన సమగ్రమైన ఒక చట్టం తీసుకొచ్చి కఠినమైన చర్యలు తీసుకునే విధంగా రైతులకు అండగా ఉండే విధంగా చట్టాన్ని పొందుపరచాలని ప్రయత్నం చేస్తున్నాం. డ్రాఫ్టు తయారు చేసి న్యాయశాఖకు పంపించాము. న్యాయశాఖ నుండి వచ్చినతరువాత నకిలీ విత్తనాలు అమ్మేటువంటి వ్యాపారులపైన చట్టంలో ఉన్న ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : స్పెషల్ మెన్షన్

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : తెలంగాణలో పుట్టి, పెరిగి తెలంగాణలోనే ఉద్యోగం సంపాదించిన కొందరు ఉద్యోగులు, వారిలో ముఖ్యంగా నాలుగవ తరగతికి చెందిన ఉద్యోగులు ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి కేటాయించబడ్డారు. వారి బాధ ఏమిటంటే, వారు ఉద్యోగం అమరావతిలో చేయాల్సి ఉంది కాబట్టి, అక్కడ ఏర్పడే ఖర్చులు వారు భరించే స్థాయిలో లేరు. అందుకని, అటువంటి ఉద్యోగులను మన శాసనమండలిలో తీసుకునేటటువంటి అవకాశం ఉంటే పరిశీలించాల్సిందిగా గతంలో కూడా వారు తమకు విన్నవించడం జరిగింది. సంబంధిత శాఖ మంత్రి గారితో మాట్లాడి సత్వరమే సదరు విషయాన్ని పరిష్కరించేందుకు కృషి చేయవలసిందిగా కోరుతున్నాను.

### 2. సంతాప ప్రతిపాదనలు :

(1) తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అమ్మగా తమిళనాడు ప్రజల మన్నలను పొందిన జయలలిత జయరామన్ మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

1948వ సంవత్సరము ఫిబ్రవరి 14వ తేదీన జయరామ్, వేదవల్లి దంపతులకు జన్మించిన జయలలిత బాల్యంలోనే తండ్రిని కోల్పోయారు. బెంగళూరు, మద్రాసు పట్టణాలలో విద్యాభ్యాసం చేసినారు.

జయలలిత 1961 నుండి 1980 మధ్య కాలంలో తమిళ, తెలుగు, కన్నడ భాషలలో సుమారు 140 చిత్రాలలో నటించారు. నటిగా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు.

1982వ సంవత్సరంలో రాజకీయ రంగములో ప్రవేశించారు. 1984-1989 వరకు రాజ్యసభ సభ్యురాలుగా ఉన్నారు. వీరు 7 పర్యాయములు తమిళనాడు శాసనసభకు ఎన్నికైనారు. 4 పర్యాయములు ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2 పర్యాయములు ప్రతిపక్షనాయకురాలిగా ఉన్నారు.

జయలలిత ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథములో నడపడానికి ఎంతో కృషిచేశారు. వీరికి నటిగా, ముఖ్యమంత్రిగా హైదరాబాదు నగరంతో అనుబంధం ఉంది.

సెప్టెంబరు 22వ తేదీన అనారోగ్యంతో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో చేరిన జయలలిత డిసెంబరు 5వ తేదీన గుండెపోటుతో మరణించారు.

(2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ మాల్కుడ్ మాణిక్ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మాల్కుడ్ మాణిక్ రావు గారు 1931, సెప్టెంబర్ 5వ తేదీన కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా జిల్లా, మల్‌గండ్ గ్రామము నందు జన్మించారు.

వీరు 1964-1969 మరియు 2007-2009 సంవత్సరాల కాలంలో శాసన పరిషత్తు సభ్యులుగా మరియు నాలుగు పర్యాయాలు తాండూరు నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు, పలు శాఖలకు మంత్రిగా పనిచేశారు.

శ్రీ మాణిక్ రావు గారు 1969 నాటి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. వీరు 15 ఏళ్లకే తాండూరు నుండి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.

వీరు 2016వ సంవత్సరం, సెప్టెంబర్ 8వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరేందుకు గాను రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

టీ విరామం కొరకు సభను పదిహేను నిముషాలు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.35 a.m. for 15 minutes for tea break)

**12.00 ప.** (తేనీటి విరామం అనంతరం సభ 12.00 గంటలకు పునః ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

### III. లఘు చర్చ :

### టి.యస్ – ఐ.పాస్. మరియు వ్యాపార సులభ నిర్వహణపై లఘు చర్చ

మిస్టర్ ఛైర్మన్ : టియస్ ఐ-పాస్ మరియు సులభతర సరళీకృత వ్యాపారం మీద స్వల్ప వ్యవధి చర్చకు నోట్ ఇవ్వవలసిందిగా శాఖామాత్యులు శ్రీ కె. తారక రామారావు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, టియస్–ఐపాస్ మరియు సులభతర సరళీకృత వ్యాపారం మీద షార్ట్ డిస్కషన్‌కు అనుమతించినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పారిశ్రామిక వేత్తలకు అవసరమైన అనుమతులను ఏకగవాక్షపద్ధతిలో సమకూర్చుటకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రపారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదం మరియు స్వీయ ధృవీకరణ వ్యవస్థ పేరిట టియస్–ఐపాస్ చట్టాన్ని తీసుకు వచ్చింది.

పెట్టుబడిదారులకు అవసరమైన పారిశ్రామిక అనుమతులను పొందే చట్టబద్ధమైన హక్కును కల్పించిన రాష్ట్రం దేశంలోనే కాదు బహుశా ప్రపంచంలోనే తెలంగాణ ఒక్కటే. టియస్–ఐపాస్ అనేది ఒక సంపూర్ణమైన interactive online వ్యవస్థ. మెగా ప్రాజెక్టులకు అనగా రూ.200 కోట్లు ఆ పైన పెట్టుబడి లేదా వెయ్యి మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గరిష్టంగా 15 రోజులలో, ఇతర పరిశ్రమలకు గరిష్టంగా 30 రోజులలో అనుమతులు ఇవ్వబడతాయి. నిర్ణీత సమయంలో అనుమతులు ఇవ్వని యెడల అందుకు బాధ్యులైన అధికారులకు రోజుకు రూ.1,000/- చొప్పున జరిమానా విధించబడుతుంది. నిర్ణీత సమయంలో లభించని అనుమతులను deemed గా పరిగణించి అనుమతులు ఇవ్వబడతాయి.

ఈ ఆన్‌లైన్ విధానంలో ఏ ఒక్క అధికారిని కలిసే అవసరం లేని కారణంగా ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుంది. సులభతర వ్యాపార పద్ధతుల్లో టియస్–ఐపాస్ ఒక విప్లవాత్మకమైన అడుగు. అనుమతుల కొరకు సమర్పించవలసిన పత్రాలను 110 నుంచి 10 కి తగ్గించడం జరిగింది. లేబర్, ఫ్యాక్టరీస్, బాయిలర్స్, కాలుష్య నియంత్రణ మండలి మరియు పరిశ్రమల శాఖ అనుమతులను స్వీయ ధృవీకరణ విధానం ద్వారా ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధానం వలన అనుమతులలో నిర్ణీత సమయాన్ని తగ్గించమే కాకుండా స్వయం పూచికత్తు (self guarantee) ద్వారా పరిశ్రమల పైన బాధ్యతను పెంచడం జరిగింది.

ఇప్పటి వరకు రూ.49,463 కోట్లు టియస్ జెన్‌కో పెట్టుబడితో కలిపి మొత్తంగా 2,929 పరిశ్రమలకు అనుమతులు ఇవ్వబడ్డాయి. దీని ద్వారా ప్రత్యక్షంగా 1,95,390 మందికి ఉద్యోగాలు, పరోక్షంగా మరొక మూడు లక్షల మందికి, మొత్తంగా ఐదు లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి. ఈ మొత్తం 2,929 పరిశ్రమలకు గాను 1,138 యూనిట్లు వాణిజ్యపరంగా తమ ఉత్పత్తిని ప్రారంభించాయి. మరొక 405 యూనిట్ల నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయి. మొత్తంగా1,543 యూనిట్లు పూర్తి స్థాయిలో పనిచేయబోతున్నాయి.

అదేవిధంగా సులభతర సరళీకృత వ్యాపార విధానం సుహృద్భావ వ్యాపార వాతావరణం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్థాగతమైన సంస్కరణలు చేపట్టింది. ఉదాహరణకు ఇదివరకు ఆరు వివిధ కార్మిక చట్టాల క్రింద ఒక పరిశ్రమకు ఐదేళ్ల కాలంలో ముప్పై సార్లు తనిఖీ నిర్వహించవలసి వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంయుక్త తనిఖీ విధానం ద్వారా ఒక పరిశ్రమకు ఐదేళ్ల కాలంలో ఒకేసారి మాత్రమే తనిఖీ నిర్వహించబడుతుంది. కార్మిక శాఖలో 57 రిజిస్టర్లలో పొందుపరచవలసిన సమాచారాన్ని రెండు రిజిస్టర్‌లకు ఏకీకృతం చేశారు. మరియు 14 రిటర్న్‌లలో సమర్పించవలసిన సమాచారాన్ని ఒకే ఒక రిటర్న్‌లో సమర్పించే విధంగా ఏకీకృతం చేయడం జరిగింది. ఇంకా హెచ్‌యండిఏ, జిహెచ్‌యంసిలలో ప్రవేశపెట్టిన Development Permission Management System (DPMS) ద్వారా ఇదివరకు కొన్ని నెలలు పట్టే భవన నిర్మాణ అనుమతులను ఇప్పుడు కేవలం పద్నాలుగు రోజులలోనే ఇవ్వడం జరుగుతోంది.

అలాగే కాలుష్య నియంత్రణ మండలి జారీ చేయు లైసెన్స్ కాల పరిమితిని సంవత్సరానికి ఒకసారి నుంచి ఐదు సంవత్సరాలకు పెంచడం జరిగింది. ఫ్యాక్టరీ లైసెన్స్ కాల పరిమితిని ఒక సంవత్సరం నుంచి పది సంవత్సరాలకు పెంచడం జరిగింది. ఈ సంస్కరణల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు, అలాగే కొత్తగా వచ్చే పరిశ్రమలకు అన్ని దశలలో కూడా స్నేహపూర్వకమైన వాతావరణాన్ని కల్పిస్తోంది. కేంద్ర పరిశ్రమల శాఖ డిఐపిపి రాష్ట్రములు, సులభతర వ్యాపార సంస్కరణలు అమలు పరిచే విధానాన్ని మూల్యాంకనం చేయడం కోసం 340 సూత్రాల ఆధారంగా ఒక వ్యాపార సంస్కరణ ప్రణాళికను చేపట్టింది. ఈ ప్రణాళిక చర్యలలో భాగంగా వ్యవస్థలలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడం మరియు అవినీతి రహితమైన పరిపాలన కోసం రాష్ట్ర ప్రభుత్వం 22 శాఖలలో 113 ఆన్‌లైన్ సేవలను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రయత్నాల ఫలితంగా సరికొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ 98.78 శాతం మార్కులతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఇది తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ విషయమని, గౌరవ సభ్యులకు తెలుపుతున్నాను.

సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలపై ప్రత్యేకమైన దృష్టిని సారిస్తూ, వ్యవస్థాగతమైన పరిశ్రమల క్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఆన్‌లైన్ ప్రక్రియలో ప్రోత్సాహకాలు పొందే వ్యవస్థను రూపొందించడం ద్వారా నాణ్యమైన సేవలను అందిస్తూ తన సంస్కరణల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్నది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, టియస్-ఐపాస్ గురించి గౌరవ మంత్రివర్యులు ఇచ్చినటువంటి ప్రకటన గురించి, అలాగే దీనిమీద స్వల్ప వ్యవధి చర్చ గురించి మాట్లాడానికి అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు చెబుతున్నాను. మొట్టమొదట తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో, శ్రీమతి సోనియాగాంధీ గారి ద్వారా వచ్చిన ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ మంచి జరిగినా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తాము. Global investors మీదవారు ఆలోచన చేసే క్రమంలో EoDB (Ease of Doing Business) వలన తెలంగాణకు వచ్చిన ర్యాంకుకి మేము మనస్ఫూర్తిగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాము.

రాబోయే రోజులలో ఈ బిజినెస్ కమిట్‌మెంటు మీద అధికారులు గానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలు గానీ సఫలీకృతం కావాలని, మన నీళ్లు, నిధులు, ఉద్యోగాలు, భూములు, మన వ్యవస్థ, మన స్వయం పరిపాలనలో వచ్చినటువంటి ఈ తెలంగాణ రాష్ట్రంలో తప్పనిసరిగా తెలంగాణ బిడ్డలకు దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. అలాగే, రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో కూడా చక్కటి అభివృద్ధి జరగాలని, జరుగుతుందని ఆశిస్తున్నాను. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 340 సూత్రాలలో Business Reforms Action Planలో భాగంగా implementation period జూలై 1వ తేదీ 2015 నుండి జూన్ 30వ తేదీ 2016 మధ్య జరిగిన నేపథ్యంలో వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సులభతర సరళీకృత వ్యాపారంలో గుజరాత్ మూడవ స్థానంలో ఉందని గణాంకాలు చెబుతున్నాయి. దీని గురించి రెండు విషయాలు మాట్లాడదలచుకున్నాను.

ఒకటి – సింగిల్ విండో అనుమతులు. వ్యాపారం చేయాలనే ఆసక్తితో వచ్చే వాళ్లు, తెలంగాణలో ఈ బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేసినటువంటి నేపథ్యంలో, గ్రౌండ్ అయినప్పటికి కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా మీ ద్వారా, గౌరవ మంత్రి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, మీరు ఇచ్చినటువంటి ప్రణాళికలో ఎక్కడైనా లోపాలు కనిపించినట్లయితే అందులో ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎన్ని గ్రౌండ్ కావాలి, ఎన్ని ప్రాథమిక దశలో ఉన్నాయి అనేది డిటెయిల్డ్‌గా స్టడీ చేస్తే బాగుండేది.

రెండు – ఎగ్జిస్టింగ్ ఇండస్ట్రీస్ గురించి గౌరవ మంత్రి గారికి మనవి చేసేది ఏమంటే, ఎలాగైతే మీరు టియస్-ఐపాస్‌లో మెకానిజం అవైల్ చేశారో, ఆ పద్ధతిలో ఎగ్జిస్టింగ్ ఇండస్ట్రీస్‌ను కూడా మూడు రకాలుగా చూడవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో ఆ యూనిట్ ఎందుకు ఆగిపోయింది, ల్యాండ్ అలకేషన్ జరిగి గత ప్రభుత్వంలో ఉన్నా, దానికి సపోర్ట్ చేస్తే ముందుకు వెళుతుందనేది కేటగిరి – ఎ అంశం.

ముఖ్యంగా యాభై శాతం పరిశ్రమలు ప్రారంభ దశలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటు న్నప్పుడు, వాటికి కొంత సహాయం చేయడం అనేది కేటగిరి – బి అంశం. ఈ రకంగా సమగ్ర సర్వే చేసి అన్ని పరిశ్రమల మీద యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తయారు చేసి, ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇప్పుడున్న ఆధునిక టెక్నాలజీని అమలు చేసుకుంటూ పోతే మంచి ఫలితాలు వస్తాయి. అలాంటిది ఏదైనా అవకాశముంటే మనకు కొంత ఆర్థిక లాభం ఉంటుంది. పారిశ్రామిక వేత్తలను కాపాడగలిగిన వారమవుతాము.

మూడు – పూర్తిగా ఇబ్బంది ఉండి, వాళ్లనుండి allocation తీసుకొని అంతకుముందు ఉన్న ఎపిఐఐసి ఉమ్మడి రాష్ట్రంలో Industrial Infrastructure Corporation ద్వారా అలకేషన్ అయిన భూములు ఎన్ని నిరుపయోగంగా ఉన్నాయి, వారు వాటిని

ఎటువంటి ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారు అనే అంశాలను పరిశీలించవలసి ఉంది. ఎందుకుంటే మా ఖమ్మం జిల్లాలో అలాంటి పరిస్థితులు కొన్ని ఉన్నాయి. వాటి మీద అవగాహనతో తప్పనిసరిగా యాక్షన్ తీసుకొని, వేరే విధంగా పరిశ్రమల అలకేషన్ కొరకు ఇస్తే, వచ్చే వాటికి బాగుంటుంది, మీ భూమికి ఎలాంటి ఇబ్బంది ఉండదు, కొత్త రాష్ట్రంలోని 31 జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధికి మీరు తోడ్పడిన వారవుతారని, ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

అదేవిధంగా తెలంగాణ గ్లోబల్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించి మీరు పది లక్షలు టార్గెట్ పెట్టుకొని వాస్తవ కోణంలో ఆలోచించవలసిందిగా కోరుకుంటూ, తెలంగాణ destination global summit లాగా తొందరగా ప్రవేశపెట్టి, అందరికి గ్లోబల్ వైజ్‌గా చేసినట్లయితే బాగుంటుంది. వచ్చినంత వరకు పరిశ్రమలు గ్రౌండ్ అయినవి ఎన్ని, కావాల్సినవి ఎన్ని, కాబోయేవి ఎన్ని, ఎక్కడైన ఇబ్బందులున్నాయా అని అడుగుతున్నాను. మీరు సులభమైన మెకానిజం సింగిల్ విండో చేసినా, ఎవరి దగ్గరకు పోకపోయినా still there are many reports coming. ఎందుకంటే మొత్తం 888 టియస్ ఐ-పాస్ కంపెనీలలో కొన్ని సిద్ధంగాను, మరికొన్ని ప్రారంభ దశలోను ఇలా కొన్ని ఇబ్బందులలో ఉన్నాయి.

పారిశ్రామిక వేత్తలు చెప్పేది ఏమిటి? వారికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయి? అలాగే ఒక వెయ్యి దరఖాస్తులు తిరస్కరించారు, అలా ఎందుకు జరిగింది, ఏ రకంగా మౌలిక సదుపాయాలు లేనప్పటికీ ఎందుకు తిరస్కరిస్తున్నారు? అనర్హుల కోసం కాదిది. అర్హుల కోసమనే మెకానిజంలో చేయాల్సిన అవసరముంది. Industry, I.T. Industry, Farming and Pharmacy ఈ మూడు అంశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశముంది. గౌరవ మంత్రిగారు ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయంలో రూ.75,000/- కోట్ల పైన మనకు ఐటి ఎగుమతులున్నాయని చెప్పారు. ఇది మన అందరికి గర్వ కారణం. ఇవ్వాళ అమెరికా దేశంలో చాలా చోట్ల మన ఐటి సోదరులే ఉన్నారు. మన హైదరాబాద్‌కి ఈరోజు పెద్ద పెద్ద గూగుల్ సంస్థలు వస్తున్నాయి. ఆ రకంగా రావడం అందరికి సంతోషం. మేము ఆహ్వానిస్తున్నాం. కానీ తెలంగాణ బిడ్డలకి ముఖ్యంగా యస్సీ, యస్టీ, బిసి, ఈబిసిలలో ఎవరైనా నైపుణ్యత ఉన్న వారిని చూసి, వచ్చే పరిశ్రమలలో వారికి ఉద్యోగాలు కల్పించినట్లయితే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రి వర్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే 10,939 ఎకరాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఫార్మా సిటీని అనౌన్స్ చేశారు. కానీ 6,099.9 ఎకరాలు అటవీ భూముల క్రింద వస్తాయి. అయితే ఇది ఎంతవరకు వచ్చింది, ఎలాంటి అనుమతులు వస్తున్నాయి, ఎప్పటిలోగ పూర్తవుతుంది. ఫార్మా సిటి ఇండస్ట్రీలో ఏ రకమైన అనుమతులు ఉన్నాయి. టియస్-ఐపాస్ విధానం ద్వారా మీరు బ్రహ్మాండమైన విజన్‌తో వెళుతున్నారు. కానీ కొన్నిచోట్ల ఇటువంటి అడ్డంకులు కూడా వస్తున్నాయి. ప్రపంచంలోనే ఫార్మాసి ఇండస్ట్రీ రంగంలో మన వాళ్లు ముందంజలో ఉన్నారు.

వరంగల్ నుంచి హైదరాబాద్ మధ్య ఉన్న పరిశ్రమలకు కారిడార్‌ను ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేశారు. ఆ కారిడార్ ఇష్యూ ఎంత వరకు వచ్చింది, దాంట్లో ఉన్న సౌకర్యాలు ఏమిటి, అది చాలా పెద్ద కార్యక్రమం. ఎలాగైతే కేంద్ర ప్రభుత్వం, యుపిఏ ప్రభుత్వం ITIR తీసుకు వచ్చిందో, దాని విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రయారిటీ క్రింద పెట్టలేదని గౌరవ మంత్రిగారు ఇంతకు ముందు చెప్పడం జరిగింది. అనేక రకాలుగా మంచి జరగాలని కోరుకునే పార్టీగా మా తరపున మేము తప్పని సరిగా మా సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ, మీరు ఇచ్చిన సమయానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : అధ్యక్షా, మొట్టమొదట మీరు నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వంలో ఉన్నటువంటి కొంత మంది మంత్రులు గానీ, నాయకులు గానీ తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారంలో ఉండిపోతుందని, విచ్ఛినకర శక్తులు ప్రబలి పోతాయని, ఉన్న పరిశ్రమలు తరలిపోతాయని, కొత్త పరిశ్రమలు రావని, ఇటువంటి అనేక విషయాలను ప్రజలకు చెప్పి, వారి మనసులో భయాన్ని రేకెత్తించారు. అనుమానాలు కల్పించారు.

ఆనాడు పారిశ్రామిక వేత్తలు వచ్చి ఇందిరాపార్కు దగ్గర మాకు విద్యుత్ ఇవ్వమని ధర్నాలు చేసినటువంటి సందర్భాలున్నాయి. అలాంటి పరిస్థితి రాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పరిశ్రమ తరలి పోకుండా, వారికి విశ్వాసాన్ని, నమ్మకాన్ని కలిగించి 2014 సంవత్సరంలో టియస్-ఐపాస్ అనే ఒక కొత్త విధానాన్ని తీసుకురావడం జరిగింది. ఈ విధానం ద్వారా కొత్త పరిశ్రమలకు అవసరమైన అనుమతులను చట్టబద్ధంగా కల్పించే హక్కును ఈ దేశమే కాదు ప్రపంచంలోనే ఏ రాష్ట్రమైన కల్పించిందా అంటే మొట్టమొదటి రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

12.20 ప. పరిశ్రమల స్థాపనకు ఎన్ని సంవత్సరాలు పడుతుందో తెలియని పరిస్థితి నుండి పెట్టుబడిదారులలో ఒక

నమ్మకాన్ని, విశ్వాసాన్ని టియస్ ఐ -పాస్ ద్వారా కల్పించడం జరిగింది. దేశంలో ఉన్న ప్రముఖులు రతన్‌టాటా, ఐటిడిసి ఛైర్మన్ లాంటి ఎందరో ఈ విధానాన్ని మెచ్చుకున్నారు. పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు టియస్ ఐ -పాస్‌ను అభినందించారు. కొంతమంది జరుగుతున్న మంచికి మద్దతు తెలుపుతున్నారు. కొంతమంది మనసులో ప్రశంసించుకుంటూ బయటికి మాత్రం విమర్శించేవారు ఉన్నారు.

నేను వాస్తవాలు మాత్రమే చెపుతున్నాను. గతంలో రాష్ట్రంలో ఏవిధమైన పరిస్థితులు ఉన్నాయి, వాటిని ఏవిధంగా మార్చుకుంటుపోయామో చెబుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: మా సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు టియస్ ఐ-పాస్‌ను అభినందించారు. కానీ మీరు పాజిటివ్‌గా తీసుకొని రెండున్నర ఏళ్ల నుండి మీరు సాధించలేదు అంటున్నారు. ఒకప్పుడు మీరు కూడా కాంగ్రెస్‌లోనే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 30 నెలలలో ఒక్క మెగా వాట్ కరెంట్ కూడా తయారు కాలేదు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే ఉత్పత్తి అయినది. ఎందుకు అలాంటి మాటలు చెపుతున్నారు.

(అంతరాయం)

శ్రీ జి. జగదీశ్‌రెడ్డి: అధ్యక్షా, కరెంట్ మీద చర్చ నిన్న జరిగింది. దానిమీద LOP గారు కూడా మాట్లాడటం జరిగింది. నేను ఆరోజే చెప్పినా ఈప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నది. ఒక్క మెగావాటు కూడా ఉత్పత్తి చేయకుండా, ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్తు అందించే అవకాశం ఉండి మీరు చేయలేకపోయారు అంటే అది మీ చాతకాని తనమా, మీ అసహాయత, మీకు తెలంగాణ ప్రజల పట్ల ప్రేమ లేకపోవడమా?

ఒక్క మెగావాటు కూడా ఉత్పత్తి చేయకుండా విద్యుత్ వెలుగుల ఎలా వచ్చాయి? రైతులకు 9 గంటలపాటు కరెంటు సప్లై ఏ విధంగా చేస్తున్నాము? పారిశ్రామికవేత్తలు ధర్నాలు చేసే స్థితి నుండి పొగిడే స్థితికి వచ్చారు, దేశంలో ఉన్న ప్రముఖులు అందరూ ప్రశంసిస్తున్నారు. మేము ఆ విధంగా ప్రశంసించమని అడగలేదే. ప్రజలకు విశ్వాసం ఉంది కాబట్టి పరిశ్రములు వస్తున్నాయని మా గౌరవసభ్యుడు చెప్పాడు. మీకు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే మీరు చేసేవారు కానీ అలా చెయ్యలేదు. మీరు మంచి చేసి ఉంటే మీరే అధికారంలో ఉండేవారు, మేము ఎందుకు ఉండేవాళ్లం.

(అంతరాయం)

శ్రీ టి. భానుప్రసాద రావు: టియస్ ఐ-పాస్ అనేది ఆన్‌లైన్ ద్వారా, అవినీతికి తావులేకుండా, ఆలస్యం జరగకుండా పరిశ్రమకు అనుమతినిచ్చే విధానం. గతంలో అనుమతి కొరకు 110 పత్రాలను సమర్పించే పరిస్థితి నుండి 10 పత్రాలను మాత్రమే సమర్పించే విధంగా మార్పు చేయడం జరిగింది. లేబర్, ఫ్యాక్టరీస్, బాయిలర్, ఈసిబి (కాలుష్యం) మొదలగు వాటివిషయంలో సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని రూపొందించడం జరిగింది. వాళ్ల మీద బాధ్యత పెడుతూ, వారినే బాధ్యులను చేస్తూ రూపొందించడం జరిగింది. ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు రూ.49,463 కోట్ల పెట్టుబడితో 2,929 పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం జరిగింది. 2,929 పరిశ్రమలలో దాదాపు 1,95,390 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. ఇవేకాకుండా మరొక 3 లక్షల మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించే అవకాశాలు ఉన్నాయి.

2,929 పరిశ్రమలకు గాను 1,138 పరిశ్రములు ఉత్పత్తిని ప్రారంభించాయి. ఇవికాకుండా మరొక 405 పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. అనేక దేశాల రాష్ట్రాలలో, పరిశ్రమల శాఖ మంత్రిగారు పర్యటించి విదేశీయులను పరిశ్రమల స్థాపనకు తెలంగాణకు ఆహ్వానించారు. గూగుల్ లాంటి సంస్థలు కూడా హైదరాబాద్‌ను సందర్శించడం జరిగింది. అదే విధంగా హెచ్‌యండిఏ, డిపియంస్, జిహెచ్‌యంసీ అనుమతులను చాలా త్వరగా 14 రోజులలోనే ఇస్తున్నటువంటి విధానం పరిశ్రమలకు అనువైన సమయం.

వీటితోపాటు కొన్ని రంగాలలో గత ప్రభుత్వాలు మరియు మన తెలంగాణ ప్రభుత్వం కూడా ఆటోమొబైల్ రంగంలో దృష్టిపెట్టలేదు. ఆ రంగం వైపు దృష్టిపెట్టవలసిన అవసరం ఉంది. తమిళనాడు రాష్ట్రంలో పెద్దపెద్ద పరిశ్రమలతోపాటు, చిన్న చిన్న కాటేజ్ పరిశ్రమలు కూడా క్లస్టర్స్‌గా ఏర్పడి, మొత్తం దేశంలో ఉన్న వ్యాపారాల్ని శాసించే స్థాయికి ఎదిగింది. తిరుపూరులో అండర్ గార్మెంట్స్ ఫ్యాక్టరీ, శివకాశీలో దీపావళి మందుల పరిశ్రములు, అగ్గిపెట్టెలు, అగర్‌బత్తీల పరిశ్రములు వాటిని కూడా కాటేజ్ పరిశ్రమలలో చేరేటట్టు చూడాలి. నేడు చిన్న పరిశ్రమ పెట్టిన వ్యక్తి 30 సంవత్సరాలు వచ్చిన తరువాత పెద్ద పరిశ్రమను స్థాపించే అవకాశం ఉంటుంది. కాబట్టి ఒక్కొక్క జిల్లాను ఒక్కొక్క క్లస్టర్‌గా ప్రకటించుకొని, ఆ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగులను, యువతను ఎంపిక చేసి, అవసరమైతే శిక్షణ తీసుకోవడానికి తమిళనాడుకు పంపించి ఆ రకంగా క్లస్టర్స్‌ను ఏర్పాటుచేసి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. కాటేజ్ పరిశ్రమలకు సంబంధించిన ఒక పాలసీని తీసుకొచ్చి, రానున్న రోజులలో దానిని కూడా ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తూ, ఆ వైపు కూడా అడుగులు వేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency) Thank you, Chairman Sir for giving me the opportunity to speak on Short Discussion on "TS-iPASS and East of Doing Business". Sir, this Act was passed in November, 2014, broadly with a very good intention to bring a lot of investment in terms of Industries and other businesses to the State of Telangana, rather the youngest State of India. The motive behind bringing TS-iPASS was to ease down the issues related to various permissions, to make the things easier for the people who want to invest the money in our State. It was a very welcome move and our Party had also appreciated and supported this Bill.

Subsequently, under TS-iPASS, we were told by the Hon'ble Minister in his statement that around 2929 Industries have been accorded approvals involving an investment of Rs.49,463 Crores, corresponding to estimated 1,95,390 direct employment and another 3 lakhs indirect employment, thus a total of about 5 lakhs employment potential has been created. It is also said in the note that 1138 industries have actually commenced the commercial production. This note I have read from the information given to us.

Sir, our Hon'ble Floor Leader in the Assembly had actually sought for some information under the provisions of Right to Information Act as to how many National Companies, how many Multi National Companies have been established throughout the State under TS-iPASS during the two financial years viz., 2014-15 and 2015-16. Apart from this, the information pertaining to achievement and growth of Telangana in the last two years, how many jobs have been created in the last two years was also sought. We have got this information during the end of July 2016 and as per the information we received, it says that 455 Companies were given permission under TS-iPASS with an investment of Rs.42,718 Crores. May be the investment of another 7,000 Crores might have come during the last two months. Apart from this, as far as employment goes, 1,15,227 persons were employed in 455 Companies. So, I would like to have clarification on this when our Hon'ble Minister gives reply to the debate.

Apart from this, the intention to bring TS-iPASS, like I said, was a very good move.

12.40 మ.

Somehow, the financial conditions, not just here over, look at those conditions because we have been adversely affected. All these things need to be taken care of. But, specifically, now that we are in a state of financial crisis, what is the post 8th November situation, because, I think, on 24th November, 2016, the Chief Secretary to the State Government had come up with a statement that approximately, Rs. 3,000 crores loss was estimated to the State exchequer and it had come in all the news papers. After having reviewed the post demonetisation scenario by the Hon'ble Chief Minister particularly with respect to the income being generated from excise, commercial taxes, stamps and registration, it was said that at least Rs. 23.00 crores used to come to the state exchequer through Stamps and Registration and now that has considerably gone down. It is a matter of grave concerned to all of us. Further, in order to take stock of the ground realities and the assessment of the financial loss to the State Government, the Two - Member Central Team from HRD Ministry, Government of India had come to the State and visited some districts and interacted with the general public in connection with the post-demonetisation consequences and results and reactions from various walks of life in the society. Therefore, when all that exercise was done, what was the total loss that has been caused so far to the State Government and in this regard, I request the State Government to give us a detailed picture.

Apart from major investments and bigger companies, TS Genco too had made huge investments in the field of power particularly in solar, thermal power projects, as such what is the fate of these investments and the companies and whether these projects will be able to sustain this financial crisis and at the same time, we have projects which are supposed to come and make their investments, Obviously, under the present financial situation, their job would be a more difficult one at no fault of theirs. Our main concern is about I.T. Industry in the State of Telangana particularly the multi-national companies which have started coming and establishing their plants and which are already in

existence within the limits of the GHMC. Infrastructural facilities need to be developed so as to attract more foreign companies to our State. Metro Rail Project is going in the City of Hyderabad and directly or indirectly, this project may be affected due to demonetisation. Further, the Government of Telangana has come up with a new industrial policy called TS-iPASS for which the Hon'ble Minister for I.T is working hard by going through the various foreign countries to attract investments from multi-national foreign companies. Therefore, I would like to request the Hon'ble Minister kindly to respond to all these points particularly about the fate of all these IT industries, foreign and multi-national companies in the wake of implementation of demonetisation by the Government of India.

At the end, for having given me this opportunity, I am deeply thankful to the Hon'ble Chairman.

శ్రీ ఎన్. రామచంద్ర రావు: అధ్యక్షా, టిఎస్ ఐపాస్ అనే అంశంపై జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మొదటగా నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ టి ఎస్ ఐపాస్ బిల్లును సపోర్ట్ చేస్తూ, మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. ఈ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ నూతన పారిశ్రామిక విధానం విజయవంతం కావాలని కోరుకుంటున్నాను. ప్రపంచ బ్యాంకు 2014-15 సంవత్సరంలో చేసిన సర్వేలో మొత్తం 1580 దేశాలలో, మన దేశం 1490 వ స్థానంలో ఉండేది. ఈ సంవత్సరం జరిపిన సర్వేలో మన దేశం 4వ స్థానానికి చేరుకోవడం చాలా గర్వకారణంగా భావించవలసిన అంశం. అదే విధంగా మొత్తం భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిచినందుకు ఈ ప్రభుత్వాన్ని నేను మరొకసారి అభినందిస్తున్నాను.

ఏ రాష్ట్ర ప్రగతి అయినా సరే, ఆ రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలపైనే ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. ఇండస్ట్రియల్ ప్రాస్పరిటీ పైనే స్టేట్ ప్రాస్పరిటీ ఆధారపడి ఉంటుంది. హైదరాబాద్ సిటీకి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ డ్రై లాండ్స్ కాబట్టి, ఇక్కడ ఎక్కువగా పరిశ్రమలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

(డెప్యూటి ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

నేడు తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ఎక్కువగా జరుగుతున్నదంటే అందుకు కారణం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, విద్యుత్తు సమస్యను అధిగమించడం. కేంద్ర ప్రభుత్వం కూడా స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా అనే పేర్లతో పరిశ్రమలకు ఎన్నో ప్రోత్సాహకాలు కల్పిస్తున్నది. ఈ పథకాల ద్వారా మన రాష్ట్రంలో కూడా కొత్తగా పరిశ్రమలు రావడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. దళితులు మరియు మహిళల కొరకు ప్రత్యేకంగా ఒక పారిశ్రామిక విధానం తీసుకువచ్చారు. వాటిని ఉపయోగించుకుని, కేంద్ర సహకారం పొందుతూ, రాష్ట్రంలో ఉన్న పేద దళితులకు మంచి అవకాశాలు కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ పథకాలన్నీ కూడా ఒకసారి సమీక్షించి చూసుకోవలసిన అవసరం ఉంది.

ఇంతకుముందు శ్రీ భానుప్రసాదరావు గారు చెప్పినట్లు తమిళనాడు రాష్ట్రం మాన్యుఫాక్చరింగ్ స్టేట్‌గా గుర్తింపు పొందింది. ఆ కారణంగా వారు జిఎస్‌టి బిల్లుకు ఆమోదం తెలుపలేకపోతున్నారు., ఎందుకంటే ఆ బిల్లు వలన వారికి కొంత నష్టం ఉంటుంది కాబట్టి. అలాగే గుజరాత్ రాష్ట్రం. ఈ రెండు రాష్ట్రాలు జిఎస్‌టి బిల్లును వ్యతిరేకించడం జరిగింది. మాన్యుఫాక్చరింగ్, కన్స్యూమర్ మరియు సర్వీస్ సెక్టార్‌లతో కూడి ఉంది మన తెలంగాణ. మాన్యు ఫాక్చరింగ్ స్టేట్‌లో యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. మన తెలంగాణ రాష్ట్రం కూడా తమిళనాడు, గుజరాత్ మాదిరిగా మాన్యుఫాక్చరింగ్ స్టేట్‌గా ఆ దిశలో అడుగు వేయాలని కోరుకుంటున్నాను. కేవలం రెండు, మూడు సెక్టార్స్‌ను కాకుండా, అన్ని రకాల పరిశ్రమలను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్‌ను ఎక్కువగా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఫార్మా విషయానికి వస్తే తెలంగాణ రాష్ట్రం ఇండియాలో మొదటి స్థానంలో ఉంది. బల్క్ డ్రగ్స్ విషయంలో మన రాష్ట్రం దేశంలోనే కాదు, ఆసియాలోనే నెం.1గా పేరుపొందింది. భారీ పరిశ్రమలను కూడా మరింత ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. మనకు యంగ్ అండ్ డైనమిక్ మినిస్టర్ ఉన్నారు. వారి ద్వారా ఇది సాధ్యపడుతుందని నేను ఆశిస్తున్నాను.

ఆటోమొబైల్ ఇండస్ట్రీని కూడా ఎక్కువగా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. గతంలో మన దగ్గర ఆల్విన్ స్కూటర్స్ కంపెనీ ఉండేది. నానో కార్ల తయారీ యూనిట్ గుజరాత్‌కి వెళ్లిపోయింది. అటువంటి పరిశ్రమలు మన రాష్ట్రంలో కూడా వస్తే బాగుంటుంది. మనం ప్రయత్నం చేసినట్లయితే మన రాష్ట్రంలో కూడా ఆటోమొబైల్ ఇండస్ట్రీ తో పాటు, ఇతర పరిశ్రమలు ఎక్కువ సంఖ్యలో వచ్చి, ప్రజలకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని నా అభిప్రాయం. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించడానికి సిద్ధంగా ఉంది. తెలంగాణలో కొత్తగా ఏర్పాటుచేయబడిన తెలంగాణ స్టేట్

ఫైనాన్స్ కార్పొరేషన్ ఏఏ సెక్టార్లకు ఎంతెంత ఋణాలు మంజూరు చేస్తున్నది, ఆ రకంగా లబ్ధి పొందిన పరిశ్రమలు ఏమిటి, వాటి ద్వారా ఎంతమందికి ఉద్యోగాలు లభించాయి అనేటటువంటి విషయాల గురించి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఇప్పటికే మనం సాఫ్ట్‌వేర్ రంగంలో ఎంతో ముందున్నాము. ఆ మాదిరిగానే ఇతర పరిశ్రమల విషయంలో కూడా మనం ముందుకుపోవాలి. రాబోయే రోజులలో టెంపరరీ సెట్‌బాక్స్‌ను అధిగమించాలనీ, హైదరాబాద్‌తో పాటు, మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ వంటి జిల్లాలలో కూడా పరిశ్రమలను ప్రోత్సహించాలి. గతంలో కూడా ఇండస్ట్రియల్ జోన్స్‌ను ప్రకటించారు. స్పెషల్ ఎకనామిక్ జోన్స్‌ను కూడా ప్రకటించారు. మొన్ననే కేంద్ర రక్షణశాఖ మంత్రిగారు ఇక్కడికి వచ్చి, ఆ ప్రాంతాలను విజిట్ చేయడం జరిగింది. ఈ రోజు మన రాష్ట్రంలో మొబైల్ ఫోన్సు తయారుచేయడం జరుగుతున్నది. Telangana is going ahead and I am proud of it. కాబట్టి ఈ దిశలో రాబోయే రోజుల్లో మరింత ముందుకు వెళతారని భావిస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల రవీందర్: (ఉపాధ్యాయ నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) అధ్యక్షా, ముందుగా ఈ టిఎస్ ఐపాస్ అనే లఘు చర్చలో మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకాలంలోనే ఆ నాటి ఉద్యమనాయకుడు మరియు నేటి మన ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్‌గారు అన్ని రంగాల అభివృద్ధి గురించి చాలా లోతుగా అధ్యయనం చేసిన సందర్భంలో ఈ పారిశ్రామిక విధానం కూడా ఎలా ఉండాలనే విషయంలో వారు ఒక పటిష్టమైన ప్రణాళికతో ముందడుగు వేయడం జరిగింది. దానిలో భాగంగానే తెలంగాణ రాష్ట్రం వస్తే రాష్ట్రం చీకటిలో మగ్గిపోతుంది, అసలు కరెంటే ఉండదు అంటూ చేసిన వ్యాఖ్యలకు ఈ నాడు సమాధానం చెప్పారు. అధికారంలోకి వచ్చీరాగానే, కేవలం ఆరు నెలల్లోపే ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేశారు. గృహావసరాలకే కాదు, ఇటు వ్యవసాయం, అటు పరిశ్రమలకు నాణ్యమైన కరెంటును అందించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది.

ఆ రోజుల్లో విద్యుత్ కొరత కారణంగా పరిశ్రమలకు తరచు ఇండస్ట్రియల్ హాలిడే ప్రకటించడం మనందరికీ తెలుసు. ఆ స్థితిలో ఉన్న ఇండస్ట్రియల్ సిస్టమ్‌ను నూటికి నూరుపాళ్లు సరిదిద్ది, ఒక నూతన పారిశ్రామిక విధానాన్ని టి ఎస్-ఐపాస్ ద్వారా తీసుకువచ్చినటువంటి ఘనత మన గౌరవ ముఖ్యమంత్రిగారికి, యువ మంత్రి శ్రీ కెటిఆర్‌గారికే దక్కింది అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

పరిశ్రమలకు సంబంధించి పారిశ్రామికవేత్తలు గతంలో నెలల తరబడి అధికారుల చుట్టూ తిరిగితే, అవినీతిమయమైన ఆ కాలంలో నెలల తరబడి పర్మిషన్ల కొరకే తిరిగేవారు. కాని నేడు మన ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు రూపొందించిన నూతన పారిశ్రామిక విధానంలో, ఏ ఆఫీసుకీ వెళ్లకుండా, ఏ అధికారినీ కలిసే అవసరం లేకుండా, ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుంటే చాలని చెప్పడమే కాకుండా, స్వయంగా ముఖ్యమంత్రిగారి కార్యాలయంలోనే ఒక పర్యవేక్షణ అధికారిని ఏర్పాటుచేసి, కేవలం పదిహేను రోజులలో వారికి అవసరమైన అన్ని రకాల అనుమతులు లభించేలా విధివిధానాలు రూపొందించిన ఘనత ఈ ప్రభుత్వానిది. భూమి, నీరు, విద్యుత్తు, రోడ్లు వంటి అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తూ, దాదాపు ఒక లక్షా అరవై ఐదువేల ఎకరాల భూమితో, ఒక ల్యాండ్ బ్యాంకును ఏర్పాటుచేసి, వారు కోరినచోట భూ వసతిని కల్పిస్తూ, ఒక సిస్టం తయారుచేశారు. 150 పారిశ్రామికవాడలతో, 28 సెజ్‌లతో మంచి వాతావరణంలో పరిశ్రమలను అభివృద్ధి చేసే కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగింది. ఎక్కడా అవినీతికి తావు లేకుండా, ఒక ఛేజింగ్ సెల్‌ద్వారా అత్యంత పారదర్శకంగా ఈ విధానం కొనసాగించబడుతున్నది.

ఇక్కడ ఉన్నటువంటి పరిశ్రమలలో 1138 పరిశ్రమలు ఇప్పటికే ఉత్పత్తులను ప్రారంభించాయి. కేవలం రెండున్నర సంవత్సరాల కాలంలోనే పరిశ్రమల స్థాపన, ఉత్పత్తి జరుగుతున్నదంటే అదే నిదర్శనం. మరొక 400 పరిశ్రమలు త్వరలోనే ఉత్పత్తులను అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తే ఇంత త్వరితగతిన మనం ఈ రకమైన అభివృద్ధిని సాధించాము అనేది అర్థమవుతుంది. సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ద్వారా అనుమతులు ఇచ్చే ఒక కొత్త విధానం ప్రవేశపెడుతూ, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించడం జరిగింది.

**1.00 మ.**

దాదాపు రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు డైరెక్టుగానూ, పరోక్షంగా మరో మూడు లక్షల మంది పరోక్షంగా మరో మూడు లక్షల మందికి ఉపాధి కల్పించే ఇలాంటి పద్ధతులను ఏర్పాటు చేసుకోవడం వల్ల టోటల్‌గా ఒక ఐదు లక్షల మంది నిరుద్యోగ యువకులకు అవకాశం కల్పించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ మంత్రిగారికే దక్కుతుందని ఈసందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పారిశ్రామిక విధానం గురించి ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా గారు చాలా క్లియర్‌గా చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు

చేసినటువంటి టియస్-ఐపాస్ సిస్టంను ఇంతవరకు నేను ఎక్కడా చూడలేదని అలాంటి ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త అభినందించి ప్రశంసించారంటే ఇంతకంటే నిదర్శనం అక్కర్లేదు. మన ముఖ్యమంత్రిగారి ఆలోచన విధానాన్ని, మన పారిశ్రామిక విధానాన్ని మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు కూడా స్వయంగా ప్రశంసించినటువంటి దాఖలాలను మనం చూస్తున్నాం. కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు అన్ని రంగాలకు అనువైన ప్రాంతమని దేశ, విదేశాలలో కూడా తెలంగాణ ప్రభుత్వం యొక్క పారిశ్రామిక విధానాన్ని తెలియజేసి ఎక్కువ మంది పారిశ్రామికవేత్తలను ఆకర్షించాలనే ఉద్దేశంతో గౌరవ మంత్రి కెటిఆర్ గారు స్వయంగా విదేశాలలో పర్యటించి అక్కడ ఉన్నటువంటి ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కాన్ఫరెన్సులను ఏర్పాటు చేసి.. మేము ఈవిధంగా మీరు కోరిన చోట భూమి ఇస్తున్నాం, వాటర్‌గ్రిడ్ ద్వారా వాటర్ ఇస్తున్నాం, అవసరమైన రహదార్లు ఏర్పాటు చేస్తున్నాం, అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పి విదేశాలలోని పెట్టుబడి వర్గాలను ఆకర్షించి, వారిని ఇక్కడికి తీసుకొచ్చి సమావేశాలు ఏర్పాటు చేస్తున్న సంగతి మనం చూస్తున్నాం. ఈవిధంగా కొత్త విధానాలతో ముఖ్యమంత్రిగారు చాలా లోతుగా ప్రతి చిన్న విషయాన్ని చాలా అద్భుతంగా ఆలోచించి చేస్తున్నారు. అటువంటి ఒక గొప్ప నాయకత్వం ఈ తెలంగాణ రాష్ట్రానికి ఉండడం అదృష్టంగా భావించాలి.

కేవలం హైదరాబాదులోనే పరిశ్రమలను అభివృద్ధి చేస్తే సరిపోదని, అన్ని జిల్లాలలో ముఖ్యంగా వరంగల్ లాంటి ప్రధాన పట్టణాలతోబాటు ఇతర జిల్లాలలో కూడా ఈ పారిశ్రామికవాడలను మనం అభివృద్ధి చేసినట్లయితే సమన్యాయం జరుగుతుందని, జిల్లాలలో, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుద్యోగులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించినట్లవుతుందని మన యువ మంత్రి కెటిఆర్ గారు రాత్రింబవళ్లు కృషిచేస్తున్నారు. ప్రతిపక్షనాయకులు షబ్బీర్ అలీ గారు, రామచంద్రరావు గారు, యంఐయం మిత్రులు మాట్లాడుతూ ఈ టియస్-ఐపాస్‌ని చాలా బాగా ప్రశంసించారు. యువ మంత్రి కెటిఆర్‌గారు చాలా బాగా పని చేస్తున్నారని చెప్పారు. ఈవిధంగా ప్రతిపక్షాల నుంచి ఇంత చక్కగా అభినందనలు అందుకున్న ప్రభుత్వాలను ఎక్కడా చూడలేదు. అలాంటి ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు పోతోంది. అన్నివైపుల నుంచి ప్రశంసలు అందుకుంటున్న యువ మంత్రి కెటిఆర్ గారికి, ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, టియస్-ఐపాస్ మీద చేపట్టిన స్వల్ప కాలిక చర్చలో పాల్గొనడానికి పర్మిషన్ ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన మంత్రిగారు సభలో వివరించిన ప్రకారంగా, మన ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, యంగ్ అండ్ డైనమిక్ మంత్రి కెటిఆర్ గారి నాయకత్వంలో ఈవిధానం పేపర్ మీద చాలా బాగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసం. ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఉద్యమం వల్ల, వెయ్యి మంది యువకుల ఆత్మ బలిదానాల వల్ల ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ ఫలితాలు ఎవరికి చెందాలి? తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువ పారిశ్రామికవేత్తలకి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకి ఆ ఫలితాలు దక్కాలి. ఇండస్ట్రీస్ ద్వారా ఆదాయం వస్తే ఆ ఆదాయాన్ని తెలంగాణ పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలకి ఖర్చు చేయాలి. ఆవిధమైన ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలి. ఇప్పటికి మూడేళ్లయింది. మంత్రిగారు చేస్తున్న ప్రయత్నాన్ని మేమెప్పుడూ అనుమానించలేదు. మేము ప్రతిపక్షంలో ఉన్నా మన రాష్ట్రం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అతనికి మావంతు తోడ్పాటుని అందిస్తున్నాం. కానీ ఇప్పటి వరకు ముచ్చర్లఫార్మాసిటీలో ఒక్క ఇండస్ట్రీ కూడా గ్రౌండ్ కాలేదు. మంత్రిగారూ, మేము చెప్పే మాటలను దయచేసి పాజిటివ్‌గా తీసుకోండి. మేము ప్రజల్లో ప్రతిరోజూ తిరుగుతున్నాం. మీరు కష్టపడుతున్నారు, కానీ ఇప్పటి వరకు మూడు సంవత్సరాలైంది, మాకు ఏమి జరిగింది, మాకు ఏమి ఒరిగింది, మాకేమి వచ్చిందనే భావనతో తెలంగాణ ప్రజానీకం ఉంది. నేటి వరకు ఒక్కటి కూడా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. గత మూడేళ్ల నుంచి ఎన్ని పరిశ్రమలకు అనుమతులిచ్చారు, ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయో ఒకసారి పరిశీలించండి. ఖాయిలా పడ్డ పరిశ్రమల విషయంలో మీరు ముందు శ్రద్ధ పెట్టి, వాటిని పునరుద్ధరించడానికి ఒకమంచి ప్యాకేజీని ప్రకటించి, అందులో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉపాధి చూపించి వారంతా రోడ్డున పడకుండా కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. ముందు వాటిని రివైవ్ చేసి వాటితోబాటుగా కొత్త పరిశ్రమలను తీసుకరండి.

అధ్యక్షా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కూడా ఇంకా సీమాంధ్ర పెట్టుబడిదారుల చేతుల్లోనే ఈ ప్రభుత్వం నడుస్తోందనే భావన తెలంగాణ ప్రజల్లో చాలా బలంగా ఉంది. ఈ ప్రభుత్వానికి చెందిన పెద్దలు ఎక్కడ అవకాశం ఉన్నా తెలంగాణ ప్రాంత యువ పారిశ్రామికవేత్తలకు అవకాశం ఇవ్వాలి కానీ మిషన్ భగీరథ కావచ్చు, పైపుల ఫ్యాక్టరీ కావచ్చు, ఎక్కడ పోయినా కూడా సీమాంధ్ర పెట్టుబడిదారులే కనబడుతున్నారు కానీ తెలంగాణాకి

చెందిన మనిషి కనబడడం లేదు. తెలంగాణాలో పరిశ్రమలకి వేల ఎకరాలు ఇస్తున్నాం. చౌటుప్పల్ మండలంలో దివీస్ ఇండస్ట్రీస్‌కి ఆరు వందల ఎకరాలుంది, నాలుగు వేల మంది పని చేస్తున్నారు. అందులో 40 మంది స్థానికులు కాగా మిగతా 3960 మంది మాత్రం స్థానికేతరులే ఉన్నారు. భారతదేశంలో ఎక్కడి నుంచైనా, ఎవరైనా వచ్చి తెలంగాణాలో పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చు, అదేమీ రాజ్యాంగ వ్యతిరేకం కాదు. రాజ్యాంగం కల్పించిన హక్కు అది. కానీ ఆ దివీస్ కంపెనీ విడుదల చేసే వ్యర్థాల మూలంగా స్థానికంగా ఉండే ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారు. గాలి, నీరు కలుషితం అవుతోంది, ఎక్కడ బోరు వేసినా కలర్ వాటర్ వస్తోంది.

డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి: (పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) ఆ ఫ్యాక్టరీకి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: ఏ పార్టీ అధికారంలో ఉందనే విషయం ప్రధానం కాదు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఉంది, తెలంగాణ నాయకులు అధికారంలో ఉన్నారు, చర్యలు తీసుకోండి. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సీమాంధ్ర నాయకులే ఉన్నత పదవుల్లో ఉన్నారు. వాళ్లు దీని మీద అంత ఇంట్రెస్ట్ చూపించి ఉండకపోవచ్చు. అధ్యక్షా, మనం ఉద్యోగాల కోసమే కొట్లాడడం జరిగింది. అటువంటప్పుడు మీరు టియస్–ఐపాస్ తీసుకొచ్చినపుడు – కేవలం స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలనే నిబంధన పెట్టారా? చౌటుప్పల్, యాదాద్రి, నల్గొండ ప్రాంతాలలో కాలుష్యం మూలంగా ఆరోగ్యం పాడు చేసుకుంటున్నది మన ప్రజలు ... ఇండస్ట్రీస్ పెట్టి వేల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నది మాత్రం సీమాంధ్ర వాళ్లు కావచ్చు, వేరే ప్రాంతం వాళ్లు కావచ్చు. ఇదేనా మీ ఇండస్ట్రియల్ పాలసీ? ఎవరు లబ్ధి పొందుతున్నారు దీని వల్ల? హైదరాబాదు, తెలంగాణ నెంబర్ వన్ పొజిషన్ ఎవరికి కావాలి? పత్రికలలో, టివిలలో ప్రకటనలు ఇవ్వడానికి, మెమెంటోలు తీసుకోడానికే చేస్తే చౌటుప్పల్ ప్రాంతంలో ఉండే ఒక నిరుద్యోగికి కడుపు నిండుతుందా? అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు సంతోషపడతారా? ఎవరికి కావాలి నెంబర్ వన్ పొజిషన్? ఎవరికి కావాలి మెమెంటోలు? ఈ ప్రాంత ప్రజలకి మీరెంత వరకు మేలు చేస్తున్నారు? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలైనా కొత్తగా ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పండి. మీరు నియామకాలు, నియామకాలని అన్నారు కదా ఎక్కడ ఉద్యోగాలిచ్చారో చెప్పండి. వేల కోట్లు, లక్షల కోట్లు అప్పులు చేసి ఏమి పథకాలు చేపట్టారు? వాటి వల్ల ఎవరు లబ్ధి పొందుతున్నారో ఒకసారి ఆలోచించండి. ప్రజల భావనను ప్రతిపక్షంలో ఉండి చెప్పడం మా ధర్మం. మంత్రిగారూ, మీరు బ్రహ్మాండంగా చేస్తున్నారని మీచుట్టూ ఉన్న వాళ్లు మీకు భజన చేస్తున్నారు. కానీ మేము ఇక్కడ కూర్చున్నది ప్రజల కోసం. భజనపరులను వదిలిపెడితేనే మీరు బాగుపడతారు. టియస్–ఐపాస్ కంటె ముందు ఈ భజనపరులను బ్రాకెట్లో పెట్టండి. హైదరాబాదులో ఉండే మురికంతా కూడా మూసీలో కలుస్తున్నందున యాదాద్రి జిల్లాలో గ్రౌండ్ వాటర్ కలుషితమైపోయింది. తెలియకుండానే ఎంతో మంది ప్రజలు అక్కడ రోగాల బారిన పడుతున్నారు. మంత్రిగారూ, నిజంగా చెబుతున్నాను, బీబీనగర్, చౌటుప్పల్ ప్రాంతాలలో ఉన్న కెమికల్/ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీస్‌కి సంబంధించి ప్రతిరోజూ ధర్నాలు జరుగుతున్నాయి. అక్కడ ఎన్ని కెమికల్ ఫ్యాక్టరీస్ ఉన్నాయో ఒకసారి చూడండి. వాళ్ల లాభాలు మూడు వందల శాతానికి పైగా ఉంటాయి, వేల కోట్లల్లో లాభాలుంటాయి, కాలుష్యం మాత్రం ఆ ప్రాంత ప్రజలు భరించాలి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : (శాసనసభ నియోజకవర్గం) ప్రతి ఒక్కరూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ టియస్–ఐపాస్‌ని ప్రశంసిస్తున్నారు. అలాంటిది మమ్మల్ని ఉద్దేశించి భజన చేస్తున్నారని చెప్పడం ఎంతవరకు సమంజసం? ఈ పాలసీని అందరూ అభినందిస్తున్నారు, మీరు మాత్రం అభినందించలేకపోతున్నారు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: ఆల్‌రెడీ సిక్ అయిన యూనిట్లకి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారు? ఎంతమంది ఉద్యోగులు రోడ్ల మీదకి వస్తున్నారో లిస్టు తెప్పించుకొని చూడండి. కాగజ్‌నగర్ పేపర్ మిల్లుతో మొదలుపెడితే అలాంటివి చాలా ఉన్నాయి. ఆ విషయాలన్నీ మంత్రిగారి దృష్టికి తీసుకరావలసిన బాధ్యత ప్రతిపక్ష సభ్యునిగా నామీద ఉంది. నేను మంత్రిగారిని, ప్రభుత్వాన్ని ఏమీ అనడం లేదు. మీదృష్టికి ప్రజా సమస్యలను తీసుకొస్తున్నాను, ఇదొక ప్లాట్‌ఫార్మ్ మాకు . మీరు అధికారంలో ఉన్నారు, పాలన పట్ల ప్రజల భావన, ఆందోళన మీకు చెప్పాలి కదా! ఇన్ని వేల కోట్లు ఖర్చు పెట్టాం, ఇన్ని వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు కదా, ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పండి.

(అంతరాయం)

పాలసీ కరెక్ట్‌గా ఉంటే ఏమి ప్రయోజనం? పరిశ్రమలు రావాలి కదా, ఉద్యోగాలు రావాలి కదా ! దాదాపు వెయ్యి మంది ఆత్మ బలిదానం, 60 సంవత్సరాలు ఉద్యమం చేసి తెచ్చుకొన్న తెలంగాణాని మీ చేతుల్లో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాటం చేసిన వాళ్లం మేము.

అలాంటి మమ్ములను ఈ హౌస్‌లో మాట్లాడనీయకపోతే ఎలా? గంటలు గంటలు వారే మాట్లాడితే సరిపోతుందా? ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని మాకుండదా? మేము ఇక్కడ మాట్లాడకపోతే ఇక ఎందుకోసం తెలంగాణ రాష్ట్రం? దయచేసి మమ్మల్ని చెప్పనీయండి.

అధ్యక్షా, నాకున్న పరిజ్ఞానం ప్రకారం మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంటు, మైనింగ్ ఎక్విప్‌మెంటు, ఆటోమొబైల్‌కి సంబంధించి ఓల్వో, మెర్సిడెస్, క్యాటర్‌పిల్లర్, కొమాట్స్ వంటి ఎన్నో మల్టీ నేషనల్ కంపెనీలున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకి సంబంధించి మంత్రిగారు ప్రతి నిముషమూ, 24గంటలూ కష్టపడుతున్నారు. కానీ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంటుకి సంబంధించి గానీ, ఆటోమొబైల్‌కి సంబంధించి గానీ చెప్పుకోదగ్గ ఒక్క పెద్ద ఇండస్ట్రీ కూడా ఇంతవరకు రాష్ట్రంలో ఏర్పాటు కాలేదు. మన రాష్ట్రంలో కూడా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ చాలా ఇంపార్టెంట్. కన్‌స్ట్రక్షన్ కంపెనీలు మొత్తం భారతదేశంలో 30శాతం ఉంటే, మిగతా 70శాతం కన్‌స్ట్రక్షన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు కూడా హైదరాబాదును బేస్ చేసుకునే ఉన్నాయి కాబట్టి చాలా రకాలుగా ఈ తెలంగాణ ప్రాంతంలో ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చే అవకాశం ఉంది కాబట్టి ఆమేరకు కృషి చేయాలని కోరుతున్నాను.

ఇటీవల కొత్తగా ఏర్పాటైన మా యాదాద్రి జిల్లాలో ఈ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విడుదల చేస్తున్న వ్యర్థాల మూలంగా మా ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి, గాలి, నీరు కలుషితమైపోయి ప్రజల ఆరోగ్యం పాడైపోతోంది. కాబట్టి ఇమ్మీడియేట్‌గా ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

రెండోది – ఈ ప్రాంతంలో వందలాది ఫార్మాస్యూటికల్ కంపెనీలున్నాయి కానీ స్థానికులకు మాత్రం ఉద్యోగావకాశాలు కల్పించడం లేదు, స్థానికేతరులే అధికంగా ఉన్నారు. స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ అక్కడ పెద్ద ఎత్తున ఉద్యమాలు నడుస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వపరంగా ఒక పాలసీ డెసిషన్ తీసుకొని ఈ ప్రాంతం వారికి ఆ కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. యాదవరెడ్డి: అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు చర్చలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పారిశ్రామిక విధానమైన టియస్-ఐపాస్ గురించి ఇక్కడ మనం చర్చిస్తున్నాం. ఈ పాలసీ పట్ల రూలింగ్ పార్టీ సభ్యులు వాళ్ల ప్రభుత్వాన్ని, వాళ్ల ప్రభుత్వం చేసిన పాలసీలను ప్రశంసిస్తూ మాట్లాడడం ఒక సాధారణమైన విషయం. కానీ ఈ నూతన పారిశ్రామిక విధానం – టియస్-ఐపాస్ అన్ని పార్టీల దృష్టిని ఆకర్షించి, ఇది చాలా బాగా తయారు చేసిన పాలసీ అని అందరూ అభినందిస్తున్న విషయం అసాధారణం, చాలా గొప్ప విషయం కూడా. వారందరికీ ధన్యవాదాలు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ ఈ విధానంలో ఏవైనా లోపాలుంటే తప్పు పట్టవచ్చేమో గానీ అనవసరంగా కొన్ని విషయాలు లేవనెత్తి చర్చను కాంట్రోవర్షియల్ చేయడం పద్ధతి కాదు. ఈ పారిశ్రామిక విధానాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా కీర్తించి, దాని గురించి అడిగి తెలుసుకున్న దాఖలాలు ఎన్నో ఉన్నాయి, నాకు దీని గురించి ప్రత్యక్షంగా జరిగిన విషయాలు ఎన్నో ఉన్నాయి. కాబట్టి ఇటువంటి విధానాన్ని తయారు చేసి ఇంప్లిమెంటు చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రశంసించక తప్పదు. మా యువ మంత్రిగారు చాలా గొప్పగా చేస్తున్నారు, 24 గంటలూ పని చేస్తున్నారని సభలో ముఖస్తుతి కోసం చెప్పనవసరం లేదు. ఆయన ఎంతగా కృషి చేస్తున్నారో ప్రజలందరూ గుర్తిస్తున్నారు. ఈ పారిశ్రామిక విధానాన్ని చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చాం కాబట్టి ఏవైనా లోపాలుంటే సరిదిద్దుకునే బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. మంత్రిగారిపై మరీ ఎక్కువగా బాధ్యత ఉంది. ఈ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేయడం చాలా సంతోషకరం. ఆ విధంగా మొత్తం ఐదు లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదని నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

**1.20 మ.** కాబట్టి, వారు ఒక నోట్ ఇచ్చారు. ఆ నోట్ చట్టసభలకి అందజేసినప్పుడు అందులో ప్రభుత్వం పొందుపరచిన అంకెలు సాధారణంగా తప్పు ఉండవు. ఒకవేళ ఆ అంకెలు తప్పుగా ఉంటే రేపు ప్రొద్దున ప్రివిలేజ్ అట్రాక్ట్ అవుతోంది. కాబట్టి ఈ సంఖ్యలు కరెక్ట్‌గా ఉంటాయని నేను మీద్వారా సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. సాధారణంగా ఈ పరిశ్రమల అభివృద్ధి ఎలా జరుగుతోందనే విషయం అందరికీ తెలియంది కాదు. పరిశ్రమలకు చాలా ముఖ్యమైనది భూమి, నీరు, విద్యుత్. వీటన్నింటికంటే ముఖ్యమైనవి ఇంకో రెండు విషయాలున్నాయి. అవి: 1) Time Constrain and 2) Documentation. వీటివలన ఎన్నో పరిశ్రమలు ఇక్కడినుండి బెంగుళూరుకు, మద్రాస్‌కి తరలిపోయిన సందర్భాలున్నాయి.

గతంలో పరిశ్రమల స్థాపనకి అనుమతులు పొందాలంటే దాదాపు 110 డాక్యుమెంట్లు అవసరమని అనవసరమైన

డాక్యుమెంట్లన్నీ పెట్టి ఇబ్బందికరంగా చేశారు. కాబట్టి వాటిని అన్నింటినీ తొలగించి కేవలం 10 డాక్యుమెంట్లు సరిపోతాయనే ఆలోచనతో పాత విధానాన్ని సవరించి నూతన విధానం తేవడం వలన పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల స్థాపనకు అనుమతులు పొందడం చాలా సులభతరం అయింది.

అలాగే సమయం, ఈ విధానం ద్వారా 30రోజుల్లో అనుమతి పొందడం అనేది ముఖ్యమైన విషయం. గతంలో ఒక్కో పరిశ్రమ స్థాపించాలంటే ప్రభుత్వం నుండి అనుమతులు పొందడానికి రెండు, మూడు సంవత్సరాలు పట్టేది. గతంలో పారిశ్రామిక విధానంలో పెనాల్టి వేసే విధానం లేకుండేది. ఒకవేళ ఆలస్యమయినట్లయితే రోజుకు వెయ్యి రూపాయలు చెల్లించాల్సి వస్తుందనే బాధ్యత ప్రభుత్వాధికారులపై పెరిగి ప్రభుత్వాలు త్వరగా అనుమతులివ్వడం జరుగుతోంది.

కాబట్టి, ఈ పాలసీ విధానాన్ని అధ్యయనం చేయడానికి ఎన్నో రాష్ట్రాల నుండి ఎంతోమంది వచ్చిన సందర్భాలు మనందిరికీ తెలిసిందే. దీనిని మనందరం ప్రశంసిస్తూ, గౌరవ మంత్రివర్యుల దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచాను. దీనిపట్ల ఈరోజు పత్రికలు కొన్ని అవకతవకల గురించి వ్రాశారు. 888 పరిశ్రమలు అసలు అడ్రస్ లేని పరిశ్రమలని వారు వ్రాశారు(పత్రికను చూపించడం జరిగింది). ఈ పత్రిక ఇలా వ్రాయడం ఈ పాలసీని నీరు కార్చడానికా? దేనికొరకు ఈ రకంగా వ్రాశారో నాకు తెలియదు. ఈ విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. దీని గురించి తప్పకుండా వారు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

అలాగే పరిశ్రమల పొల్యూషన్ గురించి పొల్యూషన్ బోర్డు వారికి ఎంత అధికారం ఉన్నదనే విషయం నాకు పూర్తిగా తెలియదు. నేను అడిగి తెలుసుకుంటాను. కానీ, ఈ మధ్యన మూసీ నదీ గురించి ప్రొఫెసర్లు, సైంటిస్టులు కలసి నాలుగు టీములుగా ఏర్పడి పెద్ద అధ్యయనం చేయడం జరిగింది. గండిపేట నుండి సూర్యాపేట వరకు మూసీనదిలో చాలామంది రైతులు గడ్డి మరికొంత మంది వరి కూడా పండిస్తున్నారు. అయితే, ఈ అధ్యయనంలో చాలా ఘోరమైన రిజల్ట్సు వచ్చాయి. వాటిని బహుశా ప్రభుత్వానికి కూడా వారు సబ్మిట్ చేస్తారేమో. ఆ గడ్డి తిని పాలిచ్చే ఆవులు చాలా ఉంటాయి. ఆ పాలు రెగ్యులర్‌గా డెయిరీ పరిశ్రమలకు వస్తుంటాయి. ఆ పాలల్లో 90 శాతం లెడ్ కంటెంట్ ఉండడంతో కిడ్నీ, లివర్ చివరికి క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఉన్నాయి. కాబట్టి, ఆయా పరిశ్రమల్లో ఎక్కడికక్కడా కెమికల్స్‌ని తీసేసే ట్రీట్మెంట్ ప్లాంట్స్ ఉంటే తప్ప, పరిశ్రమలు రావనే ఒక ఖచ్చితమైన నిబంధన ఆ విధానంలో పెడితే బాగుంటుందని గౌరవ మంత్రి వర్యులను నేను ప్రత్యేకంగా కోరుతూ, ఈ పాలసీని పూర్తిగా సమర్థిస్తూ ఇటువంటి చిన్న, చిన్న సవరణలు సరి చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ముగిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇప్పటికే మా సభ్యులు మాట్లాడారు కాబట్టి నేరుగా మంత్రిగారిని కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నాను. వాటికి సమాధానాలు కూడా ఇస్తారని ఆశిస్తున్నాను. మంత్రివర్యులు టిఎస్-ఐపాస్ బిల్లు నవంబరు, 2014లో ప్రవేశపెట్టినప్పుడు ఎయిర్‌పోర్టు నుండి రెడ్ కార్పెట్ వేసి స్వాగతిస్తామంటే, నేనే మీ అనుమతితో మంత్రివర్యుల దృష్టికి తీసుకురావడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో మన మెయిన్ స్లోగన్ నీళ్లు, నిధులు, నియామకాలు. దానివల్లనే వందల మంది పిల్లలు మా తెలంగాణ వస్తే మాకు వందల ఉద్యోగాలు వస్తాయనే ఆశతో తెలంగాణ గురించి ఆత్మహత్యలు చేసుకున్నారు. శ్రీకాంతా చారి లాంటి వారు కాలిపోయి చనిపోయారు. ఇవన్నీ గౌరవ మంత్రి వర్యులకు నేను చెప్పాల్సిన అవసరం లేదు. వారికి అన్నీ తెలుసు. వాటన్నింటినీ గమనిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉండేది. ప్రభుత్వం పాలసీ తీసుకువచ్చినప్పుడు అందులో పరిశ్రమలు వచ్చిన చోట తెలంగాణ పిల్లలకి కొంత రిజర్వేషన్, అలాగే పరిశ్రమలు స్థాపించే దాంట్లో కూడా తెలంగాణ వారికి కొంత రిజర్వేషన్స్ పెట్టాలని నేను ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.

ప్రభుత్వం సమర్పించిన నోటులో 2929 కొత్త పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. చాలా బాగుంది. వెల్‌కమ్ చాలా మంచిదే. కానీ దీనిలో ఎంతమంది తెలంగాణ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఉన్నారో వారి సంఖ్య మరియు ఎంతమంది తెలంగాణ యువకులు ఉద్యోగాలు పొందారనే విషయాన్ని కూడా తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణలో ఏర్పడే పరిశ్రమల్లో తెలంగాణ యువకులకు దాదాపు మూడు నుండి ఐదు లక్షల ఉద్యోగాలు వస్తాయని మంత్రివర్యులు అన్నారు.

اپنی زمین ہے پانی بھی اپنا ہے، ہم دے رہے ہیں ان لوگوں کو تو ہمارے تلنگانہ کے unemployed بچوں کو جو skilled ہو trained ہیں ان کو تین سے پانچ لاکھ کے اندر دیا percentage ہے تو کیا اس طرح سے آپ نے جو اپلائی کی ہیں بہت زیادہ ہو رہی ہے، بہت خوشی کی بات ہے لیکن Apple company کے ساتھ آپ نے press conference کی تھی کہ Apple company اور industry یہاں لا رہے ہیں۔ یہاں پر جو ہے گی کہ جس میں بھی پتہ چلا کہ یہ Apple industry یہاں آنے کے لئے پہلے کیا بھگو رہے تھے۔ اس کی کیا وجہ ہے؟ کیا کمپنی نے اپنا ارادہ بدل دیا یا ان کے conditions کو ریاستی حکومت نے accept نہیں کیا؟ وہ ... ہم لوگوں کو بھی پتہ چلے کہ Apple company یہاں پر agreement کرنے کے لئے وہ industry کیوں نہیں لگائی اور کیوں دوسری ریاست کو چلی گئی؟ اس کے بعد آپ سے میرا question ہے کہ آپ اس کو future کے لئے بھی ... آج ہم نے ... Contractors پر الزام لگایا گیا ہے۔۔۔

ఈరోజు చూస్తుంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎవరైతే కాంట్రాక్టర్లు పని చేశారో వారే ఇప్పుడు మిషన్ కాకతీయలో గానీ, మిషన్ భగీరథలో గానీ కాంట్రాక్టర్లుగా పని చేస్తున్నారు. వేలాది కోట్ల పనులన్నీ ఆ కంపెనీ వారే చేస్తున్నారు. మనం ఎవరిమీదనైతే ఆరోపణలు చేశామో, వారితోనే ఇప్పుడు మనం పని చేయించుకుంటున్నాము. కనీసం భవిష్యత్తులోనైనా తెలంగాణ కాంట్రాక్టర్లకు పని కల్పించేందుకు ఎంకరేజ్ చేస్తారని కోరుతూ, మన రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేందుకు గౌరవ మంత్రివర్యులు చాలా కష్టపడుతున్నారు, విదేశాలకు వెళుతున్నారు, అక్కడినుండి పరిశ్రమలని తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో మా మద్ధతు మీకు పూర్తిగా ఉంటుందని తెలియజేస్తున్నాను. కానీ, ఎక్కడికి పోయినా కూడా నీళ్లు, నిధులు, నియామకాలు అనే మన స్లోగన్‌ని మాత్రం మరవకండి. ఎవరో వచ్చి ఏదో చేస్తామంటే మన భూములు ధారాదత్తం చేయడానికి మనం సిద్ధంగా ఉండకూడదు. మన భూమి, మన నీరు, మన విద్యుత్ వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకోండి. అధ్యక్షా, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, ఈ దేశంలో సుమారు 29 రాష్ట్రాలు ఉన్నాయి. ప్రపంచమంతా కూడా ఈరోజు తెలంగాణ వైపు ఎందుకు చూస్తోందని ఒకసారి ఆలోచన చేస్తే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని ఏదైతే మనం ప్రకటించామో ఆ ఫ్రెండ్లీ గవర్నమెంట్ ఈరోజు టిఎస్-ఐపాస్ విధానంలో మనకు కనబడుతోంది. ఈరోజు మన రాష్ట్రం యొక్క రెవెన్యూ బలోపేతం కావాలని, రాష్ట్రరెవెన్యూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రధానంగా పరిశ్రమలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొట్టమొదటి సారి మన దేశంలో కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా టిఎస్-ఐపాస్ యాక్టు ఏదైతే మనం తీసుకువచ్చామో దానిలో పెట్టుబడిదారులకి లీగల్‌రైట్స్ ఉండే విధంగా ఈ యాక్టులో పొందుపరచాము. ఈ యాక్టులో లీగల్‌రైట్స్ పొందుపరచడం వల్ల ఇన్వెస్టర్స్‌కి ఒక కాన్ఫిడెన్స్ ఏర్పడింది. వారు ఒక సెక్యూరిటీగా భావిస్తున్నారు. పరిశ్రమలంటే కేవలం పాలసీలే కాకుండా ఒక రాష్ట్రానికి ఒక పరిశ్రమ రావాలంటే ఈ రాష్ట్రం లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా ఉంది. హెల్త్ సెక్టార్ ఎలా ఉంది. పవర్ సెక్టార్ ఎలా ఉంది. వీటన్నింటినీ ఆలోచన చేసి ఎవరైనా పెట్టుబడి పెడతారు.

ఈరోజు మనం చూస్తూ ఉంటే, అన్ని సెక్టార్లలో మనం చాలా పాజిటివ్‌గా ముందుకు వెళ్తున్నాము. దానికోసమే ఈరోజు ప్రపంచంలో ఉండేటువంటి పెద్ద, పెద్ద కంపెనీలన్నీ కూడా తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఉత్సుకత చూపిస్తున్నాయి. టిఎస్-ఐపాస్ విధానం వల్ల పారిశ్రామిక వేత్తలు చాలా బెనిఫిట్స్ పొందుతున్నారు. గతంలో పరిశ్రమలు స్థాపించడానికి అనుమతులు పొందాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారు. కానీ, ఈరోజు 110 డాక్యుమెంట్స్ నుండి కేవలం 10 డాక్యుమెంట్లకే పరిమితం చేశారంటే అది something remarkable step అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇది ఒక revolutionary stepగా భావిస్తున్నాను నేను. ఇవన్నీ చేయడం వల్లనే మనం దేశంలోనే Ease of Doing Businessలో అవార్డు తీసుకోవడం జరిగింది. గతంలో గుజరాత్ రాష్ట్రం ఐదుసార్లు అవార్డు పొందడం జరిగింది. కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే ఈ అవార్డు పొందడం అంటే అంత ఆషామాషీకాదు. దీని వెనకాల ఎంత పరిశ్రమ చేసి ఉంటారో మనం ఆలోచించవచ్చు.

Administrative and Business Reformsలో భాగంగా ఎక్కడా లేని విధంగా Environment Registrations ఆన్‌లైన్ చేసుకుంటున్నాము. Commercial Dispute Resolutions చేసుకుంటున్నాము. Labour Regulations చేసుకుంటున్నాము. Tax Returns అంతా కూడా ఆన్‌లైన్‌లోనే చేసుకుంటున్నాము. Single Window Clearance అని పెట్టి, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా పారిశ్రామికవేత్తలకు అన్ని విధాల సక్రమంగా అనుమతులు పొందేలా ఈ పాలసీలను మనం చూస్తున్నాము.

అధ్యక్షా, అన్నింటికంటే, సంతోషకరమైన విషయం ఏమిటంటే, అతి తక్కువ పీరియడ్ అయిన రెండు సంవత్సరాల్లో 2550 పరిశ్రమలు మన రాష్ట్రానికి రావడం అంటే అంత ఆషామాషీకాదు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్రలాంటి రాష్ట్రాలను ప్రక్కకు పెట్టి మన రాష్ట్రానికే రావడం అంటే, అది ఈ పాలసీ యొక్క గొప్పతనమే. నా దగ్గర ఉన్న సమాచారం మేరకు 44,791కోట్ల పెట్టుబడులు మన రాష్ట్రానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇన్ని నిధులు అంటే, దాదాపు మన రాష్ట్ర బడ్జెట్‌లో 25శాతం ఉన్నట్లు కనబడుతోంది. దీనివలన 1.60లక్షల ఉద్యోగాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. అందులో ఎస్టీలు, ఎస్సీలు, బీసీలు, మైనారిటీలు అందరూ ఉన్నారు.

అన్ని పరిశ్రమలకంటే ఎక్కువ పెట్టుబడులు దాదాపు రూ.21,856కోట్లు పవర్ సెక్టార్‌లో వచ్చినట్లు ఉంది. సోలార్ ఎనర్జీ మరియు లిక్కర్‌లో దాదాపు రూ.9581కోట్ల పెట్టుబడులు వచ్చినట్లుగా, దానివలన నిరుద్యోగులు 53,714 ఉద్యోగాలు సంపాదించినట్లుగా నాకు సమాచారం ఉంది.

ఇంజనీరింగ్ యూనిట్స్ తీసుకుంటే, పెద్దలు శ్రీ రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడినప్పుడు ఇంజనీరింగ్ యూనిట్స్ రావడం లేదని చెప్పినట్లు ఉంది. ఇప్పటికే 280 యూనిట్స్ పెట్టడానికి దరఖాస్తులు వచ్చాయని, దానివలన రూ.643కోట్లు పెట్టుబడులు వస్తున్నట్లుగా కనబడుతోంది. అదేవిధంగా ఎప్పుడైనా రాజధాని ప్రాంతం ఎక్కడైతే ఉంటుందో, అక్కడనే పరిశ్రమలు ఎక్కువగా స్థాపించడానికి మొగ్గు చూపిస్తారు. కానీ, ఈరోజు మనం చూస్తూ ఉంటే, కేవలం హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల్లోనే కాకుండా పెద్దపల్లి, కొత్తగూడెం, మెదక్ లాంటి రిమోట్ ఏరియాలో పరిశ్రమలు వస్తున్నాయి. దాంతో అక్కడున్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

అధ్యక్షా, ఇప్పటివరకు మనం రాబోయే పరిశ్రమల గురించి చర్చిస్తున్నాము. కానీ, ఇప్పటికే సిక్ యూనిట్స్ ఏవైతే ఉన్నాయో, వాటిని కూడా ఏవిధంగా రివైవ్ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందులో భాగంగా Industrial Health Clinic Policy అని ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. దానికి ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీ వేసినట్లుగా కూడా తెలుస్తోంది. వాటిని కూడా త్వరలో మనగడలోకి తీసుకువస్తారని నేను ఆశిస్తున్నాను.

MSME(Micro Small and Medium Enterprises) ఏవైతే పరిశ్రమలు ఉన్నాయో, వాటిలో ప్రత్యేకంగా 16శాతం భూమిని ఎస్సీ పారిశ్రామిక వేత్తలకి కేటాయిస్తున్నారు. ఆ ఎంకరేజ్‌మెంట్‌కి చాలా సంతోషం. కానీ, అందులో 25శాతం పెట్టుబడులు వెంటనే పెట్టాలని చెబుతున్నారు వారికి. మామూలుగా ఎస్సీ పారిశ్రామిక వేత్తలు కొద్దిగా వీక్ ఉంటారు. ఆ 25 శాతం పెట్టుబడులకు కూడా ప్రభుత్వమే కొలెటరల్ సెక్యూరిటీగా నిలవాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గతంలో కూడా రూ.5కోట్లకు కొలెటరల్ సెక్యూరిటీ రూపంలో ఇవ్వడానికి ప్రభుత్వమే ముందుకు వస్తుందని చెప్పినప్పటికీ, అది ఇంప్లిమెంటేషన్ కావడం లేదు. కాబట్టి, ప్రభుత్వం దానిపైన దృష్టి సారిస్తారని మీద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ల్యాండ్ కేటాయించబడిన మొదటి రోజు నుండి తరువాత ఎనిమిది సంవత్సరాల్లో మిగిలినటువంటి 75శాతం చెల్లించవచ్చని ప్రభుత్వం చెబుతోంది. కానీ, ఆ 75శాతానికి 16శాతం ఇంట్రెస్ట్ కలెక్ట్ చేస్తున్నట్లుగా తెలిసింది. కానీ, మొదట చెల్లించే పెట్టుబడులకే ఎస్సీలకు చాలా ఇబ్బంది అవుతోందంటే, అందులో ఈ 16శాతం ఇంట్రెస్ట్ ఎక్కడినుండి కట్టగలుగుతారు. అందుకని ఈ భూమి కేటాయింపుల్లో ఎస్సీ పారిశ్రామిక వేత్తలని మరియు ఇతర జనరల్ పారిశ్రామిక వేత్తలని సమానంగా చూడడం భావ్యం కాదు. కాబట్టి, భూమి కేటాంపు రేటులో ఎస్సీలకు ఏదైనా తగ్గించే విధానాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందా అనేది తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని వేడుకొంటున్నాను.

రానున్న రోజుల్లో పరిశ్రమలు స్థాపించడానికి మన రాష్ట్రంలో చాలా అవకాశాలున్నాయని మన ప్రభుత్వం మీద పారిశ్రామిక వేత్తలకు ఒక నమ్మకం ఏర్పడింది. కాబట్టి, ఆ నమ్మకం ఎల్లప్పుడు ఉంటుందని తెలియజేస్తూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

1.40 మ.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, టియస్ ఐ-పాస్ పాలసీ మీద ఈ రోజు లఘు చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, టి. భానుప్రసాద్ గారు, రజ్వీ గారు, రామచంద్రారావు గారు, పూల రవీందర్ గారు, రాజగోపాల్ రెడ్డి గారు, యాదవరెడ్డి గారు, యం.యస్. ప్రభాకర్ రావు గారు అందరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జూన్ 2వ తేదీ 2014 నాడు తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కె. చంద్రశేఖర్ రావు గారు ఒక భాగస్వామ్య పద్ధతిలో ఏ పాలసీ తీసుకొని వచ్చినా, ఏ విధానాన్ని రూపొందించినా అందులో సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాలని చెబుతూ ఉండేవారు. క్యాబినెట్ సమావేశాలలో గానీ, శాసనసభ సమావేశాలలో లేదా పార్టీ సమావేశాలలో గానీ ఈ విషయాన్ని పలుమార్లు చెప్పడం జరిగింది.

ఎప్పుడైతే ఒక మంత్రిగాని, ప్రభుత్వం గాని, నాకు అన్నీ తెలుసు నేనే విధానాన్ని రూపొందిస్తానని అనుకుంటాడో అంతకంటే అజ్ఞానం మరొకటి ఉండదు అని అనేవారు. భాగస్వామ్య పద్ధతిలో ఎవరైతే సబ్జెక్ట్ మీద అవగాహన, తెలిసిన వారు ఉంటారో వారితో కలిసి, ఆలోచన చేసి ఒక collaborative పద్ధతిలో పాలసీని తీసుకు వస్తేనే దానికి అన్ని వర్గాల నుంచి కూడా తప్పకుండా మద్దతు లభిస్తుందని వారు చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగానే ఈ టియస్-ఐపాస్‌ను రూపొందించడం జరిగింది. నిజంగా గౌరవ సభ్యులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఎందుకంటే మాట్లాడిన మొదటి వక్త సుధాకర్ రెడ్డి గారి నుండి మొదలు పెడితే ప్రభాకర్ రావు గారి దాకా ఎల్‌ఓపి గారితో సహా మంచి పాలసీ, దీనిని స్వాగతిస్తున్నామని చెబుతూనే కొన్ని సూచనలు ఇచ్చారు. వారందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఒక మంచి పాలసీ, ఒక మంచి విధానం తీసుకు వచ్చినప్పటికీ కూడా పెట్టుబడులను ఆకర్షించాలంటే దానికి జతగా ఇంకా చాలా ఉండాలి అధ్యక్షా. ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత టియస్-ఐపాస్ ద్వారా నుంబర్ 14 నుంచి ఈ రోజు వరకు, ఇంతకు ముందు నేను సభకు సమర్పించినట్లు 2,929 యూనిట్లకు మనం ఏదైతే అనుమతి ఇచ్చామో, ఇది కేవలం పాలసీ వల్ల రాలేదు. మాకు పారిశ్రామిక వేత్తలనుండి వస్తున్న ఫీడ్ బ్యాక్, మాకేదో స్వయంగా చెవిలో చెప్పింది కాదు. ఆన్ రికార్డు కూడా చెప్పే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ శాఖలలో అవినీతి లేదు. పారదర్శకత, జవాబుదారీతనం పెరిగింది. చివరికి దేశంలో ఏ ప్రభుత్వం చెప్పనంత ఘనంగా చెబుతున్నాం. ఈరోజు ఏ అధికారి అయితే అనుమతులలో జాప్యానికి బాధ్యుడో, ఆ అధికారికి నేరుగా పెనాల్టీ ఒక వెయ్యి రూపాయలు జరిమానా వేసే పద్ధతి కూడా ఈ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదని ఈ సందర్భంగా శాసనమండలి వేదికగా నేను చెబుతున్నాను. ఒక మంచి పాలసీ దానికి తోడుగా క్రియాశీలకంగా ఉండే ప్రభుత్వం, ప్రగతి శీలకంగా ఉండే ఆలోచన విధానం, దానికి తోడుగా లా అండ్ ఆర్డర్. శాంతిభద్రతలు పటిష్టంగా ఉండడం అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడే సమయంలో అప్పటి ఆఖరి ముఖ్యమంత్రిగారు కూడా శాసనసభ వేదికగానే చాలా అనుమానాలు వచ్చే విధంగా మాట్లాడారు. హైదరాబాద్‌లో రక్షణ ఏంటి, కొత్త పెట్టుబడులు రావడం కాదు ఉన్న పెట్టుబడులే వెళ్లి పోతాయని భయోత్పాతమైన వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నం చేశారు. అది శాసనసభ వేదికగానే జరిగింది. దానికి నేను ఏ ఒక్క పార్టీని, ఏ ఒక్కరిని కూడా నిందించను కానీ, ఎన్నో అనుమానాలు, ఎన్నో అపోహల మధ్య ఆనాడు రాష్ట్రం ఏర్పడింది. ఆ సందర్భంగానే గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యమ సమయంలో చెప్పారు, తరువాత కూడా చెప్పారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేవలం విమానాశ్రయాలకే ఎర్ర తివాచీలు పరుస్తామని చెప్పలేదు అధ్యక్షా. ఎర్ర తివాచీలు విమానాశ్రయానికే కాదు, రైల్వే స్టేషన్ల ద్వారా వచ్చే పెట్టుబడిదారులకు, బస్‌స్టేషన్ల ద్వారా వచ్చే పెట్టుబడిదారులకు, ఇంక ఎవ్వరైనా తమ సొంత వాహనాల్లో వచ్చే వారికి అందరికీ ఎర్ర తివాచీలు పరిచాం. ఇంతకుముందు ఎల్‌ఓపి గారు విమానాశ్రయాలకే ఎర్ర తివాచీలు పరిస్తే అక్కడ మన వాళ్లు పెద్దగా రారని అన్నారు. అలాగే గౌరవ సభ్యులు మాట్లాడుతూ 'మీరు దేశాలు తిరుగుతున్నారు, ఇతర రాష్ట్రాలకు పోతున్నారు, పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని' ఒక మాట అన్నారు.

అధ్యక్షా, ఇది పోటీ ప్రపంచం. మన పోటీ కేవలం ఇతర రాష్ట్రాలతోనే కాదు, ఇతర దేశాలతో కూడా ఉంది. ఉదాహరణకు గౌరవ ఎల్‌ఓపిగారు యాపిల్ సంస్థ గురించి మాట్లాడారు. యాపిల్ అనే సంస్థ ఈ రోజు ప్రపంచంలోనే ఒక పేరెన్నిక గల సంస్థ. వారు చాలా సీక్రెట్‌గా ఉంటారు. ఏ పని చేసినా ఒకటికి పది సార్లు ఆలోచించుకొని చేస్తారనేది ఉంది. అటువంటి పరిస్థితులలో యాపిల్ అనే సంస్థ పెట్టుబడి పెట్టాల్సి వచ్చినప్పుడు వారు మన రాష్ట్రాన్నే, కర్ణాటక రాష్ట్రాన్నే చూడలేదు. ప్రపంచంలోని 28 దేశాలను వారు పరిశీలించిన తరువాత వారికంటూ ఒక చెక్‌లిస్ట్, కంపారిజన్ ఉంటుంది. కాబట్టి మౌలిక వసతులు ఏంటి, పెట్టుబడులు పెడితే మనకు వచ్చే రిటర్న్స్ ఏంటి, శాంతిభద్రతల పరిస్థితి ఏంటి, అక్కడ ఉన్న human resources ఏంటని ఎన్నో రకాలుగా బేరీజు వేసుకున్న తరువాత 28 అంశాలలో గుణాత్మకంగా పరిశీలించిన తరువాతనే చివరికి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌ను ఎంచుకొన్నారని, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వారికి ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారు.

یہ کہیں اور چلے گئی بول کے آپ کو غلط Information ملا۔ یہ سراسر غلط ہے صاحب، Apple کی آج سب سے بڑی بلڈنگ ہے، وہ California کے باہر آج سب سے بڑی بلڈنگ آج ہمیں یہ حیدرآباد میں آج دیوا ک میں بھی بالکل میں وہ لوگ شروع بھی کر چکے ہیں، وہ چل بھی رہی ہے۔ آپ لوگ ہمارے ساتھ اگر چلیں گے تو آپ کو بھی ہم دکھا دیں گے۔

గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా ఏడు గంటల పాటు ఒక సమావేశాన్ని నిర్వహించారు. అందులో అన్ని రకాల పారిశ్రామిక వేత్తలతో, కార్మిక సంఘాలతో కూర్చున్నారు. అందులో DICCI, FICCI,CII, మహిళా పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన సంఘాలు మరియు కార్మిక సంఘాలు కూడా ఉన్నాయి. వారిని కూడా పిలిచి వారిలో భయాలు లేకుండా దాదాపు 32 సంఘాలతో ముఖ్యమంత్రి గారు ఏడు గంటల పాటు కూర్చొని వారందరి నుంచి పూర్తి సలహాలు, సూచనలు తీసుకున్న తరువాతనే ఈ రోజు ఈ విధానాన్ని రూపొందించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే గౌరవ సభ్యులు Ease of Doing Business గురించి ప్రస్తావించారు. ఒక రాష్ట్రంలో ఈరోజు పెట్టుబడులు పెట్టాలంటే అన్ని రకాల ఇతర పారామీటర్స్‌తో పాటుగా ఈ రోజు పెట్టుబడి పెడితే అది ఎంత భద్రంగా ఉంటుంది, ఏ రకంగా రిటర్న్స్ వస్తాయి, దానితోపాటు ఎంతో సులభంగా ఈ కార్యక్రమాన్ని చేయవచ్చు అనేది చూస్తారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గతంలో ఆంధ్రప్రదేశ్ ఎక్కడ, ఏ ర్యాంకులో ఉండేదో దాని గురించి మాట్లాడను. కానీ, Ease of Doing Business లో ఈ రోజు భారతదేశంలోనే ఒక కొత్త రాష్ట్రమైనప్పటికీ కూడా కేవలం అతి తక్కువ

వ్యవధిలో కేంద్ర ప్రభుత్వంలోని పరిశ్రమల శాఖ పెట్టిన పరీక్షలో 340 ప్రశ్నలకు గాను మనం 98.78 శాతం మార్కులు సాధించి ఈ రోజు భారతదేశంలోనే అగ్రగామిగా ఉన్నాం అధ్యక్షా. కానీ మంచి మార్కులు వచ్చాయని దానితో సంతృప్తి చెందకుండా తెలంగాణ ప్రభుత్వం Ease of Doing Business మాత్రమే కాకుండా cost on doing business ఎట్లా తగ్గించాలి, quality on doing business ఎట్లా పెంచాలని ఈ రెండు పారామీటర్లని ఎంచుకోవడం జరిగింది. కేవలం ఈ రెండు సంవత్సరాల కాలంలోనే ఒకటి రెండు కాదు వందలాదిగా పరిశ్రమలు మన దగ్గరకు వచ్చాయి. ఇంకా గౌరవ సభ్యులు మాట్లాడుతూ అవార్డులొస్తున్నాయి, మెమెంటోలు తెచ్చుకుంటున్నారు అంటూ, క్షేత్రస్థాయిలో మార్పులేమీ లేవంటూ మాట్లాడినారు. వారు సుదీర్ఘకాలం పాటు ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని నడిపిన పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఏదైనా ఒక కార్యక్రమం మొదలుపెట్టినప్పుడు, ఒక నూతన విధానం తీసుకువచ్చి, ఒక అనుమతిని ఇచ్చినప్పుడు అది కార్యరూపం దాల్చడానికి కొంత సమయం పడుతుంది. వారు స్వయంగా ఒక పారిశ్రామికవేత్త కూడా. వారికి తెలుసు ఒక యూనిట్‌కి అనుమతి ఇవ్వగానే తెల్లవారో, మరునాడో అది ప్రారంభం కాదు. తప్పకుండా కొంత సమయం పడుతుంది. ఈ రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రపంచంలోనే టాప్ ఫైవ్ కంపెనీల్లో నాలుగు కంపెనీలు , గూగుల్‌గాని, ఆపిల్‌గాని, ఫేస్‌బుక్‌గాని, అమేజాన్‌గాని, ఊబర్‌గాని ఇవన్నీ కూడా తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు మెచ్చి, వారి కేంద్ర కార్యాలయం తరువాత అంత పెద్ద కార్యాలయాన్ని ఈ రోజు మన హైదరాబాద్‌లో ఏర్పాటుచేస్తున్నాయని వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే ఐటిఏఆర్ - బోయింగ్ ఏరో స్పేస్ కంపెనీ వారు భారతదేశంలో ఒక కార్యాలయం పెడదామనుకున్నప్పుడు వారు మొత్తం దేశంలో అన్ని నగరాలు చూసిన తరువాత హైదరాబాదును ఎంచుకున్నారు. డిఫెన్సు రంగంలో అది చాలా ప్రఖ్యాతిగాంచిన కంపెనీ. వారు కూడా ఈ రోజు మన నగరాన్ని ఎంచుకున్నారని తెలియజేస్తున్నాను. ఇలా చెబుతూబోతే చాలా ఉన్నాయి. అల్టిమేట్‌గా నేను చెప్పదలచుకున్నది ఈ రోజు తెలంగాణ ప్రభుత్వ విధానాలను ఇతర రాష్ట్రాల్లో, ఇతర సంస్థలో కాదు, స్వయానా భారత ప్రభుత్వమే గుర్తించింది. మన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీగారు "ఇ.ప్రగతి" అనే ఒక కార్యక్రమం ప్రారంభించారు. దేశంలో ఉన్న ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులను, పథకాలను నేరుగా ఆయా రాష్ట్రాలకు సంబంధించిన ప్రధాన కార్యదర్శులతో ఆయన సమీక్షిస్తుంటారు. ఆ "ఇ.సమీక్ష" లో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి విధానాన్ని మెచ్చుకోవడంతోపాటుగా, ఇతర రాష్ట్రాలకు కూడా ఇది ఆదర్శవంతంగా ఉందని వ్యాఖ్యానించారని కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం కేవలం ఐటి, లైఫ్ సైన్సెస్, ఫార్మసీ వంటి రంగాలకే ప్రాధాన్యమిస్తున్నదని కొందరు సభ్యులు మాట్లాడారు. అవి మాత్రమే కాదు. ఈ విధానంలో పద్నాలుగు ప్రముఖమైన రంగాలనుండి మనం ఈ రోజు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము. లైఫ్ సైన్సెస్ రంగంలో మనం భారతదేశంలో లీడర్‌గా ఉన్నాము. బల్క్ డ్రగ్స్ విషయంలోగాని, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీగాని, బయో ఫార్మాగాని ఈ రంగాలలో లీడర్‌గా ఉన్నప్పటికీ కూడా, కొత్తగా పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీగాని, బయోమెడికల్ అండ్ అలైడ్ రంగాలలో, హార్డ్‌వేర్ పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు నెలకొల్పడానికి కూడా పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము.

ఏరోస్పేస్ మరియు డిఫెన్సు రంగాలలో కూడా ఇలాగే పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము. అల్టిమేట్‌గా ఏ విధానమైనా జనసామాన్యానికి, గ్రామీణులకు, తెలంగాణలోని మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లి, వారికి న్యాయం చెయ్యలేకపోతే ఏ లాభమూ ఉండదని మన ముఖ్యమంత్రిగారు పదేపదే చెబుతుంటారు. అలా చేయని పక్షంలో ఎంత గొప్ప విధానమైనా పేపర్‌కే పరిమితమవుతుందని వారు చెబుతుంటారు. వ్యవసాయం మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను కూడా పెద్ద ఎత్తున తీసుకురావలసిందిగా వారు మాకు పదేపదే చెబుతుంటారు. సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణను తయారుచేయవలసిన అవసరం ఉందని వారు మాకు స్పష్టంగా చెబుతుంటారు. ఆహార పరిశ్రమ, డైరీ, కోళ్లపరిశ్రమ వీటన్నింటికి సంబంధించి స్పష్టమైన ప్రణాళికలను తయారుచేయాలని చెప్పారు. శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిగారి నియోజక వర్గమైన బుగ్గపాడులో ఒక ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయడం జరిగింది. శంకుస్థాపన చేసిన తొలినాడే మూడు యూనిట్లకు అనుమతినిచ్చామని నేను మీకు తెలియజేస్తున్నాను. ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజక వర్గంలో ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ఆటోమొబైల్ రంగంలో కూడా మనం పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము. అశోక్ లెలాండ్ అనే ప్రముఖమైన సంస్థ మన రాష్ట్రంలో బస్సు బాడీ యూనిట్‌ను నెలకొల్పడానికి ఒక ఐదువందల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది. వారికి భూ కేటాయింపు ప్రక్రియ కూడా తుది దశలో ఉంది. అలాగే ఇతర

సంస్థలను కూడా ఆహ్వానిస్తున్నాము. ఆటోమొబైల్ రంగంలో ఒక జర్మన్ కంపెనీ ఇంజన్ పిస్టన్ వంటి పరికరాలను తయారుచేయడానికి వారిని కూడా ఆహ్వానించాము. వారొక టెక్నాలజీ సెంటర్‌ను మన దగ్గర నెలకొల్పడం జరిగింది. భవిష్యత్తులో మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలోకి కూడా ప్రవేశించబోతున్నారు.

టెక్స్‌టైల్, దుస్తులు, అప్పెరల్ రంగంలో కూడా ఆహ్వానిస్తున్నాము. తొందర్లోనే ప్లాస్టిక్ సిటీ కూడా ఒకటి ఏర్పాటు చేయబోతున్నాము. ఇందులో భాగంగా ప్రాథమిక దశలో దేశంలో ఉన్నటువంటి ఏఐపిఎం సంస్థలతో చర్చలు జరిపాం. అందులో కూడా చాలా పురోగతి ఉంది. ఎఫ్ఎంసిజి రంగం, లాజిస్టిక్, రవాణా రంగంలో కూడా పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాము. Castings, Foundary, Capital Goods, Gems and Jewellery, Mineral Based Management, and Green Technology, Non Conventional Energy Resources అంటే రెన్యూవబుల్ గానీ, సోలార్ ఎనర్జీ వాటిలో కూడా ఆహ్వానిస్తున్నాము. అదేరకంగా Inland Ports, Container Depots, Minerals వీటిలో కూడా చాలా పురోగతి సాధించాము.

హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలన్నీ కేంద్రీకృతం అయితే లాభం ఏమిటని కొంతమంది సభ్యులు అడగడం జరిగింది. అందుకే తెలంగాణ ప్రభుత్వం ముందే చొరవ తీసుకొని క్రియాశీలకంగా తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కూడా ఎక్కడెక్కడ ఏ, ఏ వనరులున్నాయి, వాటికి సంబంధించిన ఏ, ఏ పరిశ్రమలు నెలకొల్పాలనే ఆలోచనతో జిల్లాల వారీగా ఒక రిసోర్స్ మ్యాపింగ్ కూడా చేయడం జరిగింది. పాత జిల్లాల మాదిరిగా ఆ రిసోర్స్ మ్యాపింగ్‌లోని పేర్లు చెబుతున్నాను. ఆదిలాబాద్‌లో – సిమెంట్, ఫారెస్ట్ మరియు ఫుడ్ బేస్డ్ పరిశ్రమలు. నిజామాబాద్‌లో – ఫుడ్ ప్రాసెసింగ్‌కి సంబంధించి వేల్పూర్‌లో స్పైస్ పార్కు ఏర్పాటు చేయబోతున్నాము. కరీంనగర్‌లో – గ్రానైట్, హ్యాండ్లూమ్స్, గ్రానైట్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఐటి రంగంలో కూడా ఆలోచిస్తున్నాము. వరంగల్‌లో – కాటన్ బేస్డ్ టెక్స్‌టైల్స్ స్పిన్నింగ్ మిల్స్ గానీ, జిన్నింగ్ గానీ అలైడ్ యాక్టివిటీస్ గానీ ప్రమోట్ చేసే అవకాశం ఉంది. ఖమ్మంలో – Mineral Based Industries, Oil seeds, Vegetable Oils, Food Processing, Coal Based Industries పెట్టేందుకు అవకాశాలున్నాయి. నల్గొండ జిల్లాలో – Cement, Thermal Stations, Dry Ports and Wood Based Furniture Park గురించి ఆలోచన చేస్తున్నాము. రంగారెడ్డి జిల్లాలో – IT, Pharma, Medical Devices Parksని ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తున్నాము. Aero Space, Defenceలలో కూడా రంగారెడ్డి జిల్లాలో అనేక అవకాశాలున్నాయి.

మహబూబ్‌నగర్ తీసుకుంటే ఫార్మాస్యూటికల్స్ గానీ, స్పిన్నింగ్ మిల్స్ గానీ, సోలార్ గానీ అదే రకంగా ఇతర మినరల్ బేస్డ్ పరిశ్రమలు గానీ మనం ఆహ్వానించే అవకాశం ఉంది. మెదక్‌లో ఇప్పటికే ఆటోమొబైల్స్ ఎన్ఐఎంజెడ్ ద్వారా మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీ ఉంది. వారు కూడా విస్తరిస్తున్నారు. పెద్ద పరిశ్రమలు కూడా చాలా ఉన్నాయి, వాటికి అదనంగా కొత్తవి కూడా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒక సీడ్ పార్క్ కూడా మెదక్ కేంద్రంగా ఏర్పాటు చేయబోతున్నాము. ఈ రకంగా ప్రతి జిల్లాలో అక్కడున్న వనరుల లభ్యత ఆధారంగా ఏ పరిశ్రమలను ఆహ్వానించవచ్చునేది ఆలోచించుకొంటూ ఒక ప్రణాళికతో ముందుకు పోతున్నాము.

దాంతో పాటుగా రాష్ట్రంలో ఎవరు పరిశ్రమలు నెలకొల్పాలని ముందుకు వచ్చినా సహజంగానే వారు ముందుగా మీదగ్గర విద్యుత్ సరఫరా సరిగ్గా ఉందా? అని అడుగుతారు. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గర్వంగా చెబుతున్నాము పరిశ్రమలు మూడు షిఫ్టులు నడుపుకుంటామని అడిగితే మూడు షిఫ్టులకు కూడా విద్యుత్ సరఫరా చేసే పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనే వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు విద్యుత్ తరువాత నీటి లభ్యత గురించి అడుగుతారు. ఒకవేళ ఆ పరిశ్రమ నీటి అనుబంధ పరిశ్రమ అయితే తప్పకుండా ఆ దిశగా కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంటుంది. మిషన్ భగీరథ రూపంలో మంచినీటి సరఫరా ఏదైతే తీసుకుంటున్నామో అది చాలా ఆలోచనతో తీసుకున్న కార్యక్రమం. అది కేవలం ఇంటింటికి త్రాగునీరు ఇవ్వడమే కాదు. దానిద్వారా మనం తీసుకున్న కార్యక్రమంలో పది శాతం నీళ్లను పారిశ్రామిక అవసరాలకు పెట్టుకున్నాము.

ఆ తరువాత land availability ఉందా, లేదా అనేది అడుగుతారు. తెలంగాణ రాష్ట్రంలో TS-IIC (Telangana State – Industrial Infrastructure Corporation) ఏదైతే ఉన్నదో దాంట్లో మొత్తంగా 1,45,682 ఎకరాలు భూమి అందుబాటులో ఉంది. అందులో భాగంగా ఇందాక పెద్దలు ఎల్ఓపి గారు మాట్లాడుతూ జమీన్ హమారీ అని అన్నారు. ఖచ్చితంగా భూమి మనదే సార్. ఎంతమందికి మనం భూమి ఇచ్చాం, ఎంతమంది నుండి మనం భూమి వాపస్ తీసుకున్నామనేది కూడా నేను పెద్దలు ఎల్ఓపి గారికి తెలియజేస్తాను.

అల్టిమేట్‌గా ల్యాండ్ బ్యాంకింగ్ మన దగ్గర ఉన్నప్పటికీ, ఎవరైతే భూమి కావాలని మనల్ని అడుగుతారో, వారికి మాత్రమే మనం భూమి ఇస్తున్నాం తప్ప, ప్రతి ఒక్కరికీ కూడా భూమి ఇవ్వాలనే విధానం ఏమీ లేదు. ఉదాహరణకు సోలార్ ప్రాజెక్టు తీసుకున్నట్లయితే, ఏ ఒక్కరికీ కూడా ప్రభుత్వ పరంగా భూమి ఇవ్వలేదు. ప్రైవేటు రంగంలో వారే భూములు కొనుగోలు చేసి, వారే పెట్టుబడులు పెట్టుకుంటున్నారు.

హైదరాబాద్ ఫార్మాసిటీకి 5669 ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించి ఉన్నాము. మొత్తం 16000 ఎకరాల్లో మూడవ వంతు పైచిలుకు ఇప్పటికే సేకరించి ఉన్నాము. జహీరాబాద్‌లో ఎన్ఐఎంజెడ్ క్రింద 2800ఎకరాలు. వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు కొరకు 2000 ఎకరాలకు గానూ, ఇప్పటికే 1000 ఎకరాలు సేకరించి ఉన్నాం.

సుల్తాన్‌పూర్‌లో సెలకోల్పే మెడికల్ డివైజెస్ పార్కుకి 200 ఎకరాలు ఇప్పటికే కేటాయించు కొన్నాము. ముఖ్యంగా రాష్ట్రంలో ఐటిఐ లాంటి డిప్లొమాలు చదువుకొని ఉన్న పిల్లలు ఎవరైతే ఉన్నారో వారికి బ్లూ కాలర్ జాబ్స్ ఇస్తుంటాము. ఈ బ్లూ కాలర్ ఎంప్లాయ్‌మెంట్ కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా ఆలోచనతో Electronic Manufacturingని ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతో ఒక ప్రత్యేక Electronic Manufacturing Policyని కూడా తీసుకువచ్చాం. అందులో భాగంగా మన రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు సెల్‌ఫోన్ తయారీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశాం.

MicroMax, Cellkon Data Wind అనే ఒక కెనెడియన్ కంపెనీ, అదే రకంగా Thomson అనే మరో కంపెనీ. ఈ నాలుగు కంపెనీలు కూడా ఇప్పటికే తమ ఉత్పత్తులు ప్రారంభించినాయి. వాటన్నింటిలో పని చేసే పిల్లలను చూసినట్లయితే దాదాపు మూడువేల పైచిలుకు పని చేస్తున్నారు. వారందరూ కూడా ఐటిఐ, డిప్లొమాలు చదుకున్నవారు. నేను ఆయా కంపెనీల ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు అక్కడ పనిచేసే చాలామంది పిల్లలతో కలసి మాట్లాడడం జరిగింది. అందులో దాదాపు 95శాతానికి పైగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన పిల్లలే ఉండడం జరిగిందని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

దాంతో పాటుగా ఫార్మాసిటికి సంబంధించి అటవీ భూములేమైనా తీసుకుంటున్నారా? అని అడిగారు. అలాంటిది ఏమీ లేదు. ఫారెస్ట్ ల్యాండ్ ఒక ఎకరం కూడా ఎక్కడా ముట్టబోవడం లేదు. ఆ విషయంలో ఎలాంటి అనుమానాలు కూడా అవసరం లేదని తెలియజేస్తున్నాను.

అదేరకంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో ఏ ప్రాజెక్టులకైతే భూమిని కేటాయించారో, ఎవరైతే ఆ భూమిని తీసుకొని రియల్ ఎస్టేట్ అవసరాలకైతే వాడుకున్నారో వాటన్నింటినీ సమీక్షించి వాటిని వెనక్కి తీసుకోవడం జరిగింది. గతంలో ఏవైతే 205 యూనిట్లకు కేటాయింపులు జరిగాయో వారందరికీ కూడా నోటీసులు ఇవ్వడం జరిగింది.

2.00 మ. ఈ రోజు వరకు 698.64 ఎకరాలు ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని మీకు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం ఎందుకు చేయాల్సివచ్చిందంటే కేవలం రియల్ ఎస్టేట్ కోసం తీసుకున్నవే. అందులో భాగంగా బ్రాహ్మణీ SEZ నుండి 250 ఎకరాలు, హిందూటెక్ కంపెనీ నుండి 250 ఎకరాలు, హిందూజ ఫౌండేషన్ నుండి 60 ఎకరాలు, విజువల్ సాఫ్ట్ నుండి 27.5 ఎకరాలు, సైబరాబాద్ బయోటెక్ నుండి 25 ఎకరాలు, లోన్‌జా నుండి 10 ఎకరాలు వెనక్కి తీసుకున్నాము. కేవలం గతంలో వారి స్వలాభానికి వాడుకునే ప్రయత్నం చేస్తే గత ప్రభుత్వాలు వారికి భూకేటాయింపులు చేసినప్పటికీ ఆపరేషనలైజ్ కాకపోతే వాటిని కూడా స్వాధీనం చేసుకున్నావమని ఈ సందర్భంగా తెలియ జేసుకుంటున్నాను.

దానితో పాటుగా తెలంగాణ ప్రభుత్వం కొత్తగా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి సుల్తాన్‌పూర్, పఠాన్‌చెరుకు అత్యంత సమీపంలో కేవలం మహిళా పారిశ్రామికవేత్తల కోసమే ఒక ఎక్స్‌క్లూజివ్ పార్కు 50 ఎకరాల స్థలంలో మొదటి దశలో కేటాయించాము. వారికి భూమి మీద 30 శాతానికి పైగా రిబేట్ ఇస్తూ స్థలాన్ని కూడా కేటాయిస్తున్నాము. ఆ కార్యక్రమాన్ని కూడా తొందరలోనే ప్రారంభిస్తామని మీకు తెలియజేసుకుంటున్నాను.

దానితోపాటుగా గౌరవ సభ్యులు పారిశ్రామిక కారిడార్‌ల గురించి ఒక ప్రశ్న అడిగారు. అందులో ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైదరాబాద్, వరంగల్ పారిశ్రామిక కారిడార్ గురించి అడిగారు. ఈ కారిడార్‌లో 5 క్లస్టర్లను కూడా గుర్తించాము. అందులో భువనగిరి దగ్గర ప్యాకేజింగ్ ఇండస్ట్రీ, ప్లాస్టిక్స్, గ్లాస్ బేస్డ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని, దానిని ప్రమోట్ చేస్తున్నాము. అదే విధంగా జనగామ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంజనీరింగ్ సైడ్ ఒక క్లస్టర్ డెవలప్ చేస్తున్నాము. అదే రకంగా మణికొండ దగ్గర రాంపూర్ అనే ప్రాంతంలో ఐ.టి., గ్రానైట్ మరియు ఇతర ఇంజనీరింగ్ సంస్థలను ప్రోత్సహిస్తున్నాము. స్టేషన్ ఘనపూర్‌లో లెదర్ పార్కు కూడా వస్తుంది. మెగా టెక్స్‌టైల్ పార్కులో భాగంగా స్పిన్నింగ్‌ను కూడా

ప్రోత్సహిస్తున్నాము. సాయంపేట, సంఘం దగ్గర మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయడం ద్వారా ఫైబర్ టు ఫ్యాబ్రిక్ అంటే తెలంగాణలో 60 లక్షల బేళ్ల కాటన్ ఉత్పత్తి అవుతుంది. ఆ 60 లక్షల బేళ్ల కాటన్‌లో కేవలం 10 లక్షలు బేళ్లను మాత్రమే మన దగ్గర వాడుతున్నాము. మిగతాది ఇతర రాష్ట్రాలకు, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నాము. ఆ మిగతాది కూడా మనమే వినియోగించుకునే విధంగా ఫైబర్ టు ఫ్యాబ్రిక్ మొదటి నుండి చివరి వరకూ మనం కాటన్ పోగు దగ్గర నుండి మొదలు పెడితే బట్ట ఉత్పత్తి దాకా మన దగ్గరే జరగాలని ఒక లక్ష్యం ఏదైతే ముఖ్యమంత్రి గారు తీసుకున్నారో దానిలో భాగంగా మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నాము. అది వరంగల్ పట్టణానికి అతి సమీపంలో సాయంపేట, సంఘం ప్రాంతంలో ఏర్పాటు చేయబోతున్నాము. అదే రకంగా క్రొత్తగా ఐ.టి.పార్కులు కూడా బుద్వేల్‌లో 400 ఎకరాలు, తెల్లాపూర్, కొల్లూరులో 300ఎకరాలు, మియాపూర్‌లో 200ఎకరాలలో ప్రతిపాదిస్తున్నాము. ప్రస్తుతం ఆదిభట్లలో దాదాపు 500 ఎకరాలలో ఏరోస్పేస్ పార్క్ ఉంది. ఇబ్రహీంపట్నం దగ్గర కూడా 500 ఎకరాలలో కొత్త ఏరోస్పేస్ పార్కును ప్రతిపాదిస్తున్నాము. దానితోపాటు గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా జిల్లాలలో పారిశ్రామికంగా ఎప్పుడైతే ఎదుగుదల కనపడుతుందో అప్పుడే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే ఉద్దేశ్యంతో కొత్తగా కరీంనగర్, ఖమ్మం, రామగుండం, మిరియాలగూడ, మంచిర్యాల, కామారెడ్డి ప్రాంతాలలో కొత్తగా ఆటోనగర్‌లను కూడా ప్రతిపాదిస్తున్నాము. తద్వారా ఆటోమొబైల్ రంగానికి కూడా ఊతమిచ్చే విధంగా అందులో ఉపాధి అవకాశాలు కూడా సృష్టించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాము. రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పేరిట గ్రామీణ ప్రాంతాలలో పారిశ్రామిక కారిడార్‌లను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా small and medium enterprises ఇందాక గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ఈ small and medium sectorలో దాదాపు నూరు శాతం స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి. అందుకే రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ పేరిట పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఇంతకు ముందు తమరికి నివేదించినట్లు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేశాము. తొందరలోనే నిజామాబాద్, మహబూబ్‌నగర్, జనగాము, రంగారెడ్డి, సిరిసిల్లా, మెదక్ జిల్లాలలో ఫుడ్ పార్కులను ఏర్పాటు చేయబోతున్నాము. ఇవన్నీ చిన్న, చిన్న ఫుడ్ పార్కులు. 50, 60 ఎకరాలలో అయినప్పటికీ కూడా గ్రామీణ ప్రాంతాల వారికి స్వయంగా అక్కడే ఉపాధి లభించే విధంగా ఏర్పాటు చేయబోతున్నాము. మెదక్, కరీంనగర్ జిల్లాలలో కొత్తగా సీడ్ పార్కులను కూడా ఏర్పాటు చేయబోతున్నాము. ఇందాక నేను నివేదించినట్లు నిజామాబాద్‌లో ఒక స్పైస్ పార్కును కూడా తీసుకురాబోతున్నాము. ఇంకొక మాట కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు కాలుష్యాన్ని గురించి ప్రస్తావించారు. ఇది అందరికీ చాలా బాధాకరమైనటువంటి విషయం. కాలుష్యం అనేది చాలా ముఖ్యమైన సమస్య.

గతంలో హైదరాబాద్ నగరం యమ్.సి.హెచ్ గా ఉండేది. ఆ క్రమంలో హైదరాబాద్ చుట్టూ అనుమతులిచ్చారు. దానికి ఎవరినీ కూడా నిందించడంలేదు. పాశమైలారం, కాటేదాన్, పఠాన్‌చెరు వారు చెప్పిన చౌటుప్పల్ గానీ ఈ ప్రాంతాలలో గతంలోని ప్రభుత్వం అనుమతి ఇస్తే అక్కడ యూనిట్లు పెట్టుకున్నారు. గత ప్రభుత్వాలు అనుమతులిచ్చి ఏవైతే ఈరోజు కాలుష్యకారక పరిశ్రమలుగా గుర్తించబడ్డాయో, వాటి విషయంలో మేము కఠినమైన చర్యలు తీసుకుంటున్నాము. ప్రస్తుతం ఒక కార్యక్రమాన్ని తీసుకుని ఏవైతే కాలుష్యకారక పరిశ్రమలుగా గుర్తించామో దాదాపు 1,545 యూనిట్లను మన హైదరాబాద్ చుట్టూ ఉన్న యూనిట్లను రెండు క్యాటగిరీలుగా చేసి రెడ్ మరియు ఆరెంజ్ క్యాటగిరీలుగా విభజించి వాటిని అవుటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించబోతున్నాము. కానీ, హైదరాబాద్ దగ్గర నుండి హైదరాబాద్‌కు దూరంగా ఈ పరిశ్రమలను తరలించడం వలన సమస్యను తరలించడం కాదనేది మా ఉద్దేశం. ఈ సమస్యను వేరే చోటకి తరలించి చేతులు దులుపుకుందామని కాదు. ఎక్కడైతే 19 కొత్త ప్రాంతాలకు వీటిని తరలించబోతున్నామో అక్కడ సమగ్రంగా వీటికి common affluent treatment plants ఏర్పాటు చేసిన తరువాతనే వాటికి పూర్తి స్థాయిలో కాలుష్యం వెదజల్లకుండా జీరో లిక్విడ్ డిస్చార్జ్ ఫెసిలిటీస్ కింద కొత్త ప్రాంతాలు ఎక్కడైతే ఏర్పాటు చేయబోతున్నామో అక్కడి ప్రజలకు ఇబ్బంది లేకుండా భవిష్యత్తులో పూర్తిస్థాయి ఆలోచనతో అవగాహనతో కార్యక్రమాలు తీసుకుంటున్నాం.

2017వ సంవత్సరం చివరికి కొంత పురోగతి ఉంటుంది. ఎందుకంటే సీఈటీపీలు కట్టాలి. వారందరినీ ఒప్పించి మెల్లమెల్లగా బయటికి పంపాలి, కాబట్టి మేము తప్పకుండా ఆ కార్యక్రమాన్ని కూడా తీసుకుంటున్నాం. గత ప్రభుత్వం గతంలో బోలక్‌పూర్ హైదరాబాదులో కొన్ని లెదర్ ఫ్యాక్టరీలకు అనుమతి ఇచ్చింది. దురదృష్టవశాత్తు ఆనాడు త్రాగునీటిలో ఆ ఫ్యాక్టరీల నుండి వెలువడే రసాయనాలు కలిసిపోవడం వల్ల కొన్ని విలువైన ప్రాణాలు కూడా పోయినాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బోలక్‌పూర్‌లోని లెదర్ ఫ్యాక్టరీలను చెంగిచెర్ల

ప్రాంతానికి తరలిస్తున్నాం. ఆ విధంగా హైదరాబాద్ మహానగరం ఇండస్ట్రియల్ పొల్యూషన్ లేని సిటీగా ప్రభుత్వం చూస్తున్నది. ఢిల్లీలో స్మోక్ ప్లెస్ వాక్ ఇండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల కొన్ని రోజులు అక్కడ విద్యా సంస్థలకు గాని, కార్యాలయాలకు గాని సెలవులు ప్రకటించారు. అటువంటి పరిస్థితి హైదరాబాదులో తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో Hyderabad should be a city without industrial pollution. ఇండస్ట్రియల్ పొల్యూషన్ లేని నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ పరిశ్రమలన్నింటితో నాలుగు సమావేశాలు పెట్టాం, వారందరికీ విజ్ఞప్తి చేశాము. మీరు దయచేసి ఔటర్ రింగ్ రోడ్డు వెలుపలకు 19 ప్రతిపాదిత SEZ లు తరలివెళ్లాలి. ఆ స్థలాల్లో కూడా ముందే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలి. కొత్తగా ఏర్పాటు చేయబోయే పారిశ్రామిక కారిడార్స్ గాని, పారిశ్రామిక పార్కులు గాని కేవలం పరిశ్రమ అక్కడ ఉండి, ఇంకా ఎక్కడో వారు నివాసం ఉండే విధంగా కాకుండా ఆయా పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులు గాని, యాజమాన్యం గాని అవసరమైతే అదే టౌన్‌షిప్‌లో నివాసం ఉండే విధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయాలని, leave work learn play అంటే అక్కడే జీవించు, అక్కడే పని చెయ్యి, అక్కడే నేర్చుకో, అక్కడే బ్రహ్మాండంగా ఆరోగ్యంగా, ఉండే విధంగా నివాసయోగ్యంగా ఉండే విధంగా కారిడార్లలను, పారిశ్రామిక పార్కులను కూడా తీర్చాలనే సదుద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారూ ఉన్నారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

2017వ సంవత్సరం చివరి నాటికల్లా ఈ పరిశ్రమల రీ లోకేషన్ ప్రారంభం అవుతుంది. దానికనుగుణంగానే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ గురించి కూడా జీవో గతంలోనే ఇచ్చారు. 2013వ సంవత్సరంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే జీవోఎంఎస్ నెం.20 ఇచ్చారు. కాని అమలు జరగలేదు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని తెలియజేస్తున్నాను. దానితోపాటుగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఏమైనా సరే వారికి చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. మీరు గనుక జీరో లిక్విడ్ డిస్చార్జ్ ఫెసిలిటీస్ కింద మార్చుకోకపోతే కచ్చితంగా కఠినమైన చర్యలు ఉంటాయని చెప్పాము. కొన్ని పరిశ్రమలను హైదరాబాదు మహానగరంలో అత్యంత సమీపంలో సురారం, ఖుత్బుల్లాపూర్ ప్రాంతాలలో కొన్ని పరిశ్రమలు ఉంటే వాటిని మూయించి వేయడం జరిగిందని కూడా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత స్పష్టమైన నోటీసులు ఇచ్చాము. వారు ఎన్ని రకాల ఒత్తిడిలు తెచ్చినా లొంగకుండా వాటిని మూయించామని, ఎందుకంటే చుట్టుప్రక్కల ఉండే ప్రజలకు ఇబ్బంది కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మూసి వేయడం జరిగింది. వారు సవరించిన తరువాతనే తిరిగి తెరవడానికి అనుమతులు ఇస్తామని కఠినంగా చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డిగారు కొన్ని విషయాలు అడిగారు. మీరు సిక్ ఇండస్ట్రీస్ మరియు దాదాపు ఆ దశకు చేరుకోబోతున్న ఇండస్ట్రీస్ మీద సర్వే చేయండి అన్నారు. ఆ సమాచారం మాదగ్గర ఉంది. తప్పకుండా దానికనుగుణంగా ఒక కొత్త కార్యక్రమాన్ని కూడా తీసుకోబోతున్నాము. సిక్ ఇండస్ట్రీస్‌గా మారిన వాటిని గాని, అదే రకంగా సిక్ కాబోతున్న యూనిట్ విషయంలో గాని, చాలా స్పష్టంగా ఒక కొత్త పాలసీతో రాబోతున్నాం. త్వరలోనే సభకు పూర్తి వివరాలు సమర్పిస్తాను. ఇండస్ట్రియల్ హెల్త్‌క్లినిక్ పేరిట భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయడం లేదు. ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ పేరిట యూనిట్స్ అన్నింటిని కూడా ఆదుకునే విధంగా ఒక కార్యాచరణ రూపొందిస్తున్నాం. త్వరలోనే ఒక స్పష్టమైన విధివిధానాలతో డబ్బుల కేటాయింపుతో సహా మళ్లీ మీ ముందుకు వస్తామని తెలియజేస్తున్నాను.

దానితోపాటుగా గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఎప్పుడు ఉంటుందని అడిగారు. నవంబర్ 2017వ సంవత్సరంలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా ఫార్మాసిటీ గురించి వారు అడిగారు. ఇంతకుముందు నేను చెప్పినట్లు స్థల సేకరణ ప్రారంభమయింది. మొత్తం 16వేల ఎకరాలకు గాను, నిజానికి 12వేల ఎకరాలు సరిపోతుంది, ఎందుకంటే (NIMZ) National Investment Manufacturing Zone స్టేటస్ రావాలంటే గతంలో జహీరాబాద్‌లో మీరు కేటాయించింది కూడా అక్కడ 12వేల ఎకరాలు ఉండాలని కేటాయించడం జరిగింది. అందులో భాగంగా దాదాపు ఇప్పటికే 5,769 ఎకరాలు. మనచేతికి ఇప్పటికే వచ్చి ఉంది. మిగతా స్థలాన్ని కూడా సేకరించవలసి ఉంది. దానితోపాటుగా ఇండస్ట్రియల్ కారిడార్ గురించి అడిగారు. దాని గురించి ఇప్పటికే వివరించి ఉన్నాను. ఈ విధంగా సమగ్రమైన అవగాహనతోనే ముందుకు పోతున్నాం.

భానుప్రసాద్ గారు రెండు విషయాలు అడిగారు. ఆటోమొబైల్ రంగం గురించి అడిగారు. దానిలో అశోక్ లెల్యాండ్ కంపెనీ మన దగ్గర యూనిట్ పెట్టబోతోంది. వారు ప్రధానంగా యంయస్ సెమీ సెక్టార్ గురించి అడిగారు. ఈ సెక్టార్‌లో తమిళనాడు బాగా చేస్తూ ఉంది. జర్మనీ దేశంలో కూడా బాగా చేస్తూ ఉన్నారు. కాటేజ్ ఇండస్ట్రీస్‌ని కూడా మీరు ప్రోత్సహించండని అన్నారు. తప్పకుండా అ దిశగా మా ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. మరిన్ని రూరల్ ఇండస్ట్రియల్‌పార్క్స్ ద్వారా ఇనిషియేషన్ తీసుకుంటాము. ఇంతకు

ముందు మీకు వివరించినట్లు జిల్లాల వారీగా వనరులు వాటి లభ్యత మ్యాపింగ్ కూడా చేశాము. తద్వారా దానికనుగుణంగానే పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని తెలియజేస్తున్నాం.

رضوی صاحب! آپ نے ایک بہت ہی اہم مسئلہ اٹھایا۔ آپ نے پوچھا کہ RTI کے ذریعہ آپ نے جو information لیا، اس میں آج جو information آپ کو دیا گیا، اس میں آپ کو کچھ confusion تھا۔ میں آپ کا confusion دور کرنا چاہتا ہوں۔ پورا list اگر آپ دیکھیں گے صاحب تو ہمارے پاس دو طرح کے industries ہیں، mega industries اور باقی industries جو ہیں، ہم یہاں پر حیدرآباد کے level پر Commissioner of Industries, Mega Industries کے لیول پر ہم اس کا permission دیتے ہیں۔ اس کے علاوہ باقی جتنے بھی industries ہیں، اس کو ہم district level پر permission دیتے ہیں۔ آپ کے پاس جو information ہے، 457 وہ پورا Commissionerate of Industries کے ذریعہ انہوں نے جو permission دیا، اس کا information آپ کے پاس تھا۔ Directorate of Industries, Commissionerate of Industries, وہیں سے آپ کو information ملا، but the total information is accurate Sir, 2929 units ہیں اور ان میں سے جیسے میں نے آپ کو report دیا، اس سے پہلے 49,463 crores کا investment ہم نے حاصل کیا، پورا information صاحب ہے، it was an issue where you did not have the complete correct information. آپ کا information from the districts and therefore the issue came up. جو ہے صاحب، وہ جولائی تک تھا، میرا جو information ہے، وہ ابھی تک latest ہے، اس لئے تھوڑا confusion ہے۔ This is the more correct information. 457 is of the level of the Commissionerate جو ہے which is also correct Sir. 42,900 crores have been sanctioned. Naturally پراجیکٹس جو بھی ہیں، وہ Commissionerate of Industries میں sanction ہوتے، اور 457 کا پورا amount ہے، 52,900 crores، جتنے industries ہیں، ان سب کو ملاکر, i.e. most of them are in small and medium sector. 107 thousand crores, That is why there is difference. There is no confusion. The other thing also I wanted to mention Sir, you have asked: Post demonetization, کیا impact ہوا؟ Post demonetization impact ضرور ہے۔ جیسے textile industry ایک بڑا unit تھا۔ ہمارے سرسلا میں ایک unit تھا، ورنگل میں ایک unit تھا۔ وعدہ تھا ان کا، پہلے تو نومبر 8 سے پہلے پورا تیار تھے، ایک مہینے کے بعد جب میں ان سے ملا تو بولے کہ ابھی تو نہیں ہوگا صاحب، ابھی دو تین quarters کا assessment آتا ہے۔ ہم کیا کریں، business بھی بہت affected ہے۔ وقت لگے گا تو ضرور impact ہے، لیکن ایک بات تو میں وثوق کے ساتھ آپ سے کہنا چاہتا ہوں کہ جب تک یہ financial year پورا نہیں ہو جاتا، کسی کے پاس، نہ صرف حکومت تلنگانہ کے پاس، بلکہ کسی کے پاس پوری طرح سے assessment نہیں ہے کہ short term میں کیا

ہوگا، medium term میں کیا ہوگا، long term میں کیا ہوگا، اس کا نتیجہ اور اندازہ کسی کے پاس ابھی نہیں ہے۔ میں کچھ بھی بولوں تو یہاں پر غلط ہی ہوگا۔ تو اسی لئے میں آپ سے کہنا چاہتا ہوں کہ آج ملک میں ساری ریاستوں کو جو تکلیف ہے، definitely اس کا impact تو negative ہے۔ فی الحال ابھی impact negative ہے، مگر آگے چل کر امید یہی ہے کہ اس سے long term میں infusion of capital ہوگا۔ جیسا کہ آپ نے اس کا بھی ذکر کیا کہ اس کا short term loss ہوگا یا long term loss ہوگا۔ یہ loss ہو سکتا ہے، تو میں آپ کو یاد دلانا چاہتا ہوں کہ آج بینکس کے پاس شاید ہی تاریخ میں کبھی اتنا پیسہ نہیں تھا۔ آج banks are full of cash. They are ready to infuse. اس سے پہلے ہم Mission Kakatiya and Mission Bhagiratha کے لئے لون پوچھ رہے تھے، تھوڑا reservation تھا banks کے پاس، لیکن ابھی بینکس خود لون دینے کے لئے ہمارے پاس آ رہے ہیں۔ تو میں کہنا یہ چاہتا ہوں کہ آج بینکس کے پاس اتنا سارا پیسہ ہے، اس سے fresh infusion of funds, fresh infusion of capital ضرور ہوگا infrastructure میں، اور ضرور اس سے industrialization بھی آگے بڑھے گی، اور اس سے فائدہ ہی ہوگا، یہ میں مانتا ہوں۔ اور اس کے علاوہ رام چندر راؤ صاحب نے کہا---

మహిళా పారిశ్రామికవేత్తల కోసం మీరు ఏం చేసారని అడిగారు. మీరు లేవనెత్తిన రెండు విషయాల గురించి నేను చెపుతాను. కన్‌స్ట్రక్షన్ మరియు మైనింగ్ ఎక్విప్‌మెంట్ గురించి గౌరవ సభ్యులు రాజగోపాల్ రెడ్డిగారు అడిగారు.

కన్‌స్ట్రక్షన్ మరియు మైనింగ్ ఎక్విప్‌మెంట్ కంపెనీలు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక స్వీడిష్ కంపెనీ SSAP పేరిట పఠాన్‌చెరులో కొత్త యూనిట్ పెట్టారు. వారు దానిని ఇంకా కొత్త శాఖల ఏర్పాటు కోసం అనుమతి కోరుతున్నారు. State Finance Corporation ద్వారా దాదాపుగా రూ. 348.43 కోట్లు 293 యూనిట్లకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనుమతి ఇచ్చాం. అందులో రూ.274 కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా అసలు కూడా వసూలు చేయడం జరిగింది. వాటికి సంబంధించిన వివరాలను కూడా ఇస్తాను అధ్యక్షా.

అదేవిధంగా టి ప్రైడ్ గురించి అడిగారు. ఎస్సీ, దళిత సోదరులకు సంబంధించి మొత్తం 257 యూనిట్లకు సపోర్ట్ చేసాం. దీనిలో ముఖ్యంగా దళిత ఆటో ఫైనాన్స్‌కు రూ.290 కోట్లు మంజూరు చేస్తే దానిలో రూ.190 కోట్లు విడుదల చేశాం. బ్యాంకులతో కొంత సమస్య ఉన్న మాట వాస్తవం. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ పెట్టాలని అనుకుంటున్నాము. తప్పకుండా బ్యాంకర్స్ వైపు నుండి ఉండే రిజర్వేషన్స్ కూడా ఆలోచిస్తాం. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి మొత్తంలో మొదటి 25 శాతం మాత్రమే చెల్లిస్తే వారికి భూమి ఇవ్వడం జరుగుతుంది. 33 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. దానితోపాటు 2 సంవత్సరాల మారిటోరియం కూడా ఉంది. మార్జిన్ మనీ ప్రభుత్వం కడుతుంది.

تو اس میں 25% فیصد instalment کے payment ہے اور باقی 75% کے لئے 8 years of instalments بھی دے رہے ہیں۔ اس کے علاوہ...

**2.20 మ.** నా విజ్ఞప్తి ఏమిటంటే ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం వల్ల బహుముఖంగా లాభం జరుగుతున్నది. స్థానిక ఎంప్లాయ్‌మెంట్ గురించి గౌరవ ఎల్‌ఓపిగారు కూడా ఇంతకు పూర్వం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నేపథ్యం స్థానికులకు ఉద్యోగాలు అనే అంశమే ప్రధాన ప్రాతిపదిక. ఈ రోజు తెలంగాణ వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో, వారి సారథ్యంలో సాగునీటి రంగంలో కోటి ఎకరాలకు నీళ్లిచ్చే ప్రయత్నం జరుగుతున్నది. అలాగే ఇంటింటికి తాగునీరు ఇచ్చే ప్రయత్నమూ జరుగుతున్నది. ఇక నియామకాల విషయానికి వస్తే, ఇప్పటికే ప్రభుత్వ

రంగంలో దాదాపు 62,000 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నాము. ఇక ప్రైవేటు రంగంలో టిఎస్-ఐపాస్ అనే ప్రగతిశీలక విధానం ద్వారా 1,95,000 డైరెక్టు ఉద్యోగాలు, పరోక్షంగా 3,00,000 ఉద్యోగాలు అంటే మొత్తం కలిపి 5,00,000 ఉద్యోగాలు. కేవలం రెండున్నర సంవత్సరాల అతి స్వల్ప వ్యవధిలో దీనిని సాధించగలిగామని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

ఇక్కడ ఇంకొక ముఖ్య విషయం మనం గుర్తుపెట్టుకోవాలి. తెలంగాణలో జరిగింది కేవలం అధికార మార్పిడి కాదు. ఒక పార్టీ స్థానంలో మరొక పార్టీ, ఒక ప్రభుత్వం దిగిపోయి మరొక ప్రభుత్వం రాలేదు. ఒక ముఖ్యమంత్రి దిగిపోయి, మరొక ముఖ్యమంత్రి గద్దెనెక్కలేదు. ఇక్కడ జరిగింది ఒక కొత్త రాష్ట్ర ఏర్పాటు. ఎన్నో అనుమానాలు, ఎన్నో అపోహలు. ఎన్నో రకాల ఇబ్బందులు,మరెన్నో రకాల బాలారిష్టాలు. వీటన్నింటినీ అధిగమించి ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారి సారథ్యంలో కేవలం రెండున్నర సంవత్సరాల అతి స్వల్ప వ్యవధిలో తెలంగాణ ఈ రోజు భారతదేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అన్ని రంగాలతో పాటు, పారిశ్రామిక రంగంలో కూడా ముందుకు పోతున్నదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తూ, నైపుణ్యా అభివృద్ధి ద్వారా మరింత మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ, తెలంగాణను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోతున్న క్రమంలోనే పారిశ్రామిక రంగంలో కూడా యువ తెలంగాణ పారిశ్రామికవేత్తలకు పెద్దపీట వేసి, వారిని ప్రోత్సహిస్తామని తెలియజేస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి: అధ్యక్షా, నల్గొండ ప్రాంతంలో ఉన్న కొన్ని పరిశ్రమల వాళ్లు పిసిబి అధికారులను మేనేజ్ చేసి, వందల ట్యాంకర్ల వ్యర్థ పదార్థాలను బీబీనగర్ మరియు చౌటుప్పల్ ప్రాంతంలో వదులుతున్నారు. వారి మీద ఈ రోజే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది చాలా జటిలమైన సమస్య. రోజూ అక్కడ అనేక ధర్నాలు జరుగుతున్నాయి.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: మంత్రిగారు అన్నిటికీ క్లారిఫికేషన్స్ ఇచ్చారు. మంగళవారం, 20వ తేదీ ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(Then the House adjourned at 2.22 PM to meet again on 20th December, 2016 at 10.00 AM)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**